మొజాయిక్ / గత వారంరోజులపై విహంగవీక్షణం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
25-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 355, పేజీలు : 12 వెల : 6.50

లక్నోలో కూలిన భవనం **ముగ్గురు మృతి** 5లో

ఈ రిపబ్లిక్‌డే పెరేడ్‌లో **అన్నీ ప్రత్యేకతలే**

# పశుసంక్షేమానికి గట్టి చర్యలు



### పశుసంవర్ధక రంగంలో విప్లవాత్మక మార్పులు
### పోస్టుల భర్తీకి వేగంగా కార్యాచరణ
### ప్రత్యేక అంబులెన్స్‌లు, సంచార వైద్యసేవలు: సీఎం జగన్

**విజయవాడ, జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** పాడిపశువులకు మెరుగైన వైద్యం,పుష్టికరమైన దాణా అందించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.దేశంలో మరే రాష్ట్రంలోని రీతిలో విప్లవాత్మక సం స్కరణలను పశుసంవర్ధక రంగంలో తీసుకుని వచ్చామన్నారు. అనారోగ్య,ఇతర ఆపత్కర పరిస్థితుల్లో పశువులకు అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇప్పుడున్న అత్యవసర సంచార వాహనాలకు తోడుగా మరిన్ని వెహికిల్స్ అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో కియోస్క్ ద్వారా పశుదాణా,మందులు ఇవ్వాలన్నారు. సీడ్,ఫీడ్,మెడికేషన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దాణా, విత్తనం విషయంలో నాసిరకానికి ఆస్కారం ఉండకూడదన్నారు. ఫీడ్,సీడ్ కియోస్క్‌ల ద్వారా రైతులకు ఇప్పటికే మందులను అందజేస్తున్నట్లు తెలిపారు.రైతులకు ఏదీ అవసరమో తెలి యజేయాలన్నారు. నకిలీలకు అడ్డకట్ట వేయాలన్నారు.వైఎస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు అందిస్తున్న పశువుల కు ఇనాఫ్ ట్యాగ్ చేయించాలన్నారు.వైఎస్సార్ పశు నష్టం పథకం వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు.ఇదే సం దర్భంలో ప్రతి మూడు నెలలకు ఒక పర్యాయం బీమా క్లెయిమ్స్ పరిష్కరించాలన్నారు.ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు,పశుసంవర్ధక శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇందుకు సంబం ధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. దీనిపై సీఎంవో అధికారులు దీనిపై జిల్లా కలెక్టరుల్లో సమన్వయం చేసుకోవాలన్నారు.వారికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.రైతు భరోసా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటరు 155251 పనిచేస్తున్నది,లేనిది ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేయాలన్నారు.గ్యారెంటీ,టెస్టెడ్, క్వాలిటీ అని ప్రభుత్వం ముద్రవేసి ఇస్తున్నామన్నారు.వీటిలో నాణ్యత లోపిస్తే అధికారులే బాధ్యత వహించాలన్నారు.వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటర్నరీ ల్యాబ్స్ ఏర్పాటు వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడిం చారు.ఇందుకు సంబంధించి కూడా భవనాలన్ని సిద్ధం కావాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కొత్తగా 21 ల్యాబ్ టెక్నిషియన్లు,21 ల్యాబ్ అసిస్టెంట్స్ పోస్టుల భర్తీకి సీఎం ఆమోదం తెలిపారు. వెటర్నరీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ వీటన్నింటికి ఒకే కాల్‌సెంటరు,ఒకే నెంబరు ఉండాలన్నారు.108 తరహాలో పశువులకు వెటర్నరీ వైద్యసేవలను అందించేందుకు అంబులెన్స్‌లు అందుబాటులో ఉండాలన్నారు.నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ ఉండాలన్నారు నాడు,నేడు కింద రాష్ట్రంలోని అన్ని పశువైద్యశాలను ఆధునీకరించాలని, అవసరమైన చోట నూతన నిర్మాణాలను చేప ట్టాలని అధికారులకు ఆదేశించారు.మత్స్యశాఖపై సీఎం జగన్ సమీక్షిస్తూ మత్స్యకార భరోసాను అర్హులైన అందరికి వర్తింపచే యాలన్నారు.అర్హులెవ్వరు ఈ పథకం కింద మిగిలిపోకూడ దన్నారు.విశాఖ ఫిషింగ్‌హార్బర్ ఆధునీకరణపైన ఆధునీకరణ వేగంగా చేపట్టాలన్నారు. ఏపీ పిషరీస్ యూనివర్సిటి ఏర్పాటు పనులు వేగవంతంగా జరగాలన్నారు. మే నెలాఖరు నాటికి మత్స,వ్యవసాయ ఉత్పత్తులు స్థానిక వినియోగాన్ని వృద్ధి చేసే విధంగా చర్యలను చేపట్టాలన్నారు. జలశయాల్లో కేజ్ కల్చర్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఫేజ్-1కింద నిర్మించతలపెట్టిన జువ్వ దిన్నె, ఉప్పాడ, నిజాంపట్టణం, మచిలీపట్టణంల్లో పిషింగ్ హార్బర్ల పనులను వెంటనే మొదలు పెట్టాలన్నారు.ఫేజ్-2కింద బుడగట్లపాలెం, కొత్తపట్నం, బియ్యపుతిప్ప, పూడిమడక, మంచినీళ్ళపేటల్లో కొత్త పిషింగ్ హార్బర్ పనుల ప్రారంభ ప్రణాళికలను తక్షణం రూపొందించాలన్నారు. నాడు, నేడు పరిధిలోగుర్తించిన పశుసంవర్ధక ఆస్పత్రులకు నూతన ≫2



## ఆస్కార్‌కు చేరువలో..
# 'నాటు.. నాటు'
### ఉత్తమ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలోకి
### నామినేషన్ రేసులో 10 భారత్ చిత్రాలు

**లాస్‌ఏంజెల్స్,జనవరి 24:** భారీ టెక్నాలజీ విలువలతో దేశవిదేశాల్లోప్రకంపనలు సృష్టించిన ఎస్ఎస్ రాజమౌళి సినిమా ఆర్ఆర్ఆర్‌లోని నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు లభించింది. ఇప్పటికే అమెరికాలో గోల్డెన్‌గ్లోబ్ అవార్డులు సొంతంచేసుకున్న ఈ పాటకు ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులుపెరిగారు. 95 అస్కార్ నామినేషన్స్‌లో నిలిచినసినిమాల జాబితాను మంగళవారం ఆస్కార్‌నిర్వాహకులుప్రకటించారు. ఈ జాబితాలో ఆర్ఆర్ఆర్ సినిమానుంచి నాటునాటు పాట ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా నామినేట్ అయింది. ఇటీవలే కాలిఫోర్నియా వేదికగాజరిగిన గోల్డెన్‌గ్లోబ్ అవార్డుల్లో ఈ చిత్రంలోని నాటునాటుపాటకి ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో మొదటి బహుమతిలభించిన సంగతి తెలిసిందే. చంద్రబోస్ రాసిన ఈ పాటకు ప్రముఖ సంగీతదర్శకుడు ఎంఎం కీరవాణి సంగీత దర్శకత్వం వహించారు. కేవలం గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఒక్కటే కాదు. రెండు రోజుల క్రితం జపాన్ 46వఅకాడమీ అవార్డుల్లో ఔట్‌స్టాండింగ్ ఫారిన్ ఫిల్మ్ కేటగిరీలోనూ ≫2

# ఆరుగురికి జీవిత ఖైదు
### బడన్నపల్లి చెన్నారెడ్డి హత్యకేసు

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా ధర్మవరం మండలంలోని బడన్నపల్లి గ్రామానికి చెందిన ఎర్రగుంట చెన్నారెడ్డికి, కపాడం సూర్యనారాయణ కుటుంబాల మధ్య కక్ష్యలు ఉన్నాయి. 30 సంవత్సరాల క్రితం కపాడం సూర్య నారాయణ తండ్రి కపాడం నాగన్నను హత్య చేశారు. అందులో ఎర్రగుంట చెన్నారెడ్డి కూడా ముద్దాయిగా ఉన్నాడు. ఆ హత్య కేసును గతంలో కొట్టి వేయడం జరిగింది. చెన్నారెడ్డి గ్రామంలో స్టోర్ డీలర్‌గా ఉంటూ, వైఎస్ఆర్‌సిపి పార్టీ నాయకునిగా ఉన్నాడు. కపాడం సూర్యనారాయణ తన కొడుకులైన కపాడం గంగాధర్‌కు, నాగరాజుకు తన తండ్రి అయిన నాగమ్మను చంపిన చెన్నారెడ్డిపై కక్ష్య తీర్చుకోవాలని, రెచ్చగొట్టేవారు. ఆ క్రమంలో 29/11/2017 తేదీన బడన్నపల్లి గ్రామంలోని రామాలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎర్రగుంట చెన్నారెడ్డితో కపాడం సూర్యనారాయణ అతని కుమారులు కపాడం గంగాధర్, కపాడం నాగరాజు, సూర్యనారాయణ భావగారైన దాసరి పెద్దన్న, అతని కుమారులు దాసరి శివయ్య, దాసరి గంగా ప్రసాద్, వాగ్వాదానికి దిగి నిన్ను చంపితే నీకు దిక్కెవరొస్తారో చూస్తాం అని హెచ్చరించడం జరిగింది. దాన్ని మనసులో పెట్టుకుని సూర్యనారాయణ, చెన్నారెడ్డిని మనం చంపకపోతే అతను గంగాధర్‌ను చంపుతాడు అని అందరూ కలిసి మాట్లాడుకుని చెన్నారెడ్డి హత్యకు ప్లాన్ చేశాడు. అందులో భాగంగా 6/12-2017న ఉదయం 9 గంటల సమయంలో చెన్నారెడ్డి తన టివిఎస్ మోపెడ్‌లో యూరియా బ్యాగుతోపాటు తోటకు పోతున్న విషయాన్ని గమనించి అతనిపై ఆరుగురు రెండు మోటారు సైకిళ్లలో వెంబడించి, చెన్నారెడ్డి తోట వద్ద అటకాయించి, కొడవళ్లతో ఇష్టాను సారంగా నరికి హత్య చేస్తుండగా, ఆ పొలంలో పనిచేస్తున్న చెన్నారెడ్డి భార్య భాగ్యలక్ష్మి, ≫2

# సంపదంతా వైన్స్, మైన్స్‌లోనే..



మంగళవారం కర్నూలులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్

### తీవ్ర ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం
### ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న సర్కార్
### మంచి పాలన అందించడంలో జగన్ విఫలం
### కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి దేవాన్స్ చౌహాన్

**కర్నూలు బ్యూరో,జనవరి 24,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు మంచి పాలన అందించడంలో వైఫల్యం చెందారని కేంద్ర కమ్యూనికేషన్‌శాఖ మంత్రి దేవాన్స్ చౌహాన్ అన్నారు. రెండురోజులు రాయలసీమ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి దేవాన్స్ చౌహాన్ కర్నూలు, అనంతపురం జిల్లాల్లో పర్యటించారు. మంగళవారం కర్నూలులోని ఏపి గెస్ట్‌హౌస్‌లో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం అంత ఫ్రీ ప్రభుత్వం అయిందని ఎద్దేవ చేశారు. ఇక్కడి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. కేంద్రం నుంచి వచ్చిన ఫండ్స్‌ను పేరు మార్చి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు వాడుకుంటుందని ఆరోపించారు. గ్రామ అభివృద్ధికి ఇచ్చిన కేంద్రం నిధులను ఈ ప్రభుత్వం కనీసం సమాచారం ఇవ్వకుండా తమ ఇష్టానుసారంగా వాడుకుందని విమర్శించారు. ఈ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందన్నారు. చివరికి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజారిందన్నారు. పరిపాలన అస్తవ్యస్తంగా తయారు కావడంతో రాష్ట్ర ప్రజలు ఈ ప్రభుత్వంపై మండిపడుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఒక్క సీట్ కూడా రాదని ఏపి ప్రజలు బిజెపికి మద్దతుగా నిలుస్తారని పేర్కొన్నారు. కేంద్రం లక్షల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోవడానికి నిదులు ఇచ్చినా ఈ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తచేయలేదు కదా కనీస వసతులు కూడా కల్పించలేకపోయిందని దుయ్యబట్టారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని అయితే కేంద్రం ఇస్తున్న నిధులను ఈ ప్రభుత్వం సక్రమంగా వాడుకోవడం లేదన్నారు. ఆయుష్మాన్ కార్డు ఇవ్వకుండా ఆరోగ్యశ్రీ ఇచ్చారని తెలిపారు. ఇండస్ట్రియల్ కారిడార్ కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం భూములు ఇవ్వడానికి సిద్ధంగా లేదన్నారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమ డిక్లరేషన్‌లో చెప్పినట్లు కేంద్రప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సిద్దేశ్వరం వద్ద కేంద్రం చేపడుతున్న ప్రాజెక్టు స్థానంలో తీగల వంతెన బదులు బ్రిడ్జి కమ్ బ్యారేజీ కావాలని ప్రజలు డిమాండ్‌కు కేంద్రం సుముకంగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదని టీజీ తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి కనీవినీ ఎరుగని రీతిలో సహకరిస్తుందని అయితే కేంద్రం పథకాల పేర్లు మార్చి రాష్ట్రం వాడుకోవడంపై కేంద్రం సీరియస్‌గా ఉందన్నారు. ఇక బిజెపి,జనసేన సంబంధాలు ఇప్పటిదాకా బాగానే ఉన్నాయని అధిష్టానం కూడా క్లియర్‌గా చెప్పడం జరిగిందని టీజీ స్పష్టత ఇచ్చారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పోలంకి రామస్వామి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, పార్థసారథి, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## జిఓ-1పై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ, జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం రహదారులపై,వీధి మలుపుల్లో అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు,ర్యాలీలు అనుమతి లేకుండా నిర్వహించకూడదంటూ విడుదల చేసిన జీవో నెం1పై మంగళవారం రాష్ట్ర హైకోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశాంత కుమార్ మిశ్రా ప్రకటించారు.జీవో నెంబరు1పై సస్పెన్షన్‌ను కొనసాగించాలని ఫిర్యాదు సిపిఐ రామకృష్ణ న్యాయవాది హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు.ఇందుకు ధర్మాసనం నిరాకరించింది. వేకేషన్ బెంచ్ ఈ కేసులో ఈ నెల 23 వరకు అంటే నిన్నటి వరకు స్టేను విధించింది,నిన్నటితో గడువు ముగిసింది.ఈ గడువు పెంపుకు ధర్మాసనం నిరాకరించింది.అంతే కాకుండా ఇది అత్యావసరంగా చేపట్టాల్సిన కేసు కాదని వేకేషన్ కోర్టు నిర్ణయాన్ని తప్పుపడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రోడ్‌షోల మీద, ర్యాలీ మీద ప్రభుత్వం ఎలాంటి నిషేదం విధంచలేదని, నడిరోడ్డు మీద భారీగా జనాన్ని సమీకరించవద్దని మాత్రమే చెప్పిందన్నారు.ప్రజా రక్షణకు సంబంధించి ప్రభుత్వానికే పూర్తి అధికారమని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గుర్తు చేసారు.

### వాణిజ్య పన్నుల ఉద్యోగులు
# నలుగురిపై సస్పెన్షన్ వేటు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాణిజ్య పన్నుల విభాగానికి చెందిన నలుగురు ఉద్యోగులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.ఈ విషయాన్ని వాణిజ్య పన్నుల శాఖా కమిషనర్ గిరిజా శంకర్ ప్రకటించారు. ప్రసాద్, మెహకుమార్, సంధ్య, గడ్డం ప్రసాద్‌లు వాణిజ్య పన్నుల విభాగంలో ఏసీటీవోలుగా పని చేస్తున్నారు. అవినీతికి చిరునామాలుగా మారిన వీరిపై వారి ఉద్యోగ పరిధిలో పలు ఆరోపణలు వచ్చాయి.లిఃత పూర్వక ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందాయి,పలు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.కొందరు ఏసీబీకి ఫిర్యాదు చేసారు.

ఈ నేపథ్యంలో వీరిపై విభాగపరంగా అంతర్గత విచారణను ఉన్నతా ధికారులు నిర్వహించారు.దాదాపుగా వీరిపై వచ్చిన ఆరోపణలన్ని రుజువు కావడంతో వారిని సస్పెండ్ చేయాలని వాణిజ్యపన్నుల శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలను అనుసరించి నలుగురిని సస్పెండ్ చేసామని గిరిజా శంకర్ తెలిపారు.నలుగురు ఉద్యోగుల సస్పెన్షన్‌తో వాణిజ్య పన్నుల శాఖలోని పలువురు సిబ్బందిలో వణుకు పుట్టిందంది.పలువురు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వారిపైన అంతర్గత విచారణ జరుగుతుంది.

# 'లడ్డూ' కౌంటర్లకు భద్రత హుష్?
### సిసికెమెరాలతోనే సరిపెట్టేస్తున్న టిటిడి
### కార్పొరేషన్ నూతన సిబ్బందికి తెలియని మెలకువలు!!




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతే ప్రాధాన్యత,పవిత్రత ఉన్న"లడ్డూ"ప్రసాదాలు విక్రయశాల కౌంటర్లకు భద్రత తీసికట్టుగా తయారైంది. లడ్డూలు విక్రయించామా...ఆదాయం గడించామా!?అనే ధోరణిలో తిరుమలతిరుపతి దేవస్థానం అధికారులు కూడా పాలనసాగిస్తున్నారనే విమర్శలు భక్తుల నుంచేగాక భద్రత వర్గాల్లో కూడా వెల్లువెత్తుతోంది. లడ్డూవితరణశాలలో పూర్తిగా సిసికెమెరాలు ఏర్పాటుచేసి, వాటి పర్యవేక్షణతోనే లొసుగులు సరిచేసి కౌంటర్లు నిర్వహిస్తున్నారు. లడ్డూకౌంటర్లలో గతంలో ఓ ప్రైవేట్ ఏజెన్సీకి చెందిన ఉద్యోగులు విధులు నిర్వహించారు. వీరికితోడు పోటువిభాగం క్రింద టిటిడి శాశ్వత ఉద్యోగులు లడ్డూకౌంటర్లను, విధులు నిర్వహించే సిబ్బంది సేవలను పర్యవేక్షిస్తూ చిన్నచిన్న సూచనలు చేసేవారు. ఆ తరువాత ఏకంగా రెండు నెలలు శాశ్వత ఉద్యోగులను డిప్యూటేషన్‌పై లడ్డూ కౌంటర్లలో సేవలకు నియమించి లడ్డూలు భక్తులకు విక్రయించేలా చూశారు. వీరికున్న అనుభవం, అవగాహనతో లడ్డూకౌంటర్లకు వెనుకవైపు గేట్లు మూసివేసి తాళం వేసుకుని విధుల్లో ఉంటూ ముందువైపు కౌంటర్లలో లడ్డూలు విక్రయాలు, అం దించేవారు. ఇటీవల ఏకంగా లడ్డూకౌంటర్ల నిర్వహణను శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్‌పవర్ కార్పొరేషన్‌ద్వారా నియమించుకుని లడ్డూకాంప్లెక్స్‌ల్లో విధులు నిర్వహిపజేస్తున్నారు. తిరుమలలో భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూ వితరణశాలలో గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి అంతస్తులో కలిపి దాదాపు 62వరకు కౌంటర్లు ఉన్నాయి. ఈ కౌంటర్లలో 12 వరకుకౌంటర్లు వివిధ రకాల అవసరాలకు సిసికెమెరాల కమాండ్ రూమ్‌లుగా, కవర్లు,కలకండ విక్ర యాలు, నిర్వహణ కార్యాలయంగా వినియోగిస్తున్నారు. మిగిలిన 50వరకు కౌంటర్లలో గ్రౌండ్‌ఫ్లోర్‌లో 15,16కౌంటర్లు టిటిడి ఉద్యోగులకోసం, మొదటి అంతస్తులో 44,45 కౌంటర్లు ఆర్జితసేవల భక్తులకు చిన్నలడ్డూలు, పెద్ద లడ్డూలు,వడలు విక్రయించేందుకు నిర్వహిస్తున్నారు. ఇక ఉన్న కౌంటర్లలో మొదటిఅంతస్థులో 33నుంచి 45వరకు ఓవైపు,46నుంచి 62వరకు కౌంటర్లు మరోవైపు ఉన్నాయి. ఈ అన్ని కౌంటర్లలో కూడా భక్తులకు లడ్డూ లు విక్రయాలు జరుగుతాయి. రెండుషిప్టుల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆయా డ్యూటీవేళల్లో లడ్డూలువిక్రయించిన నగదును సంబంధిత అధికారులకు జమచేసి వెళతారు. అప్పటివరకుకౌంటర్లలోని సిబ్బందిదే నగదు, లడ్డూల జవాబుదారీ బాధ్యత.

**అవగాహనలేని కార్పొరేషన్ నూతన సిబ్బంది:** సహజంగానే తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులు ఇష్టదైవమ్ దర్శనం చేసుకుని ,కోరినన్ని లడ్డూలు పట్టుకెళ్ళామా అనే ధ్యాసతోనే ఉంటారు. ఇలా ఒక్కోకౌంటర్‌లో 25వరకు ట్రేలు అందిస్తుంటారు. 25 ట్రేలలో 1200వరకు లడ్డూలు ఉంటాయి. వీటిని విక్రయించిన నగదును డ్యూటీ ముగిసేవరకు కౌంటర్ సిబ్బంది తన కౌంటర్లలోని టేబుల్‌ర్యాక్‌లలో భద్రపరచుకోవాలి. ఈ నగదును జాగ్రత్తగా గమనిస్తూ భక్తులకు లడ్డూలు అందించాల్సి ఉంటుంది. కానీ సాయంత్రం 3 గంటలకు షిఫ్టుకు విధులకు వచ్చిన సిబ్బంది మాత్రం అర్ధరాత్రి 1గంట వరకు లడ్డూలు విక్రయిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో మాత్రమే 12గంటల నుంచి తెల్లవారుజామున 3.30గంటల వరకు కౌంటర్లు మూసివేసి సిబ్బంది కౌంటర్లలోనే తాళంవేసుకుని విశ్రాంతి తీసుకోవడం జరుగు ≫2



## ఆరోగ్య వర్సిటీ కొత్త రిజిస్ట్రార్‌గా రాధికా రెడ్డి

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా రాధికారెడ్డిని నియమించారు. ప్రభుత్వం ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.ఆమె విజయవాడ ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాలలో మానసిక వైద్య నిపుణురాలిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆమె డిప్యూటేషన్‌పై ఒంగోలు రిమ్స్‌లో డైరెక్టర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం జాయింట డైరెక్టర్‌గా వెళ్లారు. గతంలో వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి రిజిస్ట్రార్ శంకర్ పనిచేసేవారు.గత ఏడాది జూలైలో ఆయన తన పదవికి స్వచ్ఛందంగా పనిచేసారు.దాంతో ప్రభుత్వం ఈ పోస్టు భర్తీకి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఐదుగురు వైద్యులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసారు.వారిలో అర్హత, అను భవం ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ≫2



మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాలలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం అభిమానులకు అభివాదం చేస్తున్న పవన్ కల్యాణ్

# బిజెపి కాదంటే ఒంటరి పోటీ
### తెలుగు ప్రజల కోసం తుది దాకా పోరాడుతా
### కొండగట్టు ఆలయంలో 'వారాహి'కి పూజలు జరిపిన పవన్ కల్యాణ్

**మల్యాల (జగిత్యాల జిల్లా), ప్రభాతవార్త:** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం తాను తుది శ్వాసవరకు పనిచేస్తానని జనసేన అధినేత పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖపుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం తన ప్రచారరథం వారాహికి వాహన పూజలను వేద పండితులతో శాస్త్రోత్సకంగా నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ తాను గతంలో కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకున్న అనంతరం వెళ్తున్న క్రమంలో పెద్ద విద్యుత్ తీగల ప్రమాదం ఉండి బయటపడ్డానని ఈ సంఘటనలో తాను సురక్షితంగా బయటపడడం శ్రీఆంజన్న స్వామివారి దయవల్లనే తిరిగి తెలంగాణ తల్లి గడ్డపై పునర్జన్మను పొందినట్లుగా పేర్కొన్నారు. తాను ఎంతగానో విశ్వసించే శ్రీ స్వామివారి సన్నిధిలోనే తన వారాహి వాహన పూజలు నిర్వహించేందుకు వచ్చానని ఆయన అన్నారు. ఎంతో పోరాట పటిమ కలిగిన తెలంగాణ ప్రాంత ప్రజలు, ఏపిలోని ప్రజల అభివృద్ధి కోసం జనసేన పోరాటం చేస్తుందని, ఏపిలో పొత్తుల అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తాము బిజెపితోనే ఉన్నామని, ఉంటామని, లేదంటే 2024లోఒంటరిగానైనా పోటీచేసి తీరుతామని పవన్‌కళ్యాణ్ వెల్లడించారు.ప్రజాస్వామ్యం ≫2




మంగళవారం న్యూఢిల్లీలో ఏరోఇండియా అపెక్స్ కమిటీ సమావేశంలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# పశుసంక్షేమానికి గట్టి చర్యలు

≫భవనాలు, ఇప్పటికే వున్నవాటి ఆధునీకరణకు సంబంధించిన పనుల పురోగతిపై నివేదిక ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. వైఎస్సార్ కడప జిల్లా ఊటుకూరులో కడక్‌నాథ్ పౌల్ట్రీ ఫాంను పునరుద్ధరించాలనే ప్రతి పాదనపై తగిన రీతిలో స్పందించాలన్నారు. రాష్ట్రంలో ఈ వేసవిలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలను చేపడుతున్నట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. విజయవాడ, కృష్ణపట్టణంలో నిర్మాణంలో ఉన్న థర్మల్ యూనిట్లును వేగంగా పూర్తి చేయాలన్నారు.. రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు ఆక్వా రైతులకు రాయితీపై ఇస్తున్న కరెంటు, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇస్తున్న కరెంటు సరఫరాపై అధికారులతో సీఎం జగన్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటికి నిధులను సకాలంలో విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న 15 యూనిట్లుకు ఎటువంటి అవాంతరాలు లేకుండా చూసుకోవాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఏపీ డెయిరీ డెవలప్‌మెంటు ఫెడరేషన్ కిందఉన్న డెయిరీలన్ని కూడాపూర్తిగా నిర్వీర్యం అయిపోయాయన్నారు. అమూల్ భాగస్వామ్యం ద్వారా ఈ పాడి పరిశ్రమరంగంలో మంచి మార్పులను వస్తాయని ఆశిస్తున్నామన్నారు. బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. అందులో భాగంగానే వైఎస్సార్ చేయూత పథకాన్ని అమలులోకి తీసుకుని వస్తున్నట్లు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన 45 ఏళ్ళు నిండిన మహిళలకు వైఎస్సార్ చేయూత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. చేయూత కింద నాలుగేళ్ళలో ఒకొక్కక్కరికి రూ. 75వేలు ప్రయోజనం లభిస్తోందని తెలిపారు. 45నుంచి 60ఏళ్ళలోపు మహిళలకు ఏడాదికి రూ. 18,500ల ప్రయోజనం లభిస్తుంది. రాజకీయ ఆర్థిక రంగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషనులు కల్పించారు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవులు, పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల వికాసానికి కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే పాడిరంగాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ రంగంలో ప్రధాన పాత్ర మహిళలది అయినందున వారికి వివిధ దిశల్లో ప్రోత్సహాన్ని ఇస్తామన్నారు. గ్రామీణాభివృద్ధి విస్తారంగా నిధులు కేటాయించామన్నారు. తమిళనాడు తరహాలో మొబైల్ యాంబులెటరీ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. పశుసంవర్ధక రంగం అభివృద్ధికి ఉద్దేశించిన కార్యక్రమాల కార్యచరణను వేగవంతం చేయాలని సీఎం అధికారులకు కీలకాదేశాలు అందజేసారు. పశు సంవర్ధక రంగంలోను విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చేందు చేపట్టిన కార్యచరణ వేగవంతంగా ఉండాలి. పశువైద్యసేవలు మెరుగ్గా ఉండాలని సీఎం అధికారులు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పశు సంవర్ధక శాఖలో ఖాళీలుగా ఉన్న 6099 వెటర్నరీ డాక్టరు (విహెచ్ఎ) పోస్టులను తక్షణం భర్తీ అంశం కార్యచరణలో ఉందన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండకూడదన్నారు. ఉత్పత్తి రంగానికి ఇబ్బంది తలెత్తకూడ దన్నారు. ప్రభుత్వ పశువైద్యులు విధిగా నిర్ణయించిన తమకు నిర్ణయించిన షెడ్యూల్డ్‌ను అనుసరించి రైతు భరోసా కేంద్రాల్లో సేవలను అందించాలని ఆదేశించారు.

# 'నాటు..నాటు'

≫ అవార్డును ఆర్‌ఆర్‌ఆర్ దక్కించుకుంది. అవతార్:2, టాప్‌గన్, మావెరిక్ వంటి భారీ చిత్రాల్ని వెనక్కినెట్టి మరీ ఆర్‌ఆర్‌ఆర్ మూవీ అత్యుత్తమ విదేశీ చిత్రం కేటగిరీలో అవార్డునుసాధించింది. ఆస్కార్ నామినేషన్ రేసులో భారత్‌కిచెందిన మొత్తం 10 సినిమాలునిలిచాయి. రిషబ్‌శెట్టి నటించిన కాంతర సినిమా ఉత్తమచిత్రం, ఉత్తమనటుడు కేటగిరీల్లో ఆస్కార్‌నామినేషన్‌రేసులో నిలిచినా నిరాశే ఎదురైంది. ఆస్కార్ అవార్డులప్రధానోత్సవ కార్యక్రమం మార్చి 12న లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరగనుంది. ఆస్కార్‌నామి నేషన్స్ రేసులోనిలిచిన భారత సినిమాలు ఆర్‌ఆర్‌ఆర్, కాంతార, రాకెట్రీ, ఛల్లోషో, గంగూభాయికతియావాడి, విక్రాంత్‌రోణ, దినంబి ఎఫెక్ట్, మి వసంతరావ్, తుజ్యాసాథీకహైై, ఇరవిన్‌నిళల్ చిత్రాలు ఉన్నాయి. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటుపాటతో పాటు ఇదే కేటగిరీలో హోల్డ్‌మై హ్యాండ్(టాప్‌గన్ మావెరిక్), దిసీజ్‌లైఫ్(ఎవ్రీథింగ్, ఎవ్రీవేర్, ఆల్‌ఎట్ ఇన్స్), అప్లాజ్ (టెల్‌ఇట్‌లైక్ఎ ఉమన్; లిఫ్ట్‌మీ అప్(బ్లాక్‌పాంథర్: వకాండా ఫరెవర్)గీతాలు కూడా ఆస్కార్ తుదినామినేషన్లలో చోటుసాధించాయి. ఆర్‌ఆర్‌ఆర్‌లోని నాటునాటుపాటను రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలు ఆలపించారు. ఈ పాటకు ప్రేమ్‌రక్షిత్ సమకూర్చి నృత్యరీతులు ప్రపంచ వ్యాప్తంగా విశేష ఆదరణపొందాయి. మొత్తం 300 కిపైగా చిత్రాలు జాబితా కాగా ఉత్తమ ప్రమాణాలున్న చిత్రాలను ఓటింగ్ ద్వారా ఆస్కార్‌సభ్యులు తుది జాబితాకు ఎంపికచేసారు. రిజ్ అహ్మద్, అల్లిసన్ విలియమ్స్ వ్యాఖ్యాతలుగా కాలిఫోర్నియా వేదికగా ఈ కార్యక్రమం జరిగింది. లగాన్‌తర్వాత మరో భారతీయ చిత్రం ఆస్కార్ అవార్డుకు నామినేట్‌కావడం గమనార్హం. అలాగే డాక్యుమెంటరీ ఫీచర్‌కేటగిరీలో షానూక్‌సేన్, ఆల్‌దట్‌బ్రెత్స్ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్ విభాగంలో ది ఎలిఫెంట్ విష్పర్స్ నామినేట్ అయ్యాయి.

ఉత్తమ చిత్రంగా అవతార్ దివే ఆఫ్ వాటర్, టాప్‌గన్: మావెరిక్, ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్టన్‌ఫ్రంట్, ది బన్సీస్ ఆఫ్ ఇనిషెరిన్, ఎల్విస్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్, దిఫేబుల్ మ్యాన్స్, టార్, ట్రయాంగిల్ ఆఫ్ శాడ్‌నెస్, ఉమెన్‌టాకింగ్ చిత్రాలునిలిచాయి. ఇక ఉత్తమ దర్శకుడుగా దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రదర్శకుడు మార్టిన్‌మెక్‌డొనాగ్, ఎవ్రీథింద్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ స్కీనెర్ట్‌లు దిఫేబుల్ మ్యాన్స్ స్టీవెన్ స్పీల్‌బర్గ్, టార్ దర్శకుడు టడ్‌ఫీల్డ్, ట్రయాంగిల్ ఆఫ్‌శాడ్‌నెస్ రూబెన్ ఆస్టాండ్‌లు నిలిచారు. ఇక ఉత్తమ నటుడుగా ఆస్టిన్ బట్లర్(ఎల్విస్), కొలిన‌ఫారెల్ (దిబాన్షీస్ ఇనిషెరైన్), బ్రెడెన్ ఫ్రాసెర్(దివేల్), పాల్ మెస్కల్ (ఆఫ్టర్‌సన్), బిల్‌నిగీ(లివింగ్)లు నిలిచారు. ఉత్తమ నటిగా కేట్ బ్లాంషెట్(టార్), అన్నా డె ఆర్మాస్(బ్లాండ్), ఆండ్రియా రైజ్‌బరో(టులెస్లీ), మిషెల్ విలియమ్స్ (దిఫేబుల్‌మ్యాన్స్), మిషెల్ యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) ఒరిజినల్‌సాంగ్స్ కేటగిరీలో నాటునాటునాటు (ఆర్‌ఆర్‌ఆర్ తెలుగు), అప్లాజ్ టెల్ ఇట్ లైక్ ఎ వుమన్, హోల్డ్‌మై హ్యాండ (టాప్‌గన్ మార్వెరిక్), లిఫ్ట్‌మీ అప్ బ్లాక్‌పాంథర్, ది ఈజ్ ఎ లైఫ్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్) పాటలకు దక్కింది.

ఉత్తమ సహాయ నటుడుగా బ్రెన్డాన్ గ్లెసన్ దిబన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్, కాజ్‌వేలో బ్రెయిన్ టైరీ హెన్రీ, దిఫేబుల్‌మాన్స్‌లో జడ్‌హిర్చ్, దిబన్షీస్‌ఆఫ్ ఇనిషెరిన్ బేరీ కియోఘాన్, ఎవ్రీథింగ్ చిత్రంలో కిహుయ్ క్వాన్‌లు ఎంపికయ్యారు. ఉత్తమ సహాయనటిగా ప్లాక్‌పాంథర్ వకండ ఫరెవర్ చిత్రంలో అంజెలా బాస్సెట్, దివేల్ చిత్రంలో హాంగ్‌చ్యూ, ది బన్షీస్ ఆఫ్ ఇనిషెరిన్ చిత్రంలో కెర్రీ కాండన్, ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్‌సినిమాలో జామీలీ కర్టిస్, ఇదేసినిమాలో స్టెఫానీలకు దక్కాయి. ఇక ఉత్తమ కాస్ట్యూమ్స్ పరంగా మ్యారీ జోఫెర్స్ బెబీలాన్, బ్లాక్ ఫాంథర్ రూథ్‌కార్టర్, ఎల్విస్‌లోని కేథరిన్ మార్టిన్, ఎవ్రీథింగ్‌ఎవ్రివేర్‌చిత్రంలోని షెర్లీ కురాట, మిసెస్ హారిస్ గోస్టు పారిస్ లో జెన్నీ బియావాన్‌లకు దక్కాయి. ఇక ఉత్తమ సౌండ్ ఎఫెక్ట్స్‌లో ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్టన్‌ఫ్రంట్, అవతార్ దివే ఆఫ్ వాటర్, ది బ్యాట్‌మాన్, ఎల్విస్, టాప్‌గన్ మావరిక్‌చిత్రాలకు లభించింది. ఇక ఉత్తమ స్క్రీన్‌ప్లేపరంగా మార్టిన్ మెక్‌డొనాగ్, డానిఎల్ క్వాన్, డానిఎల్ స్కీనెర్ట్, స్టీవెన్ స్పీల్‌బర్గ్, టోనీ కుష్నర్, టడ్‌ఫీల్డ్, రూబెన్ ఆస్టాండ్‌లకు లభించింది.

# 'లడ్డూ'కౌంటర్లకు భద్రత హుష్?

≫ తుంది. దీనివల్ల అటు నగదు, ఇటు లడ్డూప్రసాదాలు భద్రత ఉంది. ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా ,కౌంటర్లకు తాళం వేయకపోయినా లడ్డూలు, నగదు అపహరణకు గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లడ్డూకౌంటర్ల వితరణశాల పూర్తిగా సిసికెమెరాల నిఘాతోనే సరిపెట్టేస్తున్నారు. చిన్నచిన్న తప్పిదాలు, అజాగ్రత్త పెద్ద నష్టానికేగాక తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లే అవకాశం ఉందని టిటిడి పెద్దలు ఇప్పటివరకు గ్రహించలేకపోతున్నారు. తాజాగా సోమవారం అర్ధరాత్రి తిరుమలలోని లడ్డూవిక్రయ కౌంటర్ 36లో సుమారు 2లక్షల రూపాయలు నగదు అపహరణ జరిగింది. మధ్యాహ్నం వరకు ఈ విషయాన్ని టిటిడి ఆలయ వర్గాలు గోప్యంగానే పోలీసులకు ఫిర్యాదు చేయడం, సిసి కెమెరా ఫుటేజీలు పరిశీలించడం జరిగింది. తీరా నగదు చోరీకి పాతనేరస్తుడు సీతాపతి పాల్పడ్డాడని పోలీసులు గుర్తించారు. అయితే కౌంటర్‌లో కొత్తగా విధులు నిర్వహిస్తున్న యువ సిబ్బందికి ఇదీ మాయనిమచ్చలా మారింది.



# సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన సిఐడి చీఫ్ సంజయ్

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సిఐడి చీఫ్‌గా ఇటీవల ఎస్. సంజయ్‌ను ప్రభుత్వం నియమించింది. నూతనంగా నియమితులైన ఆయన సిఎం క్యాంపు కార్యాలయం సిఎం జగన్‌ను కలిసారు.



# గవర్నర్‌కు గణతంత్ర వేడుకల ఆహ్వానం అందించిన సిఎస్ జవహర్ రెడ్డి

**విజయవాడ, జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి గణతంత్ర దినోత్సవ ఆహ్వానాన్ని అందించారు. మంగళవారం సాయంత్రం రాజ్‌భవన్‌కు వచ్చిన సిఎస్‌కు గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా స్వాగతం పలికారు. నగరం లోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణంలో జనవరి 26వ తేదీ నిర్వహించనున్న 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించి, ఆహుతులనుద్దేశించి ప్రసంగించాలని ఆయన గవర్నర్‌కు విన్నవించారు. రాష్ట్రగ అభివృద్ధికి చిహ్నంగా ఆయా శాఖల శకటాలు సైతం కవాతులో పాల్గొననున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, రాజ్‌భవన్ ఉప కార్యదర్శి నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వర్సిటీ కొత్త రిజిస్ట్రార్‌గా రాధికా రెడ్డి

≫రాధికా రెడ్డిని రిజిస్ట్రార్‌గా ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలక మండలి సిఫార్సు చేసింది. పాలక మండలి ప్రతిపాదనకు రాష్ట్రప్రభుత్వం ఆమోదముద్రవేసింది. ఆమెను రిజిస్ట్రార్‌గా నియమించింది. రాధికారెడ్డి మానసిక వైద్యని పుణురాలిగా ప్రసిద్ధురాలు.

# ఆరుగురికి జీవిత ఖైదు

≫ అతని అక్క శాంతమ్మ, అన్నకొడుకు ఎర్రగుంట రాఘవరెడ్డి కేకలు వేసుకుటూ చంపొద్దండి అని అరుస్తూ రాగా, చెన్నారెడ్డిని పై పేర్కొన్న ఆరుగురు వ్యక్తులు హత్య చేసి, తిరిగి మోటార్ సైకళ్లతోపాటు పారిపోయినారు. చెన్నారెడ్డి భార్య భాగ్యలక్ష్మి అలియాజ్ భాగ్యమ్మ ఫిర్యాదులో ధర్మవరం రూరల్ పోలీసులు సిఆర్ నెం.118/2017 అండర్/సె 302 ఆర్/డబ్ల్యూ, 34 ఐపిసిగా కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కపాడం గంగాధర్, కపాం సూర్యనారాయణ, దాసరి పెద్దన్న, దాసరి శివయ్య, దాసరి గంగా ప్రసాద్, కపాడం నాగరాజు, హత్యానంతరం పై ఆరుగురికి ఆశ్రయం ఇచ్చినందుకు మిడతల రామాంజినేయులు, బాలగొండ చంద్రశేఖర్ అను వ్యక్తులపై కూడా చార్జి షీటు యు/ఎస్ 302, 212 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి క్రింద దాఖలు చేశారు. అది ఎస్‌సి 397/2018గా జిల్లా సెషన్స్ కోర్టులో నమోదై, ప్రాసిక్యూషన్ తరుపున 7 మంది సాక్షులను విచారించగా, ముద్దాయిల తరుపున సాక్షి విలేకరి సంద్ర రమేష్‌ను విచారించగా, నేరం రుజువు కావడంతో ముద్దాయిలు కపాడం గంగాధర్, కపాడం సూర్యనారాయణ, దాసరి పెద్దన్న, దాసరి శివయ్య, దాసరి గంగాప్రసాద్ అలియాజ్ ప్రసాద్, కపాడం నాగరాజు (ఎ1 నుంచి ఎ6)లకు జీవితకాలపు కిన కారాగార శిక్ష విధిస్తూ, ఒక్కొక్కరికీ 5వేలు జరిమానా విధజంచడమైంది. కాగా, కపాడం గంగాధర్, కపాడం నాగరాజులు ఇద్దరు కపాడం సూర్యనారాయణ కొడుకు, దాసరి శివయ్య దాసరి గంగా ప్రసాద్ అలియాజ్ ప్రసాద్ ఇద్దరు దాసరి పెద్దన్న కుమారులు ఈ కేసులు 7, 8 ముద్దాయిలైన మిడతల రామాంజినేయులు, బాలగొండ చంద్రశేఖర్‌లపై నేరం రుజువు కానందున వారిపై కేసు కొట్టి వేస్తూ జిల్లా సెక్షన్స్ జడ్జి జి. శ్రీనివాస్ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున రాచమల్లు హరినాథరెడ్డి వాదించారు. ఈ కేసులో సిఐ జి. శివరాముడు సమగ్ర దర్యాప్తు జరిపి ముద్దాయిలకు శిక్ష పడే విధంగా చార్జి షీటు దాఖలు చేశారు.



కొండగట్టులో వారాహి వాహనానికి పూజలు చేస్తున్న పవన్ కల్యాణ్

# బిజెపి కాదంటే ఒంటరి పోటీ

≫ లో ఓటు హక్కు ఎంతో విలువైందని ఓట్లు చీలకుండా పౌరులు తమ ఓటు ఆయుధాన్ని సద్వినియోగం జరగాలని, వారం రోజుల్లో ఎన్నికలపై స్పష్టత వస్తే పొత్తులపై ఆలోచిస్తామన్నారు. పొత్తుల విషయంలో అన్ని పార్టీలు మల్లగుల్లాలు పడుతున్నాయని, ఎన్నికలు ప్రకటించే వరకు ఈ సందిగ్ధత తేలిపోతుందన్నారు.

**రెండు రాష్ట్రాల ఎన్నికల్లో నిలబడతాం:** రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం జనసేన వచ్చే ఎన్నికల్లో ఎన్నికల బరిలో ఉంటుందని కూడా ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసమే జనసేన పనిచేస్తుందని, సామాన్యుల కోసం తాను ఉన్నానని, ప్రజలు విజయం సాధించే వరకు పోరాటం సాగుతుందని పవన్ అన్నారు.

**జై తెలంగాణ నినాదం ఇచ్చిన పవన్:** తాను ప్రమాదం నుండి సురక్షితంగా బయటపడ్డ తెలంగాణ తల్లికి, నాపై దయ ఉంచిన కొండగట్టు అంజన్న స్వామివారికి పాదాభివందనాలంటూ జై తెలంగాణ నినాదాలు ఇచ్చారు పవన్ కళ్యాణ్. తెలంగాణ రాష్ట్రంలో కూడా మీ అందరి కోసం పనిచేస్తా, ఎన్నికలలో పోటీ చేస్తాం అని కూడా ఆయన ప్రకటించారు. తన పోరాట ఉద్యమాన్ని విజయవంతం చేయాలని శ్రీ స్వామివారి ను వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**దుష్టుల నుంచి ప్రజలను రక్షించేందుకే వారాహి:** దుష్టులనుండి ప్రజల రక్షించేందుకే వారాహి పేరు పెట్టి వాహనాన్ని కొండగట్టుకు తీసుకువచ్చి అంజన్న ముందు పూజలు జరిపించినట్లు, ప్రజల కోసం జనసేన వెంట ఉంటుందన్నారు.

## వారం - వర్జ్యం

25-1-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం

చవితి సా.06-19; పూర్వాభాద్ర రా.01-53

వర్జ్యం ఉ.09-12 ల 10-43

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ ఖర్చులధికం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.

**కర్కాటకం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు. వాహన యోగం.

**కన్య:** స్త్రీలకు బాగుంటుంది. వృత్తి వ్యాపారస్తులకు సామాన్యంగా ఉంటుంది.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచన. శుభ వార్తలు వింటారు. నూతన గృహ యోగం.

**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** తీర్థ యాత్రలు చేస్తారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. చర్చలు వాయిదా.

**మకరం:** బ్యాంకు రుణాలు మంజూరు. చిరకాల కోరిక తీరుతుది.

**కుంభం:** స్థిరాస్తి లభిస్తుంది. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వృథా కాలక్షేపం చేస్తారు

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:24/01/23

DAY - SINGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 287963
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
03247 09488 32491 43745 61301
74587 84507 92225 96015 96900
4th Prize Rs.200/-
0210 2072 2522 2528 3266 4199 5056
7309 8068 9273
5th Prize Rs.100/-
1820 2787 3988 4235 5712 6636 7649
8096 8906 9996
6th Prize Rs.50/-
0001 1873 3028 4738 5801 7503 9151
0024 1874 3254 4789 5820 7511 9394
0215 2032 3640 4853 5831 7630 9514
0421 2055 3672 4900 5928 7713 9597
0536 2204 3703 5011 5931 7967 9626
0564 2216 3726 5070 5994 8037 9705
0590 2366 3730 5109 6293 8053 9895
0619 2412 3768 5135 6620 8088 9912
0736 2614 3802 5229 7075 8437 9945
0787 2616 3898 5324 7103 8557 9966
0841 2644 4037 5371 7262 8566
0902 2649 4064 5467 7318 8668
0984 2800 4464 5520 7356 8934
1234 2886 4639 5640 7426 9005
1360 2910 4695 5734 7444 9035

DAY - KUIL SERIES Dr No:171
1st Prize Rs.100000/- 765478
2nd Prize Rs.7000/- 50116
3rd Prize Rs.3500/-
24661 25563 26089 27233 37320
40786 45158 58039 60829 72048
4th Prize Rs.200/-
1004 3009 3243 3570 3798 4654 4943
7956 8493 8838
5th Prize Rs.100/-
0561 1109 1406 3200 3727 5446 5487
6711 8265 8800
6th Prize Rs.50/-
0045 1537 2725 4339 6474 7448 9285
0087 1559 2784 4570 6520 7574 9353
0205 1589 2927 4599 6557 7797 9466
0709 1633 3058 4645 6567 7799 9519
0736 1692 3078 4922 6765 7940 9638
0938 1872 3111 4925 6972 8111 9782
0971 1900 3208 4933 7013 8223 9812
1077 1901 3589 5015 7120 8259 9827
1085 1993 3740 5100 7130 8323 9862
1326 2066 3764 5575 7180 8368 9985
1351 2167 4019 5850 7218 8387
1395 2185 4171 5876 7366 8446
1419 2294 4177 6016 7383 8770
1451 2472 4295 6033 7401 8905
1504 2710 4310 6090 7417 9193

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:24/01/23

DAY - ROSA SERIES Dr No:171
1st Prize Rs.100000/- 162947
2nd Prize Rs.7000/- 95824
3rd Prize Rs.3500/-
02936 06666 12874 13126 21975
59075 65201 78394 82420 85047
4th Prize Rs.200/-
0041 1132 1768 2629 3895 6248 6792
7445 7528 8247
5th Prize Rs.100/-
0530 0720 1870 3558 4204 5480 6066
6306 6861 7844
6th Prize Rs.50/-
0178 1456 2686 4613 6340 7952 8925
0319 1525 2722 4643 6342 7992 8986
0324 1527 3237 4745 6538 8125 9107
0353 1625 3439 4882 6628 8138 9138
0384 1722 3461 4944 6719 8155 9435
0647 1746 3469 4961 6880 8341 9453
0814 1748 3562 5102 7148 8431 9513
0822 1815 3639 5226 7247 8438 9701
0828 1842 4117 5289 7415 8443 9956
0859 2025 4133 5443 7444 8563 9984
1064 2223 4365 5621 7455 8614
1077 2236 4383 5783 7462 8619
1095 2247 4450 5832 7579 8632
1115 2267 4528 6048 7602 8768
1440 2317 4546 6332 7925 8783

DAY - DEAR SERIES Dr No:171
1st Prize Rs.100000/- 719536
2nd Prize Rs.7000/- 75319
3rd Prize Rs.3500/-
13798 17321 36089 37038 56233
73040 79387 81392 92970 99018
4th Prize Rs.200/-
1586 1592 2165 2463 3314 3807 4115
4595 4726 7730
5th Prize Rs.100/-
0718 1190 1535 2795 5855 6560 6644
6961 8692 9905
6th Prize Rs.50/-
0067 1575 2547 3684 5452 7124 9097
0117 1644 2616 3726 5461 7125 9108
0204 1690 2655 4016 5491 7259 9213
0260 1749 2771 4124 5522 7303 9320
0392 1760 2898 4404 5529 7499 9459
0413 1862 2920 4411 5844 7551 9501
0462 1892 3002 4434 5983 7783 9608
0755 1977 3137 4448 6420 8163 9626
0764 2017 3146 4541 6544 8234 9679
0856 2074 3213 4561 6652 8256 9852
1197 2081 3224 4943 6688 8354
1251 2083 3269 5061 6740 8572
1286 2212 3300 5108 6954 8852
1399 2254 3306 5143 6975 8902
1501 2330 3448 5346 7011 8954

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - THANGAM SERIES Dr No:171
1st Prize Rs.100000/- 663482
2nd Prize Rs.7000/- 47053
3rd Prize Rs.3500/-
18137 27674 29046 30900 35980
55114 60829 61862 87248 96392
4th Prize Rs.200/-
0421 0772 2353 3430 3573 6590 7943
8374 9185 9424
5th Prize Rs.100/-
0384 0399 1222 2030 2102 3031 3771
4370 9306 9527
6th Prize Rs.50/-
0088 1572 2993 4642 5830 7608 9165
0313 1596 3221 4654 5856 7694 9289
0339 1625 3248 4702 5939 7800 9345
0410 1670 3268 4740 5982 7841 9384
0484 1771 3314 4805 6164 7954 9402
0582 1772 3601 4871 6294 7986 9895
0615 1931 3691 4920 6502 8018 9920
0637 2022 3759 4949 6517 8022 9938
0641 2076 3919 5283 6546 8145 9957
0708 2136 3934 5583 6772 8699 9981
0888 2454 4019 5606 7173 8709
0899 2549 4209 5735 7432 8938
0950 2553 4452 5755 7501 8995
1042 2724 4554 5792 7506 9089
1444 2850 4569 5825 7549 9116

DAY - VAIRAM SERIES Dr No:30
1st Prize Rs.50000/- 523259
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
11205 12291 25316 33459 65846
73416 73927 80396 93979 95312
4th Prize Rs.200/-
1467 2044 2501 3083 3193 3591 6057
7693 8224 9853
5th Prize Rs.100/-
1827 2110 3513 3567 3774 4219 7690
9095 9507 9955
6th Prize Rs.50/-
0163 1719 3258 5270 6556 7909 9529
0181 1806 3273 5334 6629 7950 9714
0313 1815 3570 5347 6776 7975 9716
0338 2083 3653 5564 6804 7980 9734
0403 2473 3810 5813 6983 8192 9746
0829 2511 4179 5900 7041 8498 9758
0862 2587 4216 5950 7085 8782 9786
0947 2610 4283 5960 7091 8786 9802
0987 2658 4414 6036 7099 8915 9957
1188 2693 4475 6209 7186 9040 9993
1243 2723 4537 6334 7254 9043
1270 2989 4600 6358 7346 9144
1362 3042 4617 6371 7383 9185
1365 3085 4864 6377 7476 9224
1715 3161 5125 6449 7644 9339

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:24/01/23

DAY - NALLANERAM SERIES Dr No:171
1st Prize Rs.50000/- 259228
2nd Prize Rs.7000/- 38942
3rd Prize Rs.3500/-
02520 06150 15378 20405 28064
46142 62952 68970 97963 99939
4th Prize Rs.200/-
0667 2702 3400 4442 4642 5855 6693
7468 8289 9209
5th Prize Rs.100/-
0133 1769 5913 6076 6102 6284 6924
8192 8453 9933
6th Prize Rs.50/-
0020 1172 2534 3696 4877 5867 8350
0088 1241 2552 3788 4879 5959 8419
0182 1302 2588 3888 4979 6009 8477
0232 1440 2630 3993 5082 6050 8571
0345 1452 2636 4065 5124 6200 8626
0363 1568 2794 4103 5279 6329 8643
0371 1574 2812 4207 5284 7510 9482
0601 2004 2867 4415 5310 7635 9682
0716 2164 2871 4496 5330 7668 9690
0735 2166 3081 4536 5331 7718 9806
0798 2187 3112 4574 5371 7776
0816 2220 3314 4614 5460 7803
1055 2243 3377 4621 5489 7889
1139 2395 3524 4673 5642 8154
1157 2436 3645 4685 5725 8280

DAY - MANI SERIES Dr No:30
1st Prize Rs.50000/- 947386
2nd Prize Rs.7000/- 45941
3rd Prize Rs.3500/-
00889 32763 33896 34892 35754
45506 55758 56368 87456 87667
4th Prize Rs.200/-
1389 2427 2519 3024 3593 4725 4790
5629 7063 9041
5th Prize Rs.100/-
0005 1450 1737 3989 4002 4493 4600
5281 5681 7642
6th Prize Rs.50/-
0134 1421 2988 3964 5602 7200 8864
0151 1545 3022 4192 5818 7290 8963
0187 1684 3026 4263 5878 7647 9082
0280 1991 3035 4286 5995 7692 9324
0467 2117 3043 4313 6219 7724 9347
0538 2212 3094 4645 6288 7734 9397
0626 2263 3190 4680 6361 7827 9619
0728 2366 3290 4969 6524 7929 9822
0740 2409 3369 5041 6581 8091 9853
0847 2435 3416 5075 6660 8192 9977
0988 2458 3464 5103 6704 8210
1044 2461 3695 5187 6752 8639
1071 2663 3703 5198 6855 8660
1092 2773 3845 5456 7163 8694
1362 2960 3893 5495 7196 8779

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:24/01/23

DAY - KUMARAN SERIES Dr No:171
1st Prize Rs.50000/- 132613
2nd Prize Rs.7000/- 28483
3rd Prize Rs.3500/-
03951 07474 17538 26541 27134
35076 57197 58236 61465 67089
4th Prize Rs.200/-
0262 0304 0834 2568 3113 3579 4396
5978 6434 7752
5th Prize Rs.100/-
1523 3233 3348 4205 4814 6782 7023
7395 8410 8688
6th Prize Rs.50/-
0056 1876 3198 4679 5867 7596 9218
0084 1924 3285 4711 6130 7721 9452
0117 1961 3388 4741 6164 7892 9467
0192 2172 3412 4755 6219 7904 9496
0478 2174 3591 4836 6278 8043 9537
0548 2197 3707 4983 6385 8193 9583
0650 2324 3755 5025 6695 8256 9668
0721 2585 3766 5112 6709 8470 9708
0887 2705 3806 5176 6744 8530 9760
0952 2843 3842 5302 6760 8614 9843
1140 2852 4036 5376 7020 8632
1411 2918 4175 5513 7330 8711
1584 2919 4259 5672 7394 8806
1594 3060 4335 5684 7462 8945
1620 3103 4452 5840 7588 9072

DAY - VISHNU SERIES Dr No:171
1st Prize Rs.50000/- 334671
2nd Prize Rs.7000/- 63210
3rd Prize Rs.3500/-
11574 20495 39437 55577 56799
56942 68492 73429 81166 82979
4th Prize Rs.200/-
0545 0907 2999 3338 4514 5400 6941
7386 8070 9102
5th Prize Rs.100/-
0727 2522 3843 4273 5451 5512 5746
6420 7449 9540
6th Prize Rs.50/-
0067 1707 3041 4324 5712 7121 8987
0165 1758 3059 4487 5834 7273 8990
0225 1786 3205 4730 5902 7394 9188
0236 1824 3235 4848 6069 7447 9260
0253 1855 3272 4955 6172 7536 9508
0335 1859 3366 4976 6201 7645 9545
0596 1943 3550 5073 6499 7993 9737
0605 1950 3605 5141 6520 8037 9888
0950 1956 3606 5361 6577 8099 9892
0951 2019 3687 5488 6607 8115 9893
0998 2042 3711 5529 6638 8123
1181 2527 3756 5540 6860 8220
1219 2532 3801 5545 6984 8431
1259 2547 3894 5645 7039 8741
1469 2960 4075 5673 7095 8840

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:24/01/23

SWARNALAXMI SERIES Dr No:171
1st Prize Rs.50000/- 153510
2nd Prize Rs.7000/- 64917
3rd Prize Rs.3500/-
18465 29534 31650 31735 42909
53340 64244 75844 86675 97429
4th Prize Rs.200/-
1253 3032 4763 6254 7087 7157 8403
8569 8804 9446
5th Prize Rs.100/-
1659 3740 4403 4568 4899 6482 6697
7585 7746 8745
6th Prize Rs.50/-
0039 1375 2793 4148 5228 7995 9181
0093 1377 2906 4222 5257 8093 9292
0127 1445 3095 4297 5400 8341 9302
0411 1458 3127 4385 5523 8529 9364
0598 1615 3169 4486 5563 8613 9403
0642 1741 3241 4630 6255 8663 9509
0643 1876 3258 4700 6553 8799 9608
0670 2001 3383 4774 6614 8869 9741
0793 2089 3617 4789 6672 8870 9867
0906 2267 3758 4888 6762 8886 9883
0923 2284 3761 4928 7011 8888
1165 2337 3810 4939 7213 8900
1279 2461 3842 5089 7296 8917
1285 2470 3884 5129 7754 9175
1307 2693 4064 5219 7923 9177

DAY - LION SERIES Dr No:30
1st Prize Rs.50000/- 728378
2nd Prize Rs.7000/- 41520
3rd Prize Rs.3500/-
17560 28111 28735 39609 41285
52106 63207 74389 85585 96530
4th Prize Rs.200/-
0635 3053 6477 7000 7039 7581 8295
8427 8999 9674
5th Prize Rs.100/-
0238 0696 0750 2282 2981 3553 4095
4907 6123 6157
6th Prize Rs.50/-
0004 1703 2947 4455 5632 7199 9230
0007 1716 3096 4681 5651 7487 9344
0067 1718 3429 4693 5679 7732 9366
0163 1837 3496 4695 5782 7827 9379
0229 1844 3611 4780 5808 8290 9520
0332 1902 3618 4841 5899 8440 9544
0364 2084 3626 4846 5939 8623 9721
0475 2142 3700 4929 6271 8689 9722
0737 2149 3866 4998 6420 8754 9821
0830 2400 3877 5021 6441 8774 9937
0913 2505 3938 5050 6597 8818
0933 2566 4016 5209 6599 8821
0997 2628 4129 5466 6799 8890
1093 2682 4156 5532 6954 8942
1345 2942 4178 5570 6969 9189



రాజవొమ్మంగిలో మీడియాతో మాట్లాడుతున్న సబ్ డీఎఫ్ఓ భరణి

## 2.63 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవుల పరిరక్షణకు చర్యలు :సబ్‌డీఎఫ్ఓ భరణి

**రాజవొమ్మంగి, జనవరి 24, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గల ఏడు మండలాల్లో 2.63 వేల హెక్టార్లలో అడవులు విస్తరించి ఉన్నాయని రంపచోడవరం సబ్‌డీఎఫ్ఓ భరణి అన్నారు. జిల్లాల విభజన తరువాత రంపచోడవరం డివిజన్‌గా ఏర్పాటు చేసారు. రంపచోడవరం, ఇందుకూరుపేట, మారేడుమిల్లి, అడ్డతీగల, మారేడుమిల్లి, రాజవొమ్మంగి అటవీప్రాంతాలన్నీ రంపచోడవరం డివిజన్ పరిధిలోకి వస్తాయన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో గల ఉర్లకులపాడు అటవీనర్సరీ, చెరుకుంపాలెం టేకు ప్లాంటేషన్లను ఆమె పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి రేంజ్ కార్యాలయంలో అటవీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి అడవుల పరిరక్షణతో బాటు ప్రవేటు పొలాల్లో పట్టా ప్రకారం పొలాల్లో చెట్లను నరికితే నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని అవగాహన కల్పించాలన్నారు. పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ సాధారణ అడవులు పెంపకానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. డివిజన్‌లో అడవులను సంరక్షించడానికి 11 బేస్ క్యాంపులు పనిచేస్తున్నాయన్నారు. అడవుల్లో ప్లాస్టిక్ వస్తువులు వెళ్లకుండా తగుచర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మారేడుమిల్లిలో పర్యాటక ప్రాంతమైన గుడిసెలో ప్లాస్టిక్ లేకుండా ప్రత్యేక ఏర్పాటు చేసామని వెల్లడించారు. వన సంరక్షణ సమితుల కొన్ని ప్రాంతాల్లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఉర్లకులపాడు, ఇందుకూరులో అటవీనర్సరీలు ఉన్నాయని అన్నారు. రాజవొమ్మంగి రేంజ్ పరిధిలో 10 హెక్టార్లలో టేకు వనాలను ఈఏడాది పెంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర, సెక్షన్ ఆఫీసర్లు డి.యస్.యన్.మూర్తి, బాలాజీ, రాము, అర్జునుడు, బీట్ ఆఫీసర్లు ఆనందబాబు, సత్యనారాయణ, ఈశ్వరకుమారి, రామకృష్ణ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపాడడమే తప్ప కాజేయటం చేత కాదు!

### దేవస్థానం భూములపై ధర్మకర్తల మండలి స్పష్టీకరణ

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని ఆస్తులను కాపాడటం, భూములకు రక్షణ కల్పించటమే తప్ప కాజేయటం తమ పార్టీకి చేత కాదని ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు మంగళవారం స్పష్టం చేసారు. దేవస్థానం భూములను కాపాడాలని తెలుగుదేశం ఆందోళన చేయటంతో స్పందించిన ధర్మకర్తల మండలి మంగళవారం పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని భూములు వైకాపా నాయకులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

స్వాహాచేస్తున్నారని ఆందోళనలు చేయటం గమనిస్తే కొత్త రకం డ్రామా మొదలెట్టారని ధ్వజమెత్తారు. దేశం నాయకులపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. దేవస్థానం భూములకు సంబంధించి పూలతోట వివాదం ఈ నాటిది కాదన్నారు. శ్రీకాళహస్తీశ్వరునికి సంబంధించిన సెంటు భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా కాపాడటమే శాసనసభ్యులుమధుసూదనరెడ్డి ధర్మకర్తల మండలి కర్తవ్యమని స్పష్టం చేసారు.

**నందనవనం వివాదం కోర్టులో :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన రామానాధం చెట్టియార్ నందనవనం ట్రస్టు పేరిట సుమారు 4 ఎకరాలు శివయ్యకు దానంగా అందించారని ఇందులో స్వామి నిత్యపూజలకు పుష్పాలు పండించి వాడాలన్నది దాత లక్ష్యంగా ఉందని వివరించారు. అయితే ఈ భూములు తమకు సంబంధించినదని ఆరుగురు కోర్టుకు వెళ్లగా ఐదుమందికి సంబంధించిన అప్పీలును కోర్టు తిరస్కరించినట్లు వివరించారు. మరో అప్పీల్ చిరంజీవులు నాయుడు పెండింగ్‌లో ఉందన్నారు. న్యాయపరంగా దానిని కూడా పరిష్కరించుకుని దేవస్థానం ప్రయత్నిస్తుందన్నారు. ఈ భూమును స్వాధీనం చేసుకొని ఆ భూముల్లో పూలను పండించి ఉపయోగించుకుని ప్రయత్నిస్తున్నామని వివరణ ఇచ్చారు.ఇక్కడ పండించే పూలతో స్వామి అమ్మవార్ల పూలంగి సేవలు చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.అయితే తెలుగుదేశం అసత్య ప్రచారం చేస్తున్నారని ఖండించారు.ఈ భూవివాదం 2012లో మొదలైందని అప్పట్లో అధికారంలో తెలుగుదేశం ఉందని అప్పటిలో ఎంఎల్ఏగా దేశం నాయకుడు గోపాలకృష్ణారెడ్డి ఉన్నారన్నారు.మరి సమస్య ఏర్పడినపుడు ఆయన ఎందుకు పట్టించుకోలేదని? ఎందుకు పరిష్కరించలేదని ధర్మకర్తల మండలి ప్రశ్నించింది.ప్రస్తుత శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో ధర్మకర్తల మండలి దేవుని భూముల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టిందని వివరించారు.కైలాసగిరుల మట్టు సిమెంటు రోడ్డు నిర్మించటమే కాకుండా దేవస్థానం భూములను మట్టి ప్రహరీగోడ నిర్మిస్తూ ఒక్క సెంటు దేవుని మాన్యం కూడా అన్యాక్రాంతం కానివ్వమని స్పష్టం చేసారు.

**పొన్నేరి భూముల పరిరక్షణకు చర్యలు:** తమిళనాడులోని పొన్నేరి భూములకు సంబంధించి తెలుగుదేశం హయాంలో కొందరు రియల్ఎస్టేట్ వ్యాపారులకు దారి ఇచ్చారన్నారు. దాంతో నేడు భూములు కాపాడలేని దుస్థితి చోటు చేసుకుందని ధర్మకర్తల మండలి స్పష్టం చేసింది.రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దారి సదుపాయం కల్పించటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు.తమిళనాడు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ఈ భూముల క్లాసిఫికేషన్ మార్చి స్వాధీనం చేయాలని ప్రయత్నించారని అయితే తాము తమకు తెలిసినంత మేరకు దేవాదాయశాఖ ద్వారా తమిళనాడు భూములకు తమకు సంబంధించినవేనని స్పష్టం చేసామన్నారు.ఈ సమావేశంలో ధర్మకర్తల మండలి చైర్మన్‌తో పాటు సభ్యుడు సాధన మునస్వామి,జయశ్యామ్ ప్రత్యేకాహ్వానితులు పాలమంగళం లీలా,పాలమంగళం రవి,పసల కుమారస్వామి, గోనుగొండ తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైలం దేవస్థానంలో జరిగిన శంకరశతకం ఆవిష్కరణ దృశ్యం

## శివ తత్వం మనోల్లాసం


### 'హాస్యబ్రహ్మ' శంకరనారాయణ శంకరశతకం ఆవిష్కరణ

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**శివతత్వం మనోల్లాసమని, అలౌకికానందామృతమని గుంటూరు హిందు కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎల్లా ప్రగడ మల్లిఖార్జునరావు అన్నారు.హాస్య బ్రహ్మ శంకరనారాయణ విరచిత శంకర శతకాన్ని రాయరమ్య కల్చరల్ అసోషియేషన్ ప్రెసిడెంట్ రమ్య అధ్యక్షతన శ్రీశైలం ధర్మపథం వేదికపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్,లవన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎల్లా ప్రగడ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ శతకంలోని పద్యాలన్ని శివతత్వ సారంతో నిండి ఉన్నాయన్నారు.శ్రీశైల బ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి వారి మహిమను వివరించే రీతిలో శతకంలో పద్యాలు ఉన్నాయన్నారు.ఆవిష్కకర్త లవన్న శంకరనారాయణ గతంలో కుడా ఇదే వేదికపై వినాయక శతకం ఆవిష్కరించడం, ఇప్పుడు శంకర శతకాన్ని కుడా ఆవిష్కరించడం సంతోషదాయమన్నారు. శివలీలామృతంలో విశిష్టత శతకంలోని పద్యాలు వివరించాయన్నారు.సంఘ సేవకురాలు అక్కినేని లక్ష్మి, ఆచార్య ఎన్.సాంబశివరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మోడీ రచించిన 'పరీక్షా యోధులు'

### ఆవిష్కరించిన గవర్నర్ హరిచందన్

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:**శారీరక దారుఢ్యంతో పాటుగా, మానసిక విజ్ఞానాన్ని అందించే దిశలో విద్య ఉండాలని ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ అన్నారు.ఆలోచనాత్మక,గుణాత్మక చదువు విద్యార్ధులకు అవసరమన్నారు.ప్రధాని మోడీ విద్యార్ధులకు స్పూర్తిదాయకంగా ఉండే రచనలు చేసారన్నారు.అవి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధం చేయడంలో మార్గదర్శకంగా ఉంటాయన్నారు.విజయవాడ నగరంలో గవర్నర్ రాజ్ భవన్ లో ప్రధాని మోడీ రచించిన పరీక్షా యోధులు(ఎగ్జామ్స్ వారియర్స్‌కు తెలుగు అనువాదం) పుస్తకాన్ని ఉండాలని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరిచందన్ మాట్లాడుతూ యోగాశనాలతో సమ్మిళితమైన ఈ పుస్తకం సరదాగా సంభాషించినట్లుగా ఉండటం ఒక ప్రత్యేకతన్నారు.పరీక్షల సమయంలోనే కాక,జీవితంలో ఎదుర్కొనే అనేక విషయాలకు అత్యుత్తమ నేస్తం వంటిదన్నారు.బోధన మాదిరిగా కాకుండా వాస్తవికంగా ఆలోచనలు రేకెత్తించేలా విద్యార్ధులకు ఈ పుస్తకం మార్గదర్శిగా నిలుస్తుదనడంలో సందేహం లేదన్నారు.విద్యార్ధులకు వారి తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు అనేక చిట్కాలను అందిస్తూ ఆచారణాత్మకంగా, ఆలోచనా త్మకంగా ప్రధాని మార్గనిర్దేశనం చేసారన్నారు.పరీక్షల పట్ల అతిగా ఆందోళన చెందటం,దానిని జీవన్మరణ సమస్యగా భావించడం అవసరం లేదన్నారు. సమర్థత,జ్ఞాపక శక్తి మనలో ఉండాలంటే కొద్ది పాటు చిట్కాలు చాలు నన్నారు.ఇవన్ని మన మధ్యలో ఉండేవే గతంలో ఉన్నత విద్యావంతులు అను సరించినవే అన్నారు.యోగాశనాల ద్వారా శరీరం బలిష్టం కావడంతో పాటు మనస్సు విరామం చెందుతుందన్నారు.దీని వలన మనస్సుపై వత్తిడి తగ్గుతుం ద





ప్రధాని మోడీ రచించిన 'పరీక్షా యోధులు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, తదితరులు

న్నారు.పరీక్షలు మన సమర్ధతకు నిదర్శనమే ఆలోచనాత్మకంగా, అవగాహనతో చదువు నేర్చుకోవడం ద్వారా వాటిని తెలికగా ఎదుర్కో వచ్చు నన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న 1000మందికి పైగా విద్యార్ధులకు రాజ్‌భవన్ తరపున పరీక్షా యోధులు పుస్తకాలను పంపిణీ చేసారు. విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారు(విద్య), ఎ,సాంబశివరెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, పాఠశాల విద్యా కమిషనర్ సురేష్‌కుమార్, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విదేశాలనుంచి అప్పుగా తెచ్చిన 100లక్షల కోట్లు ఎక్కడికెళ్లాయి?



కుప్పంలో మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

### కేంద్రమాజీ మంత్రి చింతామోహన్

### దేశంలో పెరిగిన ఆర్థిక అసమానతలు

### 75 యేళ్లలో సాధించింది ఇదేనా..?

### రాష్ట్రంలో సిఎం జగన్ సినిమా క్లోజ్

### లోకేష్‌ను సిఎంగా చూడాలని చంద్రబాబుకు ఉబలాటం

**కుప్పం, జనవరి 24 ప్రభాతవార్త :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఇతర దేశాల నుంచి అప్పుగా తెచ్చిన 100లక్షల కోట్ల రూపాయలు ఎక్కడి కెళ్లాయని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ప్రశ్నించారు. మంగళవారం కుప్పం మండలం కంగుంది, బోదగుట్టపల్లిలో భారత్ జోడో యాత్ర నిర్వహించిన అనంతరం ఆయన కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని 75 ఏళ్లలో సాధించిన ప్రగతి ఇదేనా అని ప్రశ్నించారు. పేదవాడు మరింత పేదవాడిగా మారుతున్నాడన్నారు. గతంలో నెహ్రూ, ఇందిరాగాంధీలు సైతం అప్పులు తెచ్చి ప్రాజెక్టులు నిర్మించారని భాజపా ప్రభుత్వం తెచ్చిన అప్పులు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు పౌరసరఫరాల ద్వారా పేదలకు ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని పేదలకు ప్లాస్టిక్ బియ్యంను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. అసలు జిల్లాల్లో కలెక్టర్లు ఏమయ్యారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో సిఎం జగన్ సినిమా క్లోజ్ అయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు 20 సీట్లు మాత్రమే వస్తాయని జోస్యం చెప్పారు.పులివెందుల వైకాపా పాలనలో ఎస్సీ, ఎస్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవరూ సంతోషంగా లేరని ఇది జగన్ మూడున్నర ఏళ్లలో సాధించిన ప్రగతి అని విమర్శించారు. ముఖ్యమంత్రిగా 14 ఏళ్లు పనిచేసిన చంద్రబాబు తన కుమారుడు నారా లోకేష్‌ను సిఎం చేయాలని ఉబలాట పడుతున్నారన్నారు. కుప్పానికి ఆయన చేసింది ఏమని ప్రశ్నించారు. పేదలకు సరైన పక్కా ఇళ్లు కూడా కుప్పంలో లేవని, రోజూ పదివేలమంది నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. తాను తిరుపతిలో టిడ్కో ఇళ్లు తెచ్చానని, సెజ్‌లు తెచ్చానని ఇలా చంద్రబాబు కుప్పంలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణాలకు బిల్లులు చెల్లించడం లేదన్నారు. లబ్దిదారులు వడ్డీకి అప్పులు తెచ్చి అంతో ఇంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి తలదాచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఫైనాన్స్ కార్పోరేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో సర్పంచులు వీధిలైట్లు మార్చే స్థితిలో సైతం లేకుండా కన్నీటిపర్యం తమవుతున్నారన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోయాయని ఎస్సీ, ఎస్టీల పరిస్థితి అగమ్యగోచర ంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఫ్లెక్సీ బ్యానర్లను నిషేధించడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి వంద సీట్లు గెలుచుకోవడం ఖాయమన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబు, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటరమణబాబు, నేతలు మురుగన్, పళని తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి అజాగ్రత్త! తిరుమల లడ్డూకౌంటర్‌లో రూ.2లక్షల నగదు చోరీ



**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో ప్రాధాన్యత ఉన్న తిరుమల లడ్డూకౌంటర్లలో కొత్తగా విధుల్లో చేరిన కార్పొరేషన్ సిబ్బందిలో ఒకరు చిన్నపాటి నిర్లక్ష్యం...అజాగ్రత్త కారణంగా లడ్డూలు విక్రయించగా వచ్చిన నగదు 2లక్షల రూపాయలు చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఈ చోరి జరగడంతో విధుల్లో కునుకుతీసిన సిబ్బందితలకు చుట్టుకుంది. ఇటీవల తిరుమలలో లడ్డూకౌంటర్ల నిర్వహణకు టిటిడి కార్పొరేషన్ క్రింద కొంతమంది సిబ్బందిని నియమించుకుంది. ఈ సిబ్బందిలో పుత్తూరుకు చెందిన ఒకరు సోమవారం సాయంత్రం 3గంటలకు 36వ నంబర్ కౌంటర్‌లో విధుల్లో నిమగ్నమయ్యాడు. నిరంతరాయంగా సోమవారం అర్ధరాత్రి వరకు లడ్డూలు విక్రయించగా వచ్చిన 2లక్షల రూపాయల వరకు నగదును కౌంటర్‌లోని లాకర్‌లో భద్రపరిచాడు, తదనంతరం అక్కడే విశ్రాంతి తీసుకుని నిద్రించాడు. ముందుచూపుతో కౌంటర్ వెనుకవైపు గేట్‌కు తాళంవేయకపోవడంతో అర్ధరాత్రి దాటిన తరువాత కౌంటర్‌లోని నగదును చోరీ చేశాడు. మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు యధావిధిగా విధులు నిర్వహించేందుకు సిద్ధమయ్యాడు. ఆ సమయంలో కౌంటర్ తెరచి వుండటం, నగదు కనిపించకపోవడంతో విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఆ ప్రాంతంలోని సిసిటివి పుటేజీల ఆధారంగా కౌంటర్‌లోంచి నగదును చోరీచేసుకెళ్ళినట్లు కనుగొన్నారు. సిసి టివి పుటేజీల్లో పాతనేరస్తుడు సీతాపతి ఈ చోరీ చేసినట్లు గుర్తించారు. తదుపరి దీనిపై టిటిడి ఏవిఎస్ఓ సురేంద్ర తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టేలా సిబ్బందిని పంపారు. కాగా ఈ చోరీ జరగడంతో తిరుమల ఆలయం, లడ్డూకౌంటర్లు, కాటేజీ ప్రాంతాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇదివరకు టిటిడి చరిత్రలోనే లడ్డూకౌంటర్లలో నగదు చోరీకి గురికాలేదు. తాజా సంఘటనతో టిటిడి ఉద్యోగులు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. కాగా లడ్డూకౌంటర్ల కాంప్లెక్స్‌కు అదనంగా 20మంది సెక్యూరిటీగార్డులను నియమించారు. త్వరలోనే నూతన కార్పొరేషన్ సిబ్బందికి లడ్డూ కౌంటర్ల నిర్వహణ, నగదు నిర్వహణపై శిక్షణ ఇచ్చేందుకు టిటిడి సిద్ధమవుతోంది.

## ప్రభుత్వం మొండి వైఖరి విడనాడకుంటే ఉద్యమం తప్పదు

### క్షేత్ర స్థాయి ఉద్యోగుల బాధలను ప్రభుత్వం గుర్తించాలి

### రాష్ట్ర ఎపిఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు బండి శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉద్యోగులు,పెన్షనర్ల జీవితాలు దుర్భరంగా మారాయని, క్షేత్రస్థాయిలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్న ఉద్యోగులకు శాసనం కల్పించిన హక్కులను అమలు చేయాలని' ఎపిఎన్‌జిఓ సంఘాధ్యక్షుడు బండి శ్రీనివాసులు డిమాండ్ చేసారు.అవ్వాతాతలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటం హర్షణీయమే. కానీ ఉద్యోగులను సంక్షోభంలో తోయవద్దని కోరుతున్నామని ఆయన వివరించారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల దయనీయ స్థితిపై స్పందించారు. రాష్ట్రంలో రెండేళ్ళుగా గడ్డుకాలం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలన్నారు. 1వ తేది జీతం రామచంద్రా!అని మొరబెట్టుకునే పరిస్థితి చోటుచేసుకుందన్నారు. పెన్షనర్ల గడ్డుకాలం సాగుతుందన్నారు. 30రోజుల పాటు కొలువు చేసిన ఉద్యోగులకు 1వ తేది జీతానికి సంబంధించి చట్టం ఉందన్నారు.కానీ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు.ఉద్యోగులకు సంబంధించి జిపిఎఫ్, ఎపిజిలిసిలు తడిసి మోపెడయ్యాయి.

**ఏడాది క్రితం రూ.400కోట్లు బకాయి: నేడు రూ.12వేల కోట్లు:** రాష్ట్ర స్థాయిలో ఉద్యోగులకు ఏడాది క్రితం రూ.400కోట్లు బకాయిలుండగా నేడు నేడు రూ.12వేల కోట్లుకు పెరిగిందన్నారు. గత ఏడాది కలిసినపుడు వెంటనే క్లియర్ చేస్తామన్న ముఖ్యమంత్రి దానిని క్లియర్ చేయలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఏ ఏడాది కా ఏడాది డిఏలు ప్రకటిస్తుంటే సంబరాలు జరుపుకుంటుంటే రాష్ట్ర ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఆరు డిఏలు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలుందన్నారు. ఇంకా రెండు డిఏలు బకాయి ఉందన్నారు.దీనికి సంబందించి ప్రకటించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.ఫిబ్రవరిలో రివైజ్ పిఆర్‌సి ప్రకటించాల్సి ఉందన్నారు.

**సంక్షేమం మంచిదే: సంక్షోభంలో తోయవద్దు:** రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాలకు, నిరుపేదలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం హర్షణీయమే.అయితే వారి సంక్షేమానికి ఉద్యోగుల జీవితాలను సంక్షోభంలో తోయవద్దని బండి శ్రీనివాసులు అన్నారు. సంక్షేమ పథకాలకు తాము వ్యతిరేకం కాదని అయితే వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసే ఉద్యోగుల జీవితాలను బుగ్గిపాల్జేవద్దన్నారు. తాము ముఖ్యమంత్రిని కలిసినపుడు డిఏలకు సంబంధించి సంక్రాంతికి ఉత్తర్వులు జారి చేస్తామన్నారు. సంక్రాంతి పోయినా ఇంకా ప్రభుత్వం స్పందించలేదన్నారు.గ్రామ సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను రెగ్యూలర్‌చేసిన ముఖ్యమంత్రికి అభినందించారు. అయితే



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బండి శ్రీనివాసులు, నాయకులు

భార్యభర్తలు ఒకే చోట పని చేయాలనే జిఓను అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఎపిఎన్‌జిఓ సంగం జిపిఎస్‌కు వ్యతిరేకమని ఓపిఎస్‌ను అమలు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేసారు.ఎన్నికల హామీని అమలు చేయాలని కోరారు. డిఏ బకాయిలను ప్రభుత్వం ఇవ్వకుండానే పన్నులు చెల్లిస్తున్న ఉద్యోగుల దయనియ స్థితిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలన్నారు.

**ఉద్యోగుల సంఘ తీరు శోచనీయం:** రాష్ట్ర ఉద్యోగుల సంఘం గవర్నర్‌ను కలవటాన్ని తాము తప్పు పట్టలేదని వారు గవర్నర్‌ను కాకుంటే ప్రధాని మంత్రిని కలుసుకోవచ్చునన్నారు.అయితే ఎపిఎన్‌జిఓ సంఘ నాయకులను తక్కువ చేసి మాట్లాడటాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు వివరించారు.ఎవరు ఎవరిని కలసిన మళ్ళీ సమస్య పరిష్కరించాల్సిందే రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ కార్యదర్శియే అనే విషయం ఉద్యోగ సంఘ నాయకులకు తెలియదా? అని ప్రశ్నించారు.ఆయనతో పాటు స్థానిక నాయకులు ఏపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు శ్రీకాళహస్తి తాలూకా ఎన్జీవో అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్, తిరుపతి అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి నాగరాజు, మహేష్,సుబ్బారెడ్డి,బాలాజి, వరప్రసాద్,సుభాకర్‌రెడ్డి,రవిశంకర్ తదితరులున్నారు.

## నాలుగు విడతలుగా షాదీతోఫా, కల్యాణమస్తు ఆర్థిక సహాకారం చెల్లింపు

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీ తోఫా పథక ఆర్థిక సాయాన్ని ప్రతి ఏడాది నాలుగు విడుతలగా అందిస్తామని ఏపీ ప్రభుత్వం వెల్లడించింది. ఫిబ్రవరి,మే,ఆగస్టు,నవంబరు నెలల్లో విడుదల చేస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది.వివాహ కానుకగా వివిధ వర్గాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం పెంచుతూ గత ఏడాది సెప్టెంబరులో ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంలనే ఆ ఏడాది అక్టోబరు1వ తేది తరువాత వివాహం చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది.వధూవువరులిద్దరూ తప్పని సరిగా పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధన అమలులోకి తీసుకుని వచ్చింది.దీని వలన చదువు పట్ల యువతలో ఆసక్తి పెరుగుతుందని,జీవితం పట్ల అవగాహన వృద్ధి అవుతుందని ప్రభుత్వం ప్రకటించింది.ప్రభుత్వం కల్యాణమస్తు, షాదీ తోఫాలకు సంబంధించి తాజా ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

## ఐఎఎస్, ఉన్నతస్థాయి అధికారులు బదలీ

**విజయవాడ.జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్, పలుశాఖల ఉన్నతాధికారులను బదలీ చేసారు.ఇందులో భాగంగా ఇప్పటి వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదిని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శిగాను, రైతు భరోసా కేంద్రాల ప్రత్యేక కమిషనర్‌గా బదిలీ చేసారు. సెలవుపై విదేశీపర్యటనకు వెళ్లి వచ్చిన పాఠశాల విద్య పూర్వపు కార్యదర్శి బుడితి రాజశేఖర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ద్వివేది తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రాష్ట్ర అటవీ దళాల అధిపతి (పీసీసీఎఫ్)గా ఉన్న వై.మధుసూదన్‌రెడ్డి ఇప్పటి వరకు ఉన్న వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి అదనపు బాధ్యతలు ఉండవు.



## వేదభాష్యంపై రెండు రోజుల సదస్సు ఆరంభం

**తిరుమల,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో వేదభాష్య విభాగ ఆధ్వర్యంలో యజుర్వేదంలో ఉన్న అగ్న్యాధ్యాన ప్రక్రియను గురించి యజుర్వేద అగ్న్యాధాన ప్రకరణ విచారః అనేఅంశంపై రెండు రోజుల సదస్సు మంగళవారం ఆరంభమైంది. విశ్వవిద్యాలయంలో కులపతి ఆచార్య రాణిసదాశివ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ముఖ్యఅతిధులుగా చెన్నైకి చెందిన ప్రముఖ వేదభాష్యపండితుడు సత్యవాగేశ్వర ఘణపాఠి,టిటిడి ఉన్నత వేదాధ్యయన సంస్థసంచాలకుడు విభీషణశర్మ, కంచికాభాషణ నిమిత్తం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఆచార్యులు కుప్పా విశ్వనాధశాస్త్రి, డాక్టర్ ఫణియాజులు, ప్రవ్వా రామకృష్ణ,రిజిస్ట్రార్ డాక్టర్ రాధేశ్యాం,వేదభాష్య అధ్యాపకుడు శ్రీనాధశర్మ, పిఆర్ఓ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.లోకకల్యాణార్థం విశ్వవిద్యాలయంలో అనేక కార్యక్రమాలు ఆచరిస్తున్నామని, వేదాల్లోశ్రౌతాగ్ని, స్మార్తగ్ని రెండు విధాలుగా ఉందన్నారు.



## లోకేష్‌పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుంది

### టిడిపి యువగళం బ్యానర్ ఆవిష్కరణ

**తిరుపతి,జనవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీ జాతీయకార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర చరిత్ర సృష్టిస్తుందని తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ అభిప్రాయం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర బ్యానర్‌ను మంగళవారం తిరుపతిలో ఆవిష్కరించారు. రాష్ట్రంలోని యువశక్తి 51శాతం లోకేష్ వెంటనడుస్తుందని, 40 ఏళ్ల వయసులో 400రోజులు, 4వేల కిలోమీటర్లు నడుస్తారని తెలిపారు. నిరుద్యోగుల సమస్యలు లోకేష్ తెలుసుకుంటారన్నారు. ఈ కార్యక్రమం మొదలుపెట్టినా ఎన్టీరామారావు, చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు శ్రీవేంకటేశ్వరస్వామి అంటే ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీవారిని ప్రార్థించిన తరువాతే చేపడతారని ఆమె గుర్తుచేశారు. బుధవారం రాత్రికి తిరుమలకు చేరుకుంటున్న లోకేష్ గురువారం ఉదయం వెంకన్నను దర్శించు కుంటారన్నారు. అనంతరం కుప్పంకు వెళతారని తెలిపారు.

## లోకేష్ పాదయాత్రపై ఆంక్షలు జగన్‌రెడ్డి అభద్రతాభావానికి అద్దం పడుతున్నాయి: కింజరాపు అచ్చెన్నాయుడు



**మంగళగిరి, జనవరి 24, ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రపై ప్రభుత్వ ఆంక్షలు జగన్‌రెడ్డి అభద్రతాభావానికి అద్దం పడుతున్నాయి.లోకేష్ పాదయాత్ర ప్రకటన నాటి నుంచే జగన్‌రెడ్డి అండ్‌కోకి ఓటమి భయం పట్టుకుంది.అందుకే జగన్‌రెడ్డి పాలన గాలికొదిలి పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆరోపించారు.పాదయాత్రకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే...ఆంక్షలు విధించడం సరికాదు.సీఎం జగన్‌రెడ్డి పర్యటనకు ముళ్ళకంచెలు పెట్టి మరీ రక్షణ చర్యలు చేపడుతున్న పోలీసులు లోకేష్ పాద యాత్రకు ఆంక్షలు విధించడం ఏంటి? బందోబస్తు కల్పించాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థకు లేదా? జగన్‌రెడ్డి పాదయాత్రకు టిడిపి ప్రభుత్వం పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంది. కానీ నేడు జగన్‌రెడ్డి ప్రభుత్వం లోకేష్ పాద యాత్రకు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది.ప్రతిపక్ష నేతలకు పాద యాత్ర చేసే హక్కు లేదా? నాడు చంద్రబాబు నాయుడు ఇలాగే వ్యవహరిస్తే జగన్‌రెడ్డి పాదయాత్ర చేసేవారా? అధికారంలోనికి వచ్చేవారా? జగన్‌రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా పాదయాత్రను అడ్డుకోలేరు.జగన్‌రెడ్డి పాలనలో దగా పడ్డ ప్రజలంతా లోకేష్ రాకకోసం ఎదురుచూస్తున్నారు.లోకేష్ పాదయాత్రతో వైసీపీ పాలనకు అంతిమ యాత్ర మొదలైనట్లే వచ్చే ఎన్నికల్లో టిడిపికి 1983నాటి ప్రభంజనం ఖాయం అన్నారు.



సిఎస్ జవహర్‌రెడ్డితో సమావేశమైన రెగ్యులేటరీ బోర్డు ప్రతినిధులు

## సిఎస్‌తో భేటీ అయిన పెట్రోలియమ్, గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ప్రతినిధులు

**సచివాలయం, జనవరి24, ప్రభాతవార్త:** పెట్రోలియమ్ నేచురల్ గ్యాస్ బోర్డు సభ్యులు ఏకే తివారి, ఏకే పాండతో కూడిన బృందం మంగళవారం ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిటీ గ్యాస్ సరఫరా పైపు లైన్ విస్తరణ సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇరు వర్గాలు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీజీడీ పైప్ లైన్ విస్తరణకు సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనితీరుకు సంబంధించి ప్రభుత్వం మంచి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. సీజీడీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు సీఈఓ శ్యామ్‌మోహన్ సీఎస్ జీఐబీలీ సంయుక్త సలహాదారు పవన్, డిప్యూటీ అడ్వైజర్ ఆర్‌కే సాహా తదితరులు పాల్గొన్నారు.

వార్త

మంచి మాటయే గొప్ప అలంకారం.
ఆభరణాలన్నీ నశిస్తాయి కానీ వాక్కు
అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.
-భర్తృహారి

# పెచ్చుమీరిన తుపాకీ సంస్కృతి!

అగ్రరాజ్యంలో కాల్పుల కలకలం ఇటీవలి కాలంలో భారీఎత్తున కొనసాగుతున్నాయి. వర్ణ వివక్షా అంటే అర్థంకాని పరిస్థితి. హఠాత్తుగా రావడం కాల్పులు జరిపి చకచకా వెళ్లిపోవడం లేదనుకుంటే కాల్పులు జరిపి తమకు తాము కాల్చేసుకోవడం ఇలాంటి సంఘటనలు ఎక్కువయ్యాయి. అన్నిరంగాల్లోను అభివృద్ధిలో అగ్రస్థానంలో కొనసాగుతున్న దేశంలో ఈ తుపాకీ సంస్కృతి మరింతగా పెచ్చుమీరింది. మైనర్ యువకుల చేతుల్లోను, వారి స్కూల్ బ్యాగ్‌ల్లోను తుపాకులుంటున్నాయంటే అమెరికాలో ఈ సంస్కృతి ఎంతమేరకు పెరిగిపోయిందో అవగతం అవుతోంది. గడచిన మూడురోజులుగా అగ్రరాజ్యంలో జరుగుతున్న కాల్పుల ఉదంతాలను పరిశీలిస్తుంటే పరిస్థితి చేయిదాటిపోతున్నట్లుగా ఉంది. గంటల వ్యవధిలోనే నాలుగు వేరువేరు ప్రాంతాల్లో ఆగంతకులు జరిపిన కాల్పుల్లో 20మందికిపైగా బలయిపోయారు. రెండురోజుల్లోనే అతిపెద్ద రాష్ట్రం కాలిఫోర్నియాలోని లాస్‌ఏంజెల్స్ కౌంటీ ప్రాంతంలోని మాంటెరీ పార్క్‌లో చైనీయులు చంద్రమాన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నారు. తమ దేశ నూతన సంవత్సరవేడుకలను కోలాహలంగా జరుపుకుంటూ సంబరాల్లో మునిగితేలుతున్నసమయాన్ని సాకుగా చేసుకుని ఒక వ్యక్తి ప్రవేశించాడు. వెంట తెచ్చుకున్న తుపాకీతో చెలరేగిపోయాడు. వారందరిపైనా తూటాల వర్షం కురిపించాడు. ఈ సంఘటనలో 11మంది చనిపోయారు. విచిత్రం ఏమిటంటే ఈ కాల్పులకు తెగబడిన దుండగుడు కూడా తనకుతాను పేల్చేసుకుని చనిపోవడం గమనార్హం. ఈ సంఘటన జరిగిన మరో రెండురోజులకే ఉత్తరకాలిఫోర్నియాలోని హాఫ్‌మూన్‌బే ప్రాంతంలో మరో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. అక్కడ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న వ్యవసాయ క్షేత్రాల్లో రెండుచోట్ల ఈ కాల్పులు జరిగాయి. మొత్తం ఏడుగురు ప్రాణాలను బలితీసుకున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నాఈ ఘటనకు పాల్పడటానికి గల కారణాలను మాత్రం ఇప్పటికీ దుండగుడు వెల్లడించలేదు. కాలిఫోర్నియా గవర్నర్ గెలివన్ న్యూసమ్ మాట్లాడుతూ ఈఘటనల విషాదం వెంట మరో విషాదంగా మారుతున్నాయని ఆందోళన ఆవేదన వ్యక్తంచేసారు. అదేసమయంలో అగ్రరాజ్యం ఐయోవా నగరంలో మరో కాల్పుల ఘటన జరిగింది. డెస్ మెయి నెస్‌ప్రాంతంలో ఒక విద్యాసంస్థమెంటార్‌షిప్ కార్యక్రమం జరుగుతుండగా దుండగుడు హఠాత్తుగా అక్కడికిప్రవేశించి తనవెంట ఉన్న తుపాకీతో గుళ్లవర్షం కురిపించాడు. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులిద్దరూ 18ఏళ్లకు మించనివారే. చదువుకుని జీవితంలో స్థిరపడాల్సిన వయసు రాకముందే అకాల మృత్యువుకు బలైపోయారు. ఇక చికాగోలో ఏకంగా మన తెలుగు విద్యార్థులపైనే నల్లజాతీయులు తమ ఆక్రోశం వెళ్లగక్కారు. ఈకాల్పుల్లో హైదరాబాద్‌కు చెందిన యువకుడే చనిపోవడం మరింత విషాదాన్ని నింపింది. ముగ్గురు విద్యార్థులు షాపింగ్‌మాల్‌కు వెళుతుండగా కొందరు నల్లజాతీయులు వారిని వెంబడించి మరీ కాల్పులు జరిపారు. ఒక విద్యార్థి ప్రాణాలు కోల్పోతే మరొకరిపరిస్థితి విషమించింది. ఇలా ఈనెలలోనే ఎక్కువగా అమెరికాలో కాల్పులకు తెగబడిన సంఘటనలు వెల్లువెత్తాయి. తుపాకీ సంస్కృతిని కట్టడిచేసేందుకు అక్కడిప్రభుత్వం కఠిన నిబంధనలతో చట్టాలు తెచ్చేందుకుప్రయత్నిస్తున్న తరుణంలో ఈసంఘటనలు జరుగుతున్నాయి. కొత్త ఏడాది మొదటినెలలోనే మొత్తం 36చోట్ల కాల్పులఘటనలు జరిగాయంటే పరిస్థితి ఎంత అధ్వాన్నంగాఉందో తెలుస్తోంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న ఈసంఘటనలపై బైడెన్‌సర్కారు దృష్టిపెట్టకపోతే మరింతగా దుండగులు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. కాల్పుల సంఘటనలు అమెరికాలో కొత్తేమీకాదు. గత ఏడాది అగ్రరాజ్యంలో 647సంఘటనలు నమోదయ్యాయి. ఒక్కో నిందితుడి చేతిలో కనీసం నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడటం లేదా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. 2022లో అయితే మొత్తం 44 వేలమంది తుపాకీ గాయాలతోనే ప్రాణాలు కోల్పోయారు. సగానికిపైగా తుపాకులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. నిందితుల మానసిక పరిస్థితి కారణంగా కొంత, మతఛాందసవాదంతో కొంత, విదేశీయులు వచ్చి తమ ఉపాధిని కొల్లగొడుతున్నారన్న అక్కసుతో మరికొంత ఈసంఘటనలు జరుగుతున్నాయి. మరీ ఎక్కువగాచూస్తే శ్వేతజాతీయులు, నల్లజాతీయులు అన్న వర్ణవివక్షకూడా ఎక్కువే. అమెరికాలో నల్లజాతీయులపై కొనసాగిన దురహంకారం అంతా ఇంతాకాదు. వీటికితోడు వారుచేసే చేష్టలు కూడా ఒక్కోసమయంలో ప్రశ్నార్థకం కావడం ఈ కాల్పుల సంస్కృతికి దారితీస్తున్నాయి. ఎక్కువగా కుటుంబ కలహాలతో విరక్తిచెంది, మానసిక ప్రకోపంతోనే ఎక్కువ మంది ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. అయితే చైనీయులపై జరిపిన కాల్పుల సంఘటనను పరికిస్తే చైనా పట్ల ద్వేషభావంతో దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడా? అన్న సందేహాలు వ్యక్తంఅవుతున్నాయి. విచారణ జరిపేందుకు వీలుకూడా లేకుండా ఆగంతకుడు తనకుతానుగా కాల్చేసుకున్నాడు. ఇలాంటి సంఘటనలే ఇపుడు వలసవాదులు అత్యధికంగా నివసించే అగ్రరాజ్యంతో పాలకులపై ద్వేషం ఏవ్యభావాన్ని పెంచుతున్నాయి. రిపబ్లికన్ల అధినేతగా ట్రంప్ పాలనలోనే నల్లజాతీయులు దేశవ్యాప్తంగా తీవ్రనిరసనలు వ్యక్తంచేయడం ఒకవిధంగా డొనాల్డ్ ట్రంప్ ఓటమికి కారణం అయింది. ఇపుడు వర్ణవివక్షకు తావులేకుండా తన కేబినెట్‌లో అందరికి సమాన స్థానం కల్పించిన డెమొక్రాట్ అధినేతబైడెన్ ఈతుపాకులసంస్కృతిని కట్టడిచేయకపోతే ప్రపంచదేశాల్లో అగ్రరాజ్యం ప్రతిష్ట మరింత దెబ్బతింటుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### కేసులు ఎందుకు పెరుగుతున్నాయి?

కోర్టుకేసులు పెరిగిపోతున్నాయని గ్రామ, వార్డు సచివాలయం డైరెక్టర్ వివిధ జిల్లాల కలెక్టర్లకు, శాఖాధిపతులకు అప్రమత్తంగా ఉండాలని, నెలవారీ కేసుల నివేదికలు తయారు చేయమని ఆదేశాలు ఇచ్చారు. అయితే అసలుగతంలో ఎన్నడూలేని విధంగా ఇలాకేసులు,కోర్టుధిక్కరణలు ఎందుకు పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కోర్టు కేసులకే పరిమితమైతే ఇకపాలన ఎలాసాగుతుంది. పాలకుల వివాదాస్పద నిర్ణయాలు, చట్ట విరుద్ధ జి.ఓ.లు బకాయిల చెల్లింపులో ఉదాసీనత వల్లే ఈ దురదృష్టకర పరిస్థితి వచ్చింది. ఈ కోర్టు కేసుల ఖర్చే తడిసి మోపెడు అయ్యేలా ఉంది? ఐ.ఎ.ఎస్ క్యాడర్ ఉన్నతాధికారులు ఈదుస్థితికి బాధ్యత వహించాలి. పనికిమాలిన సలహాదారులచట్టవిరుద్ధ మౌఖికఆదేశాలను పాటిస్తేఇలాంటి దుష్పరిణామాలేవస్తాయి. ఇది బాధ్యతారాహిత్య పాలనకు పరాకాష్ట.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### భాషా పండితులకు న్యాయం చేయండి

త్వరలోరానున్న పదోన్నతుల షెడ్యూల్లో పండితులకు న్యాయంచేసి, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి. వెంటనే స్కూల్ అసిస్టెంట్ హోదాకల్పించాలి. ఉన్నత పాఠశాలల్లో చేస్తున్న వెట్టిచాకిరి నిలువరించాలి. దశాబ్దాల పోరాటానికి చరమగీతం పాడాలి. అధికారులుచిత్తశుద్ధితో న్యాయం చేయాలి. మాతృభాషబోధకుల నిరాశనిస్పృహలను తొలగించాలి.

-యాడవరం చంద్రకాంత్ గౌడ్, సిద్ధిపేట

### కాటారంని డివిజన్ కేంద్రంగా ప్రకటించాలి

జయశంకర్, భూపాలపల్లిజిల్లాలో కాటారం మండలాన్ని డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం తక్షణమేప్రకటించాలి. గతంలో కాటారం కరీంనగర్‌జిల్లాలో,మంథని డివిజన్‌లోఉండేది. కొత్త జిల్లాల ఏర్పాటువల్ల కాటారం జయశంకర్‌భూపాలపల్లి జిల్లాకిరావడం జరిగింది. కాటారం ప్రస్తుతం వ్యాపార, వాణిజ్య, విద్యా కేంద్రంగా పేరుగాంచినది. చుట్టుపక్కల మండలాలు అయిన మహాముత్తారం, మల్లహర్, పలిమెల, మహదేవ్‌పూర్‌తో పాటు దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన, త్రివేని సంగమం అయిన కాళేశ్వరం కూడా ఈప్రాంతంలోనే ఉన్నది. నిత్యం కాటారంగుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల, చెన్నూర్‌తోపాటు మహారాష్ట్రలోని గడ్చిరోలి, సిరోంచ నాగ్పూర్ తదితర ప్రాంతాలు, ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లడానికి ఇక్కడి నుండేవెళ్లుతారు. ఇక్కడ అన్నిప్రభుత్వ కార్యాలయాలున్నాయి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గాయాలు మానలేదు!

ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు జగన్‌కు అండగా ఉండాలని ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిసెలవిచ్చారు. అయితే ప్రభుత్వ వైద్యులు డా.సుధాకర్ నుంచి ఈ రోజువరకు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ఎంతో మంది వివక్షకు గురవుతున్నారు. వేధింపులు భరించలేకపోతున్నారు. పాలకపార్టీ నేతల ఒత్తిళ్లకు ఆత్మహత్యలు కూడా చేసుకున్న ఉదంతాలు ఉన్నాయి. అలాగే మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులతోపాటు వారుకూడా వేతనాలు సరైన సమయానికి రాక, బకాయిల చెల్లింపు జరగక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంవలన ఎక్కువగా నష్టపోతున్నది. ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలే. వారికి ఉద్దేశించిన అనేక సంక్షేమ పథకాలు అటకెక్కించారు. మరి ఇంకా జగన్‌కు అండగా ఎందుకు ఉండాలో ప్రతి ఒక్క దళితుడు సమీక్షించుకోవాలి.

-జి.భారతీదేవి, కృష్ణాజిల్లా

### విద్యుత్ కోతలతో రైతులు విలవిల!

నిరాటంకంగా వ్యవసాయానికి విద్యుత్ అంటూ ముఖ్యమంత్రి చెబుతున్నది వాస్తవం కాదు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంతోసహా రాష్ట్రంలో తొమ్మిది గంటలు నిరాటంకంగా ఇవ్వవలసిన విద్యుత్ కనీసం ఆరు గంటలు కూడా ఇవ్వడం లేదు. తగినంత నీరు అందక పైరులు ఎండిపోతున్నాయి. పాలకులు అసత్య ప్రకటనలు మాని రైతులకు రోజుకు తొమ్మిది గంటలు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయాలి. లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

ఈమధ్య పసిపిల్లల నుంచి టీనేజర్ల వరకు చాలా మంది ద్విచక్రమోటారు వాహనాలు,కార్లు నడుపుతూ దర్శనమిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించడం శోచనీయం. డ్రైవింగ్ లైసెన్సులకు నిర్దిష్ట నిబంధనలున్నా వాటన్నింటిని తుంగలో తొక్కి వాహనాలు నడుపుతుంటె చూస్తున్న మనకే భయమేస్తోంది. కొందరు హోదా కోసం, ఇంకొందరు సరదా కోసం ఈ సాహసాలకు ఒడిగడుతున్నారు. మోపెడ్లు, బైకులు, స్కూటీలే కాకుండా కార్లను కూడా చిన్న పిల్లలు దర్జాగా నడిపేస్తున్నారు. నగరాలు, పట్టణాలలో మాత్రమే కాకుండా గ్రామాల్లో కూడా ఈ సంస్కృతి నానాటికీ పెరుగుతోంది. చిన్న పిల్లల చేత డ్రైవింగ్ చేయించడం వల్ల వారేగాక, రోడు మీద నడిచేవారు కూడా ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. ఇది ఆయా పిల్లల తల్లిదండ్రులకు చెలగాటం కావచ్చు.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# త్రిపుర ఓటర్ల తీర్పు లెఫ్టా, రైటా?

**పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళావంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖా ముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవ త్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి.**



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

దేశంలో తొమ్మిది రాష్ట్రాల్లో ఈ యేడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ముందు జరిగే ఈ రాష్ట్రాల ఎన్నికలు ఎంతో కీలకమైనవి. రెండుసార్లు వరుసగా అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వానికి సెమీఫైనల్సే అని చెప్పవచ్చు. అందుకే బిజెపికి ఈ ఎన్నికలు పెను సవాలు విసురుతున్నాయి. తొలుతగా ఫిబ్రవరిలో ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్‌లో ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ 2014లో ఢిల్లీ పీఠం ఎక్కాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయడంలో సఫలమయింది. త్రిపుర ఎన్నికలు జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లతోపాటు సిపిఐ(ఎం)కు అగ్నిపరీక్ష లాంటివి. 2018 వరకు సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీల మధ్యే పోటీ ఉండే త్రిపురలో బిజెపి అనూహ్యంగా అందలమెక్కింది. కేంద్రంలో మోడీప్రభుత్వం అధికారం చేపట్టాక ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని భావించిన బిజెపి క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంఘాల సహాయసహకారాలతో చురుకైన పాత్ర పోషించింది. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 1.5శాతం ఓట్లే సాధించిన బిజెపి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 44.4 ఓట్ల శాతంతో 36 సీట్లు సాధించి 25సంవత్సరాలు నిరాటంకంగా పాలిస్తున్నమాణిక్ సర్కార్ నేతృత్వంలోని సిపిఐ(ఎం) ప్రభుత్వం కోటలను బద్దలు కొట్టింది. రాష్ట్రచరిత్రలో 35సంవత్సరాలు అధికారంలో ఉన్న సిపిఐ(ఎం) 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 51.7 శాతం ఓట్లతో 49 సీట్లు సాధించగా, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 33సీట్లు కోల్పోయి 16 స్థానాలకే పరిమితం అయింది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ 43.6 శాతం ఓట్లు పొందింది. రాష్ట్రంలో బిజెపిఉనికి ప్రారంభమయ్యాక తీవ్రంగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీయే. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో 36.5 శాతం ఓట్లతో పది స్థానాలు సాధించిన కాంగ్రెస్ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 7.4 శాతం ఓట్లు మాత్రమే పొంది ఒక్క సీటు కూడా సాధించలేదు. 2015 తర్వాత రాష్ట్రంలో బిజెపి ప్రభావం ప్రారంభంతో అధికార సిపిఐ(ఎం)కు ప్రత్యామ్నాయం బిజెపియే అనే వాతావరణం ఏర్పడింది. 2018 ఎన్నికల ముందు కాంగ్రెస్ నుండి బిజెపిలోకి పెద్దఎత్తున వలసలు జరిగాయి. నిరాటంకంగా పాలిస్తున్న మాణిక్ సర్కార్‌పై ఉండే ప్రభుత్వ వ్యతిరేక ఓటును బిజెపి అందిపుచ్చుకొని అధికారం చేపట్టింది. వామపక్షాలతో సైద్ధాంతిక వైరుధ్యం ఉన్న బిజెపి సిపిఐ(ఎం) పార్టీలు ముఖాముఖి తలపడ్డ రాష్ట్రం త్రిపురయే. దేశవ్యాప్తంగా వామపక్షాలకు పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర, రాష్ట్రాలలో బలముంది. పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం బిజెపితో తృణమూల్ పార్టీ తలపడుతుండగా, కేరళలో బిజెపి బలం నామమాత్రమే. మూడవ రాష్ట్రమైన త్రిపురలో మాత్రం ఈ రెండుపార్టీల మధ్య ముఖాముఖి పోరు ఉండడంతో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొని ఉంది. దేశవ్యాప్తంగా ఎదుగుతున్న బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యంగా ముందుకెళ్తున్న వామపక్షాలు సొంత బలమున్న త్రిపుర నుండి బిజెపి పతనాన్ని శాసిస్తామనే విశ్వాసంతో అడుగులేస్తున్నాయి. బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో 2018లో బిజెపి అధికారం చేపట్టాక బిజెపి, సిపిఐ(ఎం) పార్టీల మధ్యరాష్ట్రంలో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగాయి. బెంగాలీలు అధికంగా ఉండే ఈరాష్ట్రంలో 2020 తర్వాత పశ్చిమ బెంగాల్‌లో పాలకపక్షమైన తృణమూల్ కాంగ్రెస్ ప్రభావం కూడా అధికంగానే ఉంది. సంస్థాగతంగా బలపడేందుకు బిజెపి 2021లో జరిగిన స్థానిక ఎన్నికలను సద్వినియోగించుకొని భారీ విజయాన్ని సాధించింది. స్థానిక ఎన్నికల్లో బిజెపి 59 శాతం ఓట్లను సిపిఐ(ఎం) 18 శాతంఓట్లు సాధించగా తృణమూల్ కాంగ్రెస్ 16 శాతం ఓట్లు సాధించి ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న సంకేతాలను



ఇచ్చింది. బిప్లబ్ కుమార్ దేబ్ ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించడంతోపాటు ఆయన తరుచు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఆయన పదవికి ఎసరు తెచ్చాయి. నాలుగు సంవత్సరాలు పాలించిన బిప్లబ్ కుమార్ దేబ్ నేతృత్వంలో జరుగుతున్న నష్టాన్ని నివారించడానికి బిజెపి అధిష్టానం చర్యలకు ఉపక్రమించింది. ఆర్‌ఎస్‌ఎస్ బీజాలున్న బిప్లబ్ కుమార్ దేబ్ స్థానంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన మాణిక్ సాహానుపార్టీ 2022 మే నెలలో ముఖ్యమంత్రిగా చేసింది. సంవత్సరంలోపు ఎన్నికలున్న సమయంలో ముఖ్యమంత్రి మార్పు బిజెపికి ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తుందో చూడాలి. 2013 ఎన్నికల ప్రచారంలో ఏడవ పే కమిషన్ ఏర్పాటు, ఉద్యోగాల కల్పన, ఉచిత స్మార్ట్‌ఫోన్ల పంపిణీ, మహిళలకు డిగ్రీవరకు ఉచిత విద్యవంటి హామీలను ఇచ్చిన బిజెపి ప్రభుత్వం వాటిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోవడం ఆ పార్టీకి నష్టం చేకూర్చవచ్చు. కాంగ్రెస్ నుండి భారీగా వలసలు వచ్చిన నేతలకు బిజెపి సైద్ధాంతికతో వైరుధ్యాలు, పార్టీలో అంతర్గత అసమ్మతి పెద్దఎత్తున ఉండడం బిజెపికి ప్రతికూలతలు. ఈ ఐదేళ్లలో బిజెపి సంస్థాగతంగా పటిష్టమవడం ఆ పార్టీకి ప్రత్యేకమైన బలం. క్షేత్రస్థాయిలో ఆర్‌ఎస్‌ఎస్ బలపడడం బిజెపికి అదనపు బలం. ఇక ప్రతిపక్ష పార్టీల స్థితిగతులను పరిశీలిస్తే ప్రజాబలం గల మాణిక్ సర్కార్ నాయకత్వం సిపిఐ (ఎం)పార్టీకి ప్రత్యేక బలం. సెక్యులర్ సిద్ధాంతానికి కట్టుబడడం,సంస్థాగతంగా బలంగా ఉండడం సిపిఐ(ఎం)కు అదనపుబలం. గతంలో మాణిక్ సర్కార్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఆ పార్టీకి తోడ్పడుతాయి. పాతికేళ్ల సిపిఐ(ఎం) పాలనలో రాష్ట్రం మౌలిక సదుపాయాల కల్పనలో పేదరిక నిర్మూలనలో వెనుకబడిపోయిందనే విమర్శ ఉంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021స్థానిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) వరుసగా పరాజయాల ప్రభావం పార్టీ కేడర్‌పై పడింది. బెంగాలీయుల బలంతో రాష్ట్రంలో రాజకీయ ప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్‌తో సిపిఐ(ఎం)కు నష్టం చేకూరే అవకాశాలున్నాయి. జాతీయ పార్టీ కాంగ్రెస్ ప్రస్తుతం సంస్థాగతంగా బలహీనపడింది. పెద్దనాయకుల మొదలుకొని కిందిస్థాయి కార్యకర్తలు పార్టీని వీడడంతో అభ్యర్థులను కూడా వెతుక్కోవాల్సిన పరిస్థితిలో ఆపార్టీ ఉంది. ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతల వలసలు, ఓటు బ్యాంకు మొత్తం వైఎస్‌ఆర్‌సిపికి బదలీ కావడంతో కాంగ్రెస్ ఏపిలో నష్టపోయిన పరిస్థితే ఇప్పుడు త్రిపురలో కూడా నెలకొంది. రాష్ట్రంలోని మైనార్టీఓట్లపైనే కాంగ్రెస్ పెద్దఎత్తున ఆశలు పెట్టుకుంది. నూతనంగా రంగప్రవేశం చేసిన తృణమూల్ కాంగ్రెస్ రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకెళ్తుంది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ ఆధ్వర్యంలో పార్టీ పలు కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతోంది. ఇటీవల రాష్ట్రంలో బిజెపికి తృణమూల్ కాంగ్రెస్‌కు మధ్య జరిగిన పలు హింసాత్మక ఘటనలతో తృణమూల్ కాంగ్రెస్ నిత్యం వార్తల్లో ఉంటుంది. సిపిఐ(ఎం), కాంగ్రెస్ పార్టీలు ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో బిజెపి ఓటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేకత ఓట్లు చీలకుండా ఉండాలని పొత్తుకు సిపిఐ(ఎం) చొరవ తీసుకుంటుంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవాలని దాదాపు నిర్ణయించిన సిపిఐ(ఎం)గ్రేటర్ త్రిపాలాండ్ డిమాండ్ చేస్తున్న 'తిప్రామోతా'తో కూడా జట్టుకట్టాలని భావిస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ తిప్రామోతాతో పొత్తుకు అయిష్టంగా ఉంది. బిజెపి ఓటమే లక్ష్యంగా సిపిఐ(ఎం) తిప్రామోతాతో పొత్తుకు సిద్ధమవుతోంది. గిరిజనప్రాంతాలతో కూడిన ప్రత్యేక రాష్ట్రడిమాండ్ చేస్తున్న తిప్రామోతా తమ డిమాండ్‌కు ఆమోదం తెలుపుతూ రాతపూర్వకంగా హామీ ఇచ్చే పార్టీతోనే పొత్తుపెట్టుకుంటామని బహిరంగంగా ప్రకటించింది. త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాలతోనే కాకుండా అసాం, మిజోరం రాష్ట్రాలతోపాటు బంగ్లాదేశ్ సరిహద్దులో నివసించే గిరిజనుల ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక గిరిజన రాష్ట్రం ఏర్పాటుచేయాలని వీరి డిమాండ్. పొత్తుల సమీకరణాలతో బిజెపిని అడ్డుకోవచ్చని సిపిఐ(ఎం) భావిస్తుండగా, సిపిఐ(ఎం) కాంగ్రెస్ కూటమి ప్రత్యేక గిరిజన రాష్ట్రంకోరుతున్న తిప్రామోతాతో పొత్తు పెట్టుకుంటే గిరిజనేతర ప్రాంతాల్లో తమకు లాభంచేకూరుతుందని బిజెపి అంచనా వేస్తోంది. కేరళావంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో ముఖా ముఖి తలపడుతున్న సిపిఐ(ఎం) త్రిపురలో పొత్తుపెట్టుకోవడాన్ని రాజకీయ అవకాశవాదంగా ప్రజల ముందుకు బిజెపి తీసుకెళ్తుంది. మరోవైపు తృణమూల్ పార్టీ విడిగాపోటీ చేస్తుండడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే జరగనున్న త్రిపుర ఎన్నికల తీర్పు దేశ రాజకీయాల్లో ప్రధానంగా బిజెపి వ్యతిరేక పొత్తుల సమీకరణాలకు నాంది పలికే అవకాశాలున్నాయి. ●

# నిర్వీర్యమవుతున్న విద్యావ్యవస్థ!


**జి.అశోక్‌కుమార్**

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! అంటే అది ఎవరి కోసం!భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా సమస్య ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వతంత్ర్యం సిద్ధించింది ఎవరికీప్రజలకు లేకా పాలకులకా! దేశం మొత్తం అధమంలో 40.5శాతం కేవలం ఒక శాతం వ్యాపారం చేసే వారి దగ్గరే ఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. అయితే స్వతంత్ర్యం సిద్ధించిన సమయంలో ఒక్క మహా మనిషి ఏమడంటే స్వతంత్రం రూపంలో అధికారం తెల్ల దొరలచేతుల నుండి నల్లదొరల చేతుల్లోకి మారుతుంది. అంతే కానీ పెద్దమార్పు సంభవించేదేమీలేదు. ఈ మాటలు ఇప్పటి పరిస్థితులకు సరిపోతాయి. ఇదంతా పక్కన పెడితే స్వతంత్ర్యనంతరం నుండి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశ స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైన మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడడం చాలాకష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం విద్యఅనేది ప్రతిపౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందువల్ల భారతదేశంలో నాణ్యమైన విద్య సామాన్యప్రజలకు అందుబాటులో లేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడూ విజ్ఞానవంతులనుచేయ్యదు. చేస్తున్నట్టు నటిస్తుంది అంతే. నిజంగా వారు జ్ఞానవంతులు. అయితే వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు. దానివల్ల ప్రభుత్వం మనుగడ కష్టమవుతుంది. అందువల్ల ప్రభుత్వాలు అలా చేయవు. ప్రజాస్వామ్యం అనేది భారతదేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువకాలం కొనసాగదు అనిపిస్తుంది. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజలదే పైచేయి ఉండాలి. కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికిపూర్తిగా విరుద్ధంగాఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానంకరవై అజ్ఞానంతో ఒకపార్టీపైన ఒక నాయకుడుపైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్లు ఏదిచేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్‌వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒకచట్టం ప్రవేశపెట్టిన ఒక పథకం తెచ్చినా, చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువకాలం కొనసాగదని ఆనాడే బి.ఆర్ అంబేద్కర్ బిసిసికి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలావుంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులను ఒక అసమర్థుడిని నిలబెట్టిన ప్రజలుపార్టీ గుర్తునుచూసి మాత్రమే ఓటువేస్తారుకానీ సమర్థవంతుడు కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారుమాత్రమే సరైన అభ్యర్థి అని ఓటు వేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తికాదు. అలాంటప్పుడు అతను పార్టీచెప్పిన పనులు మాత్రమే చేస్తాడు ప్రజలు చెప్పినవికావు. అలా ఈవిధంగా అసమర్థ రాజకీయ నేతలు దేశాన్ని ఏలుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభ్యర్థి కన్నాపార్టీ ముఖ్యం. ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిరక్షణకే ఓటు!

**మిద్దె సురేష్**

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ముఖ్యమైనది. 18 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుష తారతమ్య బేధం లేకుండా వయోజనులైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది భారత రాజ్యాంగం. బ్రిటిష్ పరిపాలన కాలంలో తొలి విడతగా 1884లో స్థానిక సంస్థలకు, 1892లో ప్రాంతీయ మండలితోపాటు 1937లో ఎన్నికలను నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో కొంతమంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేసిన వారిలో విద్యావంతులు, పన్ను చెల్లింపుదారులు, సంపన్నులు మాత్రమే ఉండేవారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 326 ప్రకారం దేశంలో 18ఏళ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు కల్పించడం జరిగింది. 1950 జనవరి 25న కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011 జనవరి 25నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రతియేడాది జరుపుకుంటారు. ఓటుహక్కుపై ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విద్యార్థులకు అవగాహనకై ఎన్నికల కమిషన్ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇస్తుంది. కానీ ఓటు హక్కు నమోదుకు, ఓటు వినియోగించుకోవడానికి తక్కువ ఆసక్తిని చూపిస్తున్నారని పలు నివేదికలు తెలుపుతున్నాయి. గతంలో ఓటరు అర్హత వయసు 21 ఏళ్లుకాగా దానిని 1988లో 18ఏళ్లకు తగ్గించారు. 1998 నాటి అరవై-మొదటి సవరణ బిల్లు భారతదేశంలో ఓటరు అర్హత వయస్సును తగ్గించింది. స్వతంత్ర భారతదేశంలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజ్యాంగం ఏర్పాటు చేసిన సంస్థ,భారత ఎన్నికల సంఘం. ఈ కమిషన్ సుప్రీంకోర్టు వల్లనే, రాజ్యాంగం ఏర్పరచిన స్వతంత్ర వ్యవస్థ. ప్రభుత్వ నియంత్రణకు లోబడి ఉండదు. భారత ఎన్నికల సంఘం ఓటరు నమోదుకు చాలాసందర్భాలలో అవకాశం ఇస్తుంది. అప్పుడు ఓటరు నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఇది కమిషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా 25 జనవరి 2011న ప్రారంభమై ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం. ఈ మేరకు న్యాయ మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని అప్పటి సమాచార, ప్రసార శాఖమంత్రి




నేడు జాతీయ ఓటరు దినోత్సవం

అంబికా సోనీ విలేకరులతో తెలిపారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వసంస్థలు ర్యాలీలు నిర్వహిస్తాయి. మన దేశంలో ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18ఏళ్లు దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించేందుకు యేటా జనవరి 25న జరుపుకుంటున్నదే జాతీయ ఓటర్ల దినోత్సవం. ఈ రోజున ఓటు ఎందుకు ఉపయోగించుకోవాలి? దాని గొప్పదనం ఏమిటి? ఓటు వేయకపోతే ఏం జరుగుతుంది? అనే అంశాలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యాసంస్థలు. ఐదేళ్లకు ఒకసారి పాలకులను ప్రజలే స్వయంగా ఎన్నుకుంటారు. అందుకే దేశంలో ఓటరుకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. తన ఓటు హక్కుతో నచ్చినవారిని అందలం ఎక్కించగలరు. నచ్చకపోతే పదవిలో నుంచి దింపేయగలరు. ఎంతో విలువైన ఈ ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటింది. ప్రపంచంలో పేరుగడించిన వారు కూడా ప్రజావ్యతిరేక విధానాలు ప్రవేశపెడితే ఓటుతో ప్రభుత్వాలను పడగొట్టిన సందర్భాలు ఉన్నాయి. ప్రముఖులు నేనే గొప్ప నాకు ఎవ్వరూ పోటీ లేరని ప్రగల్భాలు పలికిన నేతలు ప్రజావ్యతిరేక ఓటుతో ఓటమి పాలైన ఘటనలు చూశాం. ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రధానమైనది. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు అనే వజ్రాయుధాన్ని మనకు భారతరాజ్యాంగం మనకు కల్పించింది. ఓటుహక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవచ్చు. ఎంతో విలువైన ఓటుహక్కును అందరికీ కల్పించేందుకుగాను యేటా కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం మనది. భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజైన 1950 జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 2011 నుంచి యేటా ఒక్కో నినాదంతో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నారు. గతేడాది 11వ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన అంశాలు ప్రధానంగా ' మా ఓటర్లను శక్తివంతం చేయడం, అప్రమత్తంగా, సురక్షితంగా సమాచారం ఇవ్వడం' అనేనినాదంతో జరుపుకున్నాం. నిత్యం అవినీతి, కుళ్లు రాజకీయాలను చూసే యువతకు ఓటు పట్ల ఆసక్తి తగ్గుతోంది. నేను ఒక్కన్ని ఓటువేయకపోతే ఏమవుతుంది, ఏంకాదులే అని చాలామంది ఆలోచిస్తున్నారు. నీటి చుక్కలన్నీ కలిస్తేనే కదా సముద్రం అలాగే అందరూ ఓటు వేసినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. అంతేకాదు ఓటు వేయడం మన బాధ్యత. ప్రభుత్వాన్ని ధైర్యంగా ప్రశ్నించగలం. నడిరోడ్డున నిలబెట్టి నిలదీయగలం అని గ్రామీణ ప్రాంతాల వారు ఎక్కువగా నమ్ముతారు. ఏ ఎన్నికలు వచ్చినా ఓటు వేయడానికి ముందుకు వస్తున్నారు. ఓటు వేయకపోవడం అంటే పోరాటంకాదు లొంగిపోవడమే – కీత్‌ఎల్లిసన్. ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలను తిరిగి ఇంటికి పంపగల శక్తి ఓటర్లకు ఉంది. ఈ యేడాది 12వ జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నాం. ●



# స్పెషల్ కలెక్టర్ పీపీగా బాధ్యతలు స్వీకరించిన వేదవల్లి..

**రాజమహేంద్రవరం, జనవరి 24, ప్రభాతవార్త:** ధవళేశ్వరం భూసేకరణ కార్యాలయం స్పెషల్ కలెక్టర్ పీఏ గా వేదవల్లి.కే సోమవారం బాద్యతలు స్వీకరించారు. కార్యాలయంలో ఆమె ఛాంబర్‌లో బాద్యతలు స్వీకరించిన వేదవల్లి భూసేకరణ కార్యాలయంలో సిబ్బందితో పలు రికార్టులను పరిశీలించారు. వేదవల్లి ఇంతకు ముందు ఒంగోలులో బాద్యతలు నిర్వర్తించి బదిలీల్లో భాగంగా ధవళేశ్వరం వచ్చారు. ఆమెకు సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## రీ సర్వే పనులను నిర్దిష్టమైన కాల పరిమితితో

# చట్టబద్ధతకు అనుగుణంగా పూర్తి చేయాలి

**సీఎం ప్రధాన సలహాదారు అజయ్ కల్లాం అధ్యక్షతన ప్రాంతీయ సమీక్షా సమావేశం**

**సమావేశానికి హాజరైన సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కమీషర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు..**



**రాజమహేంద్రవరం జనవరి 24,ప్రభాత వార్త బ్యూరో** రీ సర్వే పనులను నిర్దిష్టమైన కాల పరిమితి తో చట్టబద్ధత కు అనుగుణంగా పూర్తి చెయ్యాలని వై ఎస్ ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్షా పథకం పై స్టీరింగ్ మరియు అమలు కమిటీ చైర్మన్ ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు అజయ్ కల్లాం అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో తూర్పు గోదావరి, కాకినాడ, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లా కలెక్టర్ లు, జాయింట్ కలెక్టర్ లు, సర్వే, రెవెన్యూ, సచివాలయ అధికారులతో స్పెషల్ సి ఎస్ పి. సాయి ప్రసాద్, సిసిఎల్ఏ కమిషనర్ సిద్దార్థ జైన్ లతో కలిసి అజయ్ కల్లాం " వై ఎస్ ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్షా పథకం" అమలు తీరుపై రీ సర్వే పై ప్రాంతీయ సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కల్లాం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి భూముల సమగ్ర రీసర్వే ప్రక్రియలో పూర్తి పారదర్శకత జవాబుదారితనం ఉండాలన్నదే సంకల్పం అన్నారు. భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్దిష్ట కాలపరిమితిలో ఫేజ్ విదానంలో 2 వేల గ్రామాలు చొప్పున రీ సర్వే పనులను చేపట్టి పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 2 వేల గ్రామాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. వీటికి సంబందించి జగనన్న భూహక్కు పత్రాలను ఫిబ్రవరి నెలాఖరు నాటికి పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఫేజ్ -2 విధానంలో మరో 2 వేల గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. చట్టబద్దత కలిగి రీ సర్వే చేపడుతున్నామని, ఇందులో భాగంగా ప్రజల నుంచి వచ్చే అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కారం చేయాల్సి ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిష్కారం సమయంలో రికార్డులు పరిశీలన కాకుండా వాస్తవ భూ యజమానులతో వాస్తవ స్థితిని నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఇందుకోసం తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని ఆదేశించారు. వాస్తవ పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో ఉత్పన్నమవుతున్న సమస్యలపై చర్చించి తగిన సూచనలు చేయడానికి వేదికగా ఈ సమీక్షా సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అజయ్ కలాం స్పష్టం చేశారు. జిల్లాల స్థాయి సమీక్షల అనంతరం ఆయా జిల్లా అధికారులతో అంశాల వారీ సమీక్షిస్తూ అనంతరం స్పందిస్తూ వారి ఇచ్చిన సూచనలను సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ కమీషనర్ లతో మరో దఫా విస్తృతంగా సమీక్షించి వాటికి పరిష్కారం చూపుతామన్నారు. 2023 డిశంబరు నాటికి రీసర్వే పనులను పూర్తి చేసి భూయజమానులకు భరోసా కల్పించేలా

వార్త 8లో..



# నిర్లక్ష్యం ఖరీదు.. ప్రాణం..!

## శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలి..



రోడ్డు ప్రమాదాలు పలువురి జీవితాలను తారు మారు చేస్తున్నాయి.. శిరస్త్రాణం తప్పనిసరిగా దరించాలని, నా ఇది 90 శాతం ఖచ్చితంగా ప్రాణం కాపాడుతుంది... రోడ్డు పై వెళ్లేటప్పుడు వేగం అంత మంచిది కాదని గమనించాలని, అతి వేగం తో ప్రమాదాలు జరిగి అంగ వైకుల్యలుగా మారిన వారు జీవితకాలం బాధ పడుతూనే ఉంటున్నారు.. తప్పనిసరిగా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు భద్రత అవసరం ..

**సుధీర్ కుమార్ రెడ్డి,**
**డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ..**

**కోనసీమ బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త:** సంతృప్తికరమై ఉద్యోగం.. భార్య, ఇద్దరు పిల్లలతో అందమైన కుటుంబం.. రోడ్డు ప్రమాదం వారి కుటుంబంలో కల్లోలం రేపింది.. ఆ కుటుంబాన్ని దిక్కులేనివారిని చేసింది.. అల్లవరం మండలం కొమరగిరిపట్నం - బెండమూర్లంక సెంటర్‌లో ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదంలో ఓడలరేవుకు చెందిన ఓ యువకుడు దుర్మరణం చెందడంతో విషాదం అలముకుంది.. మరో యువకుడు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.. మితిమీరిన వేగంతో ఎదురెదురుగా వస్తోన్న రెండు బైక్‌లు ఢీకొట్టిన ఈ సంఘటనలో ఓడలరేవుకు చెందిన పంతాని మోహన కృష్ణ అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా మరో బైక్‌పై వస్తున్న యువకుడు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.. ఈప్రమాదంలో ఇద్దరూ హెల్మెట్లు ధరించలేదు.. దుర్మరణం పాలైతలకు తీవ్రగాయంతో మృతిచెందగా ఆసుపత్రిలో ఉన్న యువకుడు

వార్త 8లో..

- ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నవారు యువతే ఎక్కువ..
- ప్రాణాలు తీస్తోన్న మితిమీరిన వేగం.. అంతకుమించి నిర్లక్ష్యం..
- ఆయువు తీస్తోన్న మద్యం..

# వేమగిరిలో గంజాయి కలకలం

**కడియం పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు**



**కడియం, జనవరి24,(ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం వేమగిరిలో యువత గంజాయి మత్తులో జోగుతుంది. స్థానికంగా రిటైల్ గంజాయి అమ్మకాలు జరుగు తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు దాడి చేసి 21 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు . కడియం సీఐ తిలక్ కుమార్ తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి . గంజాయి కనుగోని ముగ్గురు యువకులు ను అదుపులోకి తీసుకున్నామని మరో యువకుడు పరా రీ లో ఉన్నట్లు సి ఐ వెల్లడించారు. పట్టుబడిన వారిలో కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన ఇద్దరు, దుల్ల గ్రామానికి చెందిన మరో యువకుడు ఉన్నట్లు తెలిపారు, ఈ గంజాయి ఎక్కడ నుండి వచ్చింది ఎవరెవరికి సరఫరా అవుతుంది ?ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నాయి? ఎల రవాణా అవుతుంది అనే వివరాలు రాబట్టే పనిలో పోలీసులు ఉన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస అవు తున్నారని ఈ కేసును తమ తీవ్రంగానే పరిగణిస్తున్నట్లు సీఐ తెలిపారు .చదువుకునే యువకులను తల్లిదండ్రులు కొంత గమనించుకోవాలని పేర్కొన్నారు.

# కోనసీమలో కాసిన యాపిల్ పండు

**పండుని చుసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న కొత్తపేట వాసులు**

**8 ఏళ్ల శ్రమకు దక్కిన ఫలితం**



**కొత్త పేట జనవరి24 ప్రభాతవార్త:**.యాపిల్ కాయడానికి వాతావరణం ఎంత మాత్రం సరిపడని కొనసీమ లో ఒక ఇంటి యజమాని తన పెరట్లో యాపిల్ కాయించి రికార్డును సొంతం చేసుకున్న సంఘటన కొత్తపేట శివారు పెద్దగూళ్ల పాలెంలో చోటు చేసుకుంది, యాపిల్ పండు అతి శీతల ప్రదేశాల్లో పండే ఫలం, జమ్ము, కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి శీతల ప్రదేశాల్లో పండుతుంది, శీతల ప్రదేశాల్లో సాగుచేసిన యాపిల్స్ ను దేశవ్యాప్తంగా మార్కెటింగ్ చేస్తారు, దీనికి భిన్నంగా కోనసీమలో యాపిల్ పండు, మొదటిసారిగా పండింది. ఉష్ణోగ్రత అధికంగా ఉండే ప్రదేశాల్లో పండని ఈ ఆపిల్ ను కోనసీమలో ఓ వ్యక్తి తన పెరట్లో పండించాడు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, పెదగూళ్ళపాలానికి చెందిన దంగేటి వెంకటేశ్వరరావు ఈ ఘనత సాధించాడు. సైకిల్ పై మొక్కలు అమ్మే వ్యక్తి వద్ద నుంచి యాపిల్ మొక్కను కొనుగోలు చేశాడు. ఆ మొక్కను తన పెరట్లో పాతి ఎనిమిది సంవత్సరాల పాటు పెంచాడు. ఆయన నమ్మకాన్ని నిలబెడుతూ ఆ చెట్టు నేడు శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇచ్చింది. ఆ చెట్టుకొమ్మకు ఒక యాపిల్ కాసింది,ఆ పండుని చుసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు కొత్తపేట ప్రజలు ఎక్కడో కాస్మిర్ లాంటి చలి ప్రదేశాల్లో పండే ఈ ఆపిల్ కోనసీమలో పండడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలను కనువిందు చేస్తోంది.

# అసంపూర్తి పనులు..

## వెక్కిరిస్తున్న నిర్మాణాలు...

### రెండేళ్ల పైబడినా పూర్తికాని ప్రభుత్వ భవనాలు....

**పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్న చందాన గ్రామాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాల పనులు సాగుతున్నాయి. ఇదిగో అభివృద్ధి.. అదిగో అభివృద్దంటూ చెప్పినప్పటికీ ఆచరణలో మాత్రం అనుకున్న రీతిలో కార్యరూపం దాల్చడం లేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదో లేక ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యమో తెలియదు గానీ అమలాపురం మండలంలో జరుగుతున్న ప్రభుత్వ భవన నిర్మాణాల్లో అసంపూర్తి పనులు చూపరులను వెక్కిరిస్తున్నాయి. ప్రజలకు సుపరిపాల అందించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన సచివాలయాలు, రైతు భరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్ , డిజిటల్ లైబ్రరీ వంటి నిర్మాణాలు రెండేళ్ల పైబడినా పూర్తి కాలేదు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేసినప్పటికీ అధికారులు భవనాలను పూర్తి చేయకపోవడంతో అంచనా వ్యయం కాస్త బారెడయ్యింది.**

**అమలాపురం రూరల్, జనవరి 24, ( ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలంలోని 22 గ్రామాల్లో 29 గ్రామ సచివాలయాలు కొనసాగుతున్నాయి. వీటిలో 29 గ్రామ సచివాలయాలు, 25 రైతు భరోసా కేంద్రాలు, రెండు విలేజ్ హెల్త్ క్లినిక్ల్ లు, ఒక డిజిటల్ లైబ్రరీ నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఒక్కొక్క గ్రామ సచివాలయ నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రూ 35 నుండి 40 లక్షల వరకు నిధులు విడుదల చేసింది. దాంతో 2020 జూన్ 3వ తేదీన ఈ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అయితే జనుపల్లి, కామనగురువు1,2, సమనస, తాండవపల్లి, పాలగుమ్మి, ఈదరపల్లి 1,2, ఇందుపల్లి, పేరూరు 2, రెడ్డిపల్లి, భట్నవిల్లి గ్రామ సచివాలయాల నిర్మాణాలు మాత్రమే పూర్తయ్యాయి. అది కూడా ఆయా పంచాయతీలు జిపి నిధులను జమ చేస్తేనే ఆ భవనాలకు పూర్తయ్యే మోక్షం లభించింది. వీటిలో భట్నవిల్లి, కామనగురువు గ్రామ సచివాలయాలు మాత్రమే ప్రారంభానికి నోచుకున్నాయి. ఇక మిగిలిన 17 గ్రామ సచివాలయాలు నిర్మాణాల పూర్తికి నోచుకోలేదు. అసంపూర్తి పనులతో చూసేవారందరిని వెక్కిరిస్తున్నాయి. ఇక రైతు భరోసా కేంద్రాల విషయానికొస్తే...అమలాపురం మండలానికి 25 కేంద్రాలు మంజూరయ్యాయి. ఒక్కొక్క నిర్మాణానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ 21.80 లక్షల వంతున నిధులు మంజూరు అయ్యాయి. వీటిలో కామనగురువు1, గున్నేపల్లి అగ్రహారం, సమనస, పేరూరు2 రైతు భరోసా కేంద్రాలు మాత్రమే పూర్తయ్యాయి. వీటిలో కూడా అసంపూర్తి పనులు దర్శనమిస్తున్నాయి. మిగిలిన 21 రైతు భరోసా కేంద్ర నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన సాగుతున్నాయి. విలేజ్ హెల్త్ క్లినిక్ ల విషయానికి వస్తే... అమలాపురం మండలానికి 18 మంజూరయ్యాయి. ఒక్కొక్క నిర్మాణానికి రూ 17.50 లక్షలు వంతున నిధులు శాంక్షన్ అయ్యాయి. ఈ నిధుల్లో 50 శాతం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భరిస్తే మిగిలిన 50 శాతం వైద్య ఆరోగ్యశాఖ భరిస్తుంది. ఈ నిర్మాణాల్లో భట్నవిల్లి గ్రామం తప్ప ఏ ఒక్క చోట భవన నిర్మాణాలు పూర్తిగా లేదు. గాల్లో మేడలు అన్నట్లుగా లెక్కలు కనిపిస్తున్నాయి. ఇక డిజిటల్ లైబ్రరీ విషయానికి వస్తే ఏ వేమవరంలో దీనిని నిర్మించేందుకు ప్రభుత్వ నుండి గ్రీన్ సిగ్నల్ లభించింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ 16.50 లక్షలతో ఈ నిర్మాణం పూర్తి చేయాల్సిఉంది. అయితే ఉన్న నిధులను ఖర్చు చేసేసి భవనాన్ని మాత్రం అసంపూర్తిగా మధ్యలోనే వదిలేశారు. భవన నిర్మాణాల్లో జాప్యం చేయడంతో చివరకు వాటికి ఉపయోగించే సిమెంట్ బస్తాలు కాస్త గడ్డలు కట్టేసాయి. ఎక్కడికక్కడ భవనాలను అసంపూర్తిగా వదిలివేయడంతో అవి కాస్త ఆసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి. ఇలా ప్రతీ చోట అసంపూర్తి భవనాలు కళ్లకు కట్టినట్లు కనిపించడంతో ప్రతిపక్షాలకు విమర్శల అస్త్రంగా మారాయి. వెరశి ప్రభుత్వ ఆశయానికి గండిపడుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తి ప్రభుత్వ భవన నిర్మాణాలను పూర్తి చేయకపోతే రానున్న ఎన్నికల్లో అదే ప్రతిపక్షాలకు అస్త్రం కావచ్చును.



# అయినవిల్లిలో నేటి నుంచి లక్ష కలముల పూజ



**అయినవిల్లి, జనవరి 24 ( ప్రభాత వార్త ) :** వార్షిక పరీక్షా వేల అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి గణపతి ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఏటా పరీక్షలు ముందు స్వామివారికి అభిషేకం చేయడం ఇక్కడ సాంప్రదాయం. నేడు లక్ష కార్మికుల పూజకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. అలాగే ఏడు నదుల పవిత్ర జలాలతో అయినవిల్లి విఘ్నేశ్వరునికి చేసే అభిషేకానికి చూడడానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. అయినవిల్లి శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కోనసీమ శిగలో వెలసిన ప్రసిద్ధ ఆలయం. ఈ ఏడాది నేడు మాఘ శుద్ధ చవితి నుంచి మూడు రోజులపాటు స్వామి వారి మూల విరాట్ కు అభిషేకం చేస్తారు. అయినవిల్లి ఆలయం మరో ప్రత్యేకత లక్ష కలముల పూజ. ప్రతీ ఏటా విద్యార్థులు వార్షిక పరీక్షల ముందు లక్ష కలములతో స్వామివారికి అభిషేకం చేయడం ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం. పూజ తర్వాత స్వామి వారికే అభిషేకించిన కలాలను విద్యార్థులకు ఉచితంగా అందజేస్తారు. సిద్ధీ వినాయకుని పాదాల వద్ద ఉంచిన పెన్నులతో పరీక్షలు రాస్తే అంత విజయమే వరిస్తుందని భక్తుల విశ్వాసం. బుధవారం సప్తనదీ జలాలతో అభిషేకం జరిపించనున్నారు. అదే రోజున పెన్నులకు కూడా పూజ నిర్వహించడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పూజ అనంతరం ఈనెల 30న స్వామివారి ప్రసాదంగా పెన్నులను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తారు. ప్రతీ ఏటా వినాయక చవితి రోజున స్వామివారులకు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గణపతి నవరాత్రుల వేడుకలకు లక్షలాదిగా భక్తులు తరలివస్తారు. జాతక దోషాల నివారణకు ఆలయంలో ప్రతిరోజు శ్రీ గణపతి హోమం నిర్వహిస్తారు. మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు తులాభారం నిర్వహిస్తారు. నిత్య అన్నదానం, వాహన పూజలు, కొబ్బరికాయలు ముక్కులతో నిత్యం భక్తులతో ఆలయం రద్దీగా ఉంటుంది. స్వయంభుగా వెలిసన విగ్నేశ్వరుని దర్శిస్తే సకలైశ్వర్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. శ్రీ అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి ఈనెల 25నుంచి బుధవారం నుండి ది.27 వరకు శ్రీ స్వామి వారికి సప్త నదీ జలాభిషేక సహిత లక్ష కలముల పూజా వితరణ కార్యక్రమములు అత్యంత వైభవముగా జరుగుతాయని ఇఓ ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు. 25న బుధవారం మాఘ శుద్ధ చవితి ఉదయం 9-15 ని"లకు"గణపతి పూజ,పుణ్యాహవచనము, పంచగవ్యారాధన,గణపతి మండపారాధన, మహాన్యాసం,సప్త నదీ జలాభిషేక సహిత శ్రీ రుద్రాభిషేకం,లక్ష దుర్వార్చన,లక్ష్మి గణపతి హోమం, నీరాజన మంత్రపుష్పములు,చతుర్వేద స్వస్తి, మహదాశీర్వచనము,తీర్థ ప్రాసాద వితరణ చేస్తారని తెలిపారు. 26న ఉదయం 10 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యారాధన, మేధా సూక్త పారాయణం,మహాన్యాసం పఠనం,శ్రీ రుద్రాభిషేకం, దుర్వార్చన ,శ్రీవారికి లక్ష కలములు సపర్పణ,సరస్వతీ హోమం,నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి, మహదాశీర్వచనము, తీర్థ ప్రాసాద వితరణ చేస్తారని తెలిపారు. 27న ఉదయం 8-30 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యారాధన, సూర్య నమస్కారములు, మహా పూర్ణాహుతి ,నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి, మహదాశీర్వచనము, విశేష ప్రాసాద వితరణ చేస్తారన్నారు. 30న విద్యార్థినీ విద్యార్థులకు కలముల వితరణ మహోత్సవం జరుగుతుందని, పరీక్షలు రాసే విద్యార్థులు స్వామి వారి పెన్నులు తీసుకుని పరీక్షలు రాసి విజయం సాధించాలని ఇఓ సత్యనారాయణ రాజు కోరారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కన్వెర్జెన్సీ సమావేశం



గోకవరం జనవరి 24 ప్రభాత వార్త గోకవరం మెయిన్ సచివాలయము నందు ఈ రోజు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా "కన్వెర్జెన్సీ మీటింగ్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుక్త వయసు లో నున్న బాలికలకు హెచ్.బి.పరీక్షలు స్క్రీనింగ్" ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ వంటి అంశాలపై మీటింగ్ నిర్వహించారు. మరియు ఆడపిల్లల గురించి లింగ వివక్షత తగదని, బాల్య వివాహాలు ఆపాలని గర్భస్తు శిశు లింగ నిర్ధారణ ఆపాలని అందరికి తెలియజేశారు మరియు అనీమియా ముక్త భారత్" కార్యక్రమంలో ఐ.సి.డి.యెస్,డి.ఆర్.డి.ఏ.,ఎడ్యుకేషన్, మరియు సచివాలయము డిపార్ట్మెంట్ ల నుండి సిబ్బంది హాజరయి ఈ కార్యక్రమం ను సమర్ధ వంతంగా నిర్వర్తించుటకు డిపార్ట్మెంట్ వారీగా నిర్ణయాలు తీసుకోవడమైనది. ప్రాంతాలవారీగా కౌమార బాలికలు,యుక్త వయస్సులోనున్న స్త్రీలు, బాలింతలు గర్భవతులు రక్త హీనత బారినపడకుండా ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాలనితెలిపారు. ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ టంకాల శ్రీనివాసరావు సి.హెచ్.ఓ మేరీ కృప, ఎమ్.పి.హెచ్.ఈ. ఓ.రాయుడు,హెచ్.ఈ. శైలజ,పి.హెచ్.ఎన్. భారతి ,హెచ్.విలు,మగ సూపర్ వైజర్స్, మరియు పవన్,రమణ ఐ.సి.డి.యెస్. సిబ్బంది మరియు సూపర్ వైజర్స్ ఇ%శీ%దిరా,ఎడ్యుకేషన్ నుండి రామతులసి, డి.ఆర్.డి.ఏ నుండి సునీత, పంచాయతీ నుండి అబ్రహం పాల్గొన్నారు





## బాలిక శ్రేయస్సు భవితకు మార్గం

రాజానగరం జనవరి 24 ( ప్రభాత వార్త ) జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించు కుని గైట్ ఫార్మసీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జెడ్పి హైస్కూల్ రాజనగరంలో బాలికల హక్కుల సమానత్వం విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కామేశ్వరరావు మాట్లాడుతూ బాలికల శ్రేయస్సు భవితకు మార్గమని ప్రభుత్వం కిషోర్ బాలికలు, ఆరోగ్య,విద్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గైట్ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామింగ్ ఆఫీసర్ షేక్ మీరా మాట్లాడుతూ సమాజంలో బాలికలపై ఉన్న వివక్షను రూపుమాపాలని బాలికల సాధికారత రక్షణ కొరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటరీ బాల్య వివాహాల గురించి వాటి వలన కలిగే అనర్థాలు గురించి స్ఫూర్తి కలిగించిన మహిళల గూర్చి విద్య అవకాశాల గురించి ఇంకా అనేక విషయాలు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పి. ఎన్. శిరోమణి,ఎం.ఎస్ దేవి, డి.లక్ష్మి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## గాబు కృష్ణను మాజీ ఎమ్మెల్యే వరుపుల పరామర్శ..



శంకవరం జనవరి 23 ప్రభాతవార్త : మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ మాతృమూర్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ప్రత్తిపాడు మాజీ శాసనసభ్యులు అనపర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వరుపుల సుబ్బారావు పరామర్శించారు. సోమవారం కత్తిపూడి బంకు సెంటర్ వద్ద రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని గాబు శేషారత్నం అక్కడికక్కడే మృతి చెందారు దీంతో మండలం లోని కత్తిపూడి గ్రామంలో గల మండల కో ఆప్షన్ సభ్యులు స్వగృహంలో సోమవారం వైసీపీ నేత మండల కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణను, సోదరుడు సుబ్రమణ్య స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ గాబు గంగాధర్ గాబు పాపారావు గాబు ముసలి ను ఆయన పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు పలువురు అధికారులు స్థానిక నాయకులు వారిని పరామర్శించారు పరామర్శించిన వారిలో సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ,,వైకాపా నాయకులు, గౌతు దొరబాబు, జిలకర లక్ష్మణరావు కాలింగ్ జనార్ధన్ జిలకర కన్నయ్య తోట కృష్ణ బండి హరినాథ్ కాలింగ్ సతీష్ జనసేన నాయకులు ఎర్రం శెట్టి బాబ్జి తదితరులు ఉన్నారు

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పదేళ్ల పొడిగింపు అభినందనీయం

### - డీసిఎమ్మెస్ చైర్మన్ సాకా మణికుమారి



రావులపాలెం, జనవరి 24 (ప్రభాతవార్త) : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ మరో పది సంవత్సరాలు పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయంపై ఉమ్మడి తూర్పు గోదావరి డీసిఎమ్మెస్ చైర్మన్ సాకా మణికుమారి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు వివిధ పథకాల ద్వారా దామాషా కి మించి లబ్ధి పొందుతున్నారన్నారు, ఈ పొడిగింపు వల్ల మరో పదేళ్లు దళితులకు లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. సబ్ ప్లాన్ అమలు చేయడం లేదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, నేడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వారికి చెంపపెట్టని తెలిపారు.

## నెట్ బాల్ స్టేట్ మీట్‌లో జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



రావులపాలెం, జనవరి 24 (ప్రభాతవార్త) : నెట్ బాల్, అథ్లెటిక్స్ స్టేట్ మీట్ పోటీల్లో అండర్ 19 విభాగంలో రావులపాలెం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు ప్రిన్సిపాల్ పి.గోపాలకృష్ణ తెలిపారు. ఇటీవల నెల్లూరులో 13 జిల్లాలు పాల్గొన్న నెట్ బాల్ స్టేట్ మీట్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరుపున పాల్గొన్న తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి మెన్ అండ్ ఉమెన్ రెండు విభాగాల్లోనూ జిల్లా జట్టును తృతీయ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. శ్రీకాకుళం లో జరిగిన అథ్లెటిక్స్ స్టేట్ మీట్ పోటీల్లో అండర్ 19 విభాగంలో కళాశాల విద్యార్థిని మానస తృతీయ స్థానం సాధించినట్లు తెలిపారు. మంగళవారం కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు బాలుర విభాగంలో రావూరి కాశీ విశ్వనాథం, బందెల లీలా దుర్గా ప్రసాద్, కల్లూరి కిరణ్ దుర్గా శివన్నారాయన, బాలికల విభాగంలో రావూరి తరుణ సింధు, దాసరి ధన సాయి, బత్తుల చందన, చిర్రా చాందినీ, మానస లను అభినందించారు. వీరిలో రావూరి కాశీ విశ్వనాథం, చిర్రా చాందినీ లు నేషనల్స్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలు రూ. 10 లక్షలు వసూలు చేయాలి. సురేష్ కుమార్.



రాజవొమ్మంగి, జనవరి 23 ప్రభాతవార్త రాజవొమ్మంగి మండలంలో రూ. 10 లక్షల విద్యుత్ బకాయిలు వసూలుపై ఫ్రాంఛైజీ వర్కర్లు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్స్ కృషి చేయాలని ట్రాన్స్ కో సబ్ ఇంజనీర్ సురేష్ కుమార్ సూచించారు. సోమవారం రాజవొమ్మంగి కార్యాలయంలో సమావేశం జరిగింది. ఎస్సీ, ఎస్టీ అయి ఉండి వారి రేషన్ కార్డులో ప్రభుత్వ ఉద్యోగులు, భూమి ఎక్కువగా ఉండడం, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండడంతో ప్రభుత్వ రాయితీలు కోల్పోయిన వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యుత్ ఎక్కువగా వినియోగిస్తే ఎప్పటికప్పుడు పరిశీలించి రీడింగ్ లో నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్లు బాపూజీ, రాంబాబు, ఫ్రాంఛైజీ వర్కర్లు, సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్రతో రాక్షస సంహారం

- పొత్తులు ఉన్నా.. లేకున్నా.. అసెంబ్లీ బరిలో నేనే...
- యువనేత లోకేష్ పాదయాత్ర విజయవంతం అవ్వాలని పూజలు
- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



గోకవరం, జనవరి 24 ప్రభాత వార్త టీడీపీ యువనేత లోకేష్ పాదయాత్రతో రాక్షస సంహారం జరుగుతుందని, ప్రజల కష్టాలు తొలగిపోతాయని, ప్రశాంతమైన రాష్ట్రాన్ని ప్రజలు చూస్తారనిరాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గోకవరం మండలం తంటికొండ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.101 కొబ్బరికాయలు కొట్టి గోవింద నామం జపించారు..800 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు..తంటికొండ టీడీపీ నాయకుడు బదిరెడ్డి అచ్చన్న దొర ఈ ఏర్పాట్లు అన్ని చేయడం జరిగింది. అనంతరం జ్యోతుల నెహ్రూ మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు.. లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందని అన్నారు.ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు కల్పించిన ఆగదని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, లోకేష్ పాదయాత్ర ద్వారా రాక్షస సంహారం జరిగి ప్రజలకు ప్రశాంతమైన రాష్ట్రాన్ని చూస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అఖండ విజయాన్ని నమోదు చేస్తుందని అన్నారు. అలాగే టీడీపీ పార్టీ ప్రజల కోసం ఎప్పుడు కృషి చేస్తుందని, ప్రజల బాగు కోసం పొత్తులు పెట్టుకోవడంలో తప్పులేదు అన్నారు. పొత్తులు ఉన్నా, లేకున్నా జగ్గంపేట నియోజకవర్గ అసెంబ్లీ బరిలో నేనే పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల అవినీతి జరుగుతుందని, త్వరలో అన్ని విషయాలు తెర మీదకు వస్తాయని చెప్పారు.. వచ్చే2ఎన్నికల్లో ఇప్పుడు ఉన్నవారు మాత్రమే బరిలో ఉంటారని, కొత్త వారికి అంత సీన్ లేదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంగరౌతు రామకృష్ణ, బదిరెడ్డి బాబీ, బదిరెడ్డి అచ్చన్న దొర, ఉంగరాల రాము, పోసిన ప్రసాద్, గుండా శివ ప్రసాద్, భరత్ బాబు, పాలూరి బోసుబాబు, మండిగ గంగాధర్, మింది నరేంద్ర, ఉంగరాల గణేష్, నలమహారాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవుల భద్రతకై ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పనిచేస్తుంది



కోరుకొండ జనవరి 24 (ప్రభాతవార్త) క్రైస్తవులభద్రతకై ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ నిరంతరము పనిచేస్తుందని రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ ప్రతాప్ సీన్హ కొమనాపల్లి అన్నారు. ఏఐసిసి జిల్లా అధ్యక్షులు డాక్టర్ మోజెస్ బాబు ఆధ్వర్యంలో మంగళవారం కోరుకొండ తమ్మారావుపేట క్రీస్తు సంఘంమందిర ఆవరణలో ఏర్పాటుచేసినసమావేశానికి జిల్లాలోని7 డివిజన్ లలోనియకులు,రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుబిషప్.డాక్టర్.ప్రతాప్ సీన్హ కొమనపల్లి, ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులురెవ.జుహనీ హలోనేన్,జిల్లాలరీజనల్ నాయకులుపాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినడా.ప్రతాప్ సీన్హ కొమనపల్లి మాట్లాడుతూ ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ అన్ని రంగాల్లో పోరాటాలకి సిద్ధంగా ఉందని తెలిపారు. ఏఐసీసీ రాష్ట్ర రెవ.జుహనీ హలోనేన్ మాట్లాడుతూ క్రైస్తవుల భద్రతకే ఏఐసిసి నిరంతరం పని చేస్తుందని,ఇకనుంచి క్రైస్తవుల పై జరిగే ఆగడాలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లా నాయకులు మోజేష్ బాబు మాట్లాడుతూ క్రైస్తవులపై మతోన్మాదుల దాడులను అరికట్టేందుకే మతసామరస్యతను అందరికీ ఉద్బోధిస్తూ ఈఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళు తున్నామని,దీనికి ప్రభుత్వంనుండి రక్షణ కోరుతున్నామని అన్నారు. అనంతరం ఏడునియోజకవర్గాల నుండి విచ్చేసిన రాష్ట్ర నాయకులకు రీజనల్ చైర్మన్లకు ఏఐసిసి జిల్లా అధ్యక్షుడు మోజెస్ బాబు ఘనంగాసత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రెవ.టాటా విక్టర్ పెనుమాక , రెవ.విజయసారథి,జిల్లా నాయకులు రెవ.వివిస్సి ప్రసాద్,రీజనల్ చైర్మన్లు రెవ.షేక్ గఫూర్ , బిషప్.కె.జోసెఫ్ , రెవ.గుణ సామ్యూల్, రెవ.డి.పరంజ్యోతి, ఏఐసీసీజిల్లాఅధినేతలు రెవ.సిహెచ్.సామ్యూల్ సుదర్శన్,రెవ.టి.సుకు మార్ , రెవ.ఎస్.ఎడ్వర్డ్ , రెవ.టి.మదన్ , రెవ.జే.రక్షణానందం , రెవ.రాజ్ కుమార్ , ఏఐసీసీ మహిళా విభాగం పసలపూడి.సుజ్ఞాన కుమారి , సీన్హ రాణి తదితర నాయకులు పాల్గొన్నారు.నాయకులకు , దైవ సేవకులకు మోజెస్ బాబు మెమెంటోలు , పూలమాలలతో ఘన సత్కారం అందించి ఏఐసిసి తరపున పరిచర్యకు ఉపయోగపడే బ్యాగులను అందజేశారు. సమావేశంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేసివిందు ఏర్పాటుచేసారు.

## ఒఎన్జీసీ పరిహార సాధనలో ఎన్ని అడ్డంకులు సృష్టించిన విజయం సాధించాం ఎమ్మెల్యే గొల్లపల్లి

### ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించిన దరియాలతిప్ప సొసైటీ రైతులు..



యానాం జనవరి 24, ప్రభాత వార్త: యానాం నియోజకవర్గం యానాం తమ భూముల మీదుగా గ్యాస్ పైప్ లైన్ వెళుతున్న నేపథ్యంలో నష్టపరిహారం ఇవ్వాలంటూ దరియాలతిప్ప ఎస్సీఫీల్డ్ లేబర్ సొసైటీ రైతాంగంతో కలిసి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఒఎన్ జిసి పై ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన విజయం సాధించమన్నారు . దీనికి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమి సైసౌందరాజన్, రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి తదితరులు వెన్నుదన్నుగా నిలిచారు. గౌతమీ గోదావరి తీరంకు చేర్చియున్న సుమారు 191 ఎకరాల్లో సాగు చేస్తున్న రైతులకు సంబంధించిన భూముల్లోంచి ఒఎన్‌జీసీ రెండో గ్యాస్ పైపులైను వెళుతున్న నేపథ్యంలో నష్టపోతున్న రైతాంగానికి సంబంధిత ఒఎన్ జిసి సంస్థ నష్టపరిహారం ఇవ్వాలంటూ రైతులు చేసిన పోరాటంలో ముందుండి నడిపించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ కృషి ప్రజాసమస్యల పరిష్కారంలో ఆయన నిబద్ధతను తెలియజేస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒఎన్జిసి పరిహారం చెల్లింపులో మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా బాధిత రైతాంగ అకౌంట్లలో వేయాలంటూ ఒఎన్‌జిసి అధికారులకు అనేక విజ్ఞప్తులతో పాటు నిరాహారదీక్షా సమయంలో సైతం ఈ సమస్యపై హెూమ్ మంత్రి నమశ్శివాయం. ఎల్జి తమిలిసైసౌందరాజన్ తో స్పష్టంగా మాట్లాడారు. అంతకముందు ఒన్ జీసీ సంస్థ కార్యాలయంకుస్వయంగా వెళ్లి బాధిత రైతాంగం దరఖాస్తులను, వారి పేర్లును నష్టపోతున్న నిజమైన రైతులుకు పరిహారం ఇప్పించేలా తీవ్రమైన చర్చలు జరిపారు. ఒకవైపు ఢిల్లీ ప్రతినిధినని చెప్పుకుంటున్న వ్యక్తి ఎస్సీ రైతులకు రూ.50వేలు చాలు అంటూ ఒఎన్జిసి అధికారులతో రహస్యంగా మాట్లాడటం.. ఆవిధంగా ఎస్సీ రైతాంగాన్ని మోసం చేయాలని, పరిహారం తగ్గించాలని వేసిన ఎత్తుగడ ఫలించలేదు. సత్యమేవ జయతే అన్నట్లు సత్యం ఎప్పుడూ న్యాయం పక్షానే ఉంటుందని స్పష్టమయ్యింది. పరిహారం మంజూరు కావడంతో దరియాలతిప్ప ఎస్సి రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# ఏలేశ్వరం ఆసుపత్రి ఏఎన్ఎంకు అవార్డ్



ఏలేశ్వరం జనవరి 24 (ప్రభాతవార్త): జాతీయ బాలికా సంరక్షణ దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఏలేశ్వరం ఆసుపత్రికి చెందిన అంబేద్కర్ నగర్ 3 సచివాలయం %ూచీవీ% మర్రి చిన్నమ్ములుకు బాలికా శిశు సంరక్షణ మరియు గర్భస్థపిండ నిర్ధారణ చట్టంపై అవగాహన వంటి సేవలకు గాను గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవా పురస్కారం కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శు క్లా చేతులు మీదుగా ప్రదానం చేసారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శాంతి ప్రభ, ఆరోగ్య సేవల ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ పద్మా శశిధర్, పెద్దాపురం డిప్యూటీ డీ ఎం హెచ్ ఓ డా. సరిత, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణధికారి భాస్కరరావు ఏ ఎన్ ఎం చిన్నమ్ములు ను అభినందిస్తూ ఈ పురస్కారం కు దక్కడం మాకు గర్వకారణం అనీ అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ బాలికా సంరక్షణ కు కట్టుబడి ఉండేందుకు అవగాహన కలిగి ఉండాలనీ పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాణిక్య కుమారి, ఎస్ వి రమణ శివ రత్నం, ఏఎన్ ఏం లు, ఆశాలు పాల్గొని చిన్నమ్ములుకు అభినందనలు తెలిపారు.

## అల్లవరంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుక



అల్లవరం, జనవరి 24, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుక అల్లవరం మండలం కోడూరుపాడు టీడీపీ పార్టీ కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా జరిగింది. మండల తెలుగు యువత ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడు ముత్యాల బాబీ ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చి వేడుకగా లోకేష్ జన్మదినాన్ని నిర్వహించారు. అనంతరం అల్లవరం 30 పడకల ఆసుపత్రి వద్ద రోగులకు పళ్ళు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి టీడీపీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు హాజరై మాట్లాడుతూ నిబద్ధత కలిగిన నాయకునిగా నారా లోకేష్ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్నారని, రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ఆయన తలపెట్టిన పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. ప్రజల బాధసాధలు తెలుసుకుని తద్వారా ప్రజలకు తగిన న్యాయం చేసేందుకు లోకేష్ తన పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడాలని అప్పుడు అభివృద్ధివైపు రాష్ట్రం పరుగులు పెడుతుందన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువత అధ్యక్షుడు గొలకోటి చిన్నా, మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, పెచ్చెట్టి విజయలక్ష్మి, పరమట శ్యామ్, రూరల్ అధ్యక్షుడు మల్లుల పోలయ్య, ధర్మపాల్, యాళ్ల బ్రహ్మానందం, చింతా శ్రీను, వేగిరాజు వెంకటరాజు, స్టాలిన్‌బాబు, పోతుల నరసయ్య, సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం

### ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు.



గండేపల్లి జనవరి 24 (ప్రభాతవార్త): ప్రజల యొక్క మౌలిక సదుపాయాలు తీర్చడం కోసమే జగన్ పరిపాలన సాగుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం రెండో రోజు గండేపల్లి లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ ప్రజల యొక్క మౌలిక సదుపాయాలు వారికి కావలసిన సంక్షేమం పథకాలు పూర్తిగా అందాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతుందని ఎవరికైనా సాంకేతిక లోపం వల్ల ఇబ్బంది పడుతుంటే ఈ గడపగడపకు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి అధికారులతో తక్షణమే పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూసేందుకు సిద్ధంగా ఉన్నామని దానికి మీరంతా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని స్థానికంగా ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు గ్రామంలో రోడ్లు డ్రైనేజీలు వేయవలసి ఉందని అదేవిధంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే చంటిబాబుని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొరబాబు, జాస్తి వసంత్, ఓబిన్ని వీరబాబు, తాళ్లూరి మధు కుమార్, దోమ్మ శ్రీను , గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు ,అధికారులు,వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన వారాహి వాహనానికి పూజా కార్యక్రమం



జగ్గంపేట జనవరి 24 ప్రభాతవార్త స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో జనసేన వారాహి వాహనానికి బుధవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి బోదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో వారాహి వాహనం పూజ చేయించి ప్రజా క్షేత్రంలోకి రాబోతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో వై. సీ. పి. దుర్మార్గపు, దౌర్జన్య, ఆక్రమణ ప్రభుత్వాన్ని గద్దెదించడానికి ఆయన చేపట్టభోయే వారాహీ ప్రజాక్షేమ యాత్ర విజయవంతం అవ్వాలని, రాభోయే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలలో మా అధినేత పవన్ కళ్యాణ్ , మా నాయకులకి ప్రజలు బ్రమ్మరథంపట్టి మా జనసేనపార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అవ్వడానికి ప్రజల ఆశీసులు ఉండాలన్నారు.అలాగే ఆయన తలపెట్టిన ప్రతీ కార్యక్రమం విజయవంతం అవ్వాలని మన నియోజకవర్గం తరుపున మా జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులందరం ఈ పూజా కార్యక్రమం జరిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంసుక్తకార్యధర్శి స్వామిని మణిభాస్కర్ కిర్లంపూడి మండలాధ్యక్షుడు ఉలిసి అయిరాజు, గోకవరం మండల మహిళా అధ్యక్షురాలు చల్లా రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు దినోత్సవము




కొత్తపేట జనవరి24 ప్రభాతవార్త:జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్తపేటకు చెందిన బుధేటి వెంకట హర్షిత ఐఐటి విద్యార్థినిగా చెన్నై లో చదువుతోంది 19 సంవత్సరాలు నిండిన ఆమెకు మొదటిసారిగా ఓటు హక్కురావడంతో, తన మనోభావాలను ప్రజలతో పంచుకుంది, ఓటు అనేది మన నీతికి నిజాయితీకి ఒక గుర్తు, ఓటు ను ఎప్పుడు నిజాయితీగానే వెయ్యాలి. ఓటు ను వెయ్యడం మరచిపోకూడదు ఓటు ను ఏనాడు అమ్ముకోకూడదు. మనం వేసే ఓటు' ఎంతో విలువైనది. ఒక మంచి నాయకుడుని ఎన్నుకోవడానికి నాఓటును నేను వినియోగించుకుంటాను అని ఆమె తన అభిప్రాయాన్ని ప్రజలతో పంచుకుంది.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లక్ష్మి కానుక అందజేత



కొత్తపేట జనవరి24 ప్రభాతవార్త: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా : కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘంలో ఎవరికైనా ఆడపిల్ల పుడితే ఆ ఆడబిడ్డకు లక్ష్మి కానుకగా 2 వేల రూ అందిస్తున్నారు.ఈ రోజు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఖండ్రిగ గ్రామానికి చెందిన వాసంసెట్టి కృష్ణ మోహన్ దంపతులకు మరియు గుబ్బల వారి పాలెం ముషిని శ్రీరామ చంద్ర మూర్తి దంపతులకు జన్మించిన ఆడబిడ్డలకు కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మి కానుకగా చెరో రెండు వేల రూపాయలు చిన్నం రాజు గారి హాస్పిటల్ వద్ద అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్,గౌరవ అధ్యక్షులు యనమదల శ్రీనివాస్,గౌరవ సలహాదారు కొప్పిశెట్టి వాసు,సెక్రెటరీ శీలం కొండబాబు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కదలి పార్థ సారథి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముషిని వెంకటరమణ, ట్రెజరరి మామిడి శెట్టి బాలాజీ,జాయింట్ సెక్రటరీ కదలి భీమా,బొక్కా పల్లం శెట్టి,గుబ్బల పల్లంశెట్టి, కొప్పిశెట్టి ఫణి విత్తనాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం చిత్రకారునికి అవార్డ్



ఏలేశ్వరం జనవరి 24 (ప్రభాతవార్త): 31 వ అంతర్జాతీయ కోసీమ చిత్రకళా పరిషత్ పోటీలలో భారత చిత్రకళారత్న అవార్డు ప్రకటించిన సందర్భంగా ఏలేశ్వరం చిత్రకారుడు తూము రౌతు చక్ర పాణిని అవార్డు రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు కుడుపూడి సత్యశైలజా భారత్, అమలాపురం మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, పరిషత్ వ్యవస్థాపకుడు కొరసాల సీతారామస్వామి, సంస్థ అధ్యక్షుడు మెట్ల రమణబాబు గార్ల చేతులమీదుగా అవార్డులను స్వీకరించడం జరిగింది. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు నాయకులు అభినందించారు.

## నియోజకవర్గ జెసిఎస్, మండల ఇన్చార్జిల సమావేశంలో శాసనసభ్యులు



అనపర్తి జనవరి 24 ప్రభాతవార్త :- అనపర్తి జెసిఎస్ మండల ఇన్చార్జిల సమావేశంలో పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు వరుపుల సుబ్బారావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ఆదేశముల ప్రకారం నియోజకవర్గంలో సచివాలయానికి కన్వీనర్లు మరియు మండల ఇన్చార్జిలు నియమించడం జరిగిందని తొందరలోనే గృహసారథులను కూడా నియమించడం జరుగుతుందని ప్రతి వాలంటీర్ పరిధిలోను ఇద్దరు గృహసారథులను నియమించడం జరుగుతుందని ఇందులో ఒక స్త్రీ ఒక పురుషుడు ఉంటారని వీరు పార్టీకి సంబంధించిన కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరవేయడం అలాగే వాలంటీర్లకు సహాయంగా కూడా ఉంటారని తెలియజేశారు. అనంతరం శ్రీ వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ఇదివరకే ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లను నియమించి వారికి కొన్ని బాధ్యతలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా మండల ఇన్చార్జిలను కూడా నియమించడం జరిగిందని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు తెలియపరిచే విధంగా ఈ వ్యవస్థను రూపకల్పన చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం జెసిఎస్ మండల ఇన్చార్జిలు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ని, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గా అడబాల వెంకటేశ్వరరావుని నియమించినందుకు శాసనసభ్యులు ని అలాగే వరుపుల సుబ్బారావు ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల సచివాలయ కన్వీనర్ల ఇన్చార్జి, చిర్ల వీర రాఘవరెడ్డి, బిక్కవోలు మండల ఇన్చార్జి బొడ్డు ముత్యాలరావు, పెదపూడి మండలం ఇన్చార్జి కర్రి శ్రీ వెంకటరెడ్డి, రంగంపేట మండల ఇన్చార్జి మేడిశెట్టి రవిశంకర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు రంగంపేట మండలం ఇన్చార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య లో ప్రశాంతంగా జె.ఈ.ఈ. మెయిన్స్ పరీక్షలు



గండేపల్లి జనవరి 24 (ప్రభాతవార్త): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్యా ఇంజనీరింగ్ కళాశాలల ప్రాంగణంలో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో ది.24-01-2023 మంగళవారం నుంచి 29-01-2023 సోమ వారం వరకు ఉదయం 9-00 నుండి మధ్యాహ్నం 12-00వరకు మరియు సాయంత్రం 3-00 నుండి 6-00 గంటల వరకు జరగనున్న జె.ఇ.ఇ మెయిన్స్ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు ప్రిసిడింగ్ ఆఫీసర్ గా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి,టెస్ట్ సెంటర్ అడ్మిన్ గా ప్రో. ఎం. రాజబాబు వ్యవహరిస్తున్నారు. ఈ రోజు పరీక్షకు 115 మంది హాజరు కావలసి ఉండగా ఒక్కరు గైర్హాజర్ అయ్యారని రాజబాబు తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు), నేషనల్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీలు), ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీలు), తదితర జాతీయ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దేశవ్యాప్తంగా నిర్వహించే జేఈఈ మెయిన్ తొలివిడత పరీక్షలు మంగళవారం ఉదయం ప్రారంభం అయ్యాయి.

## మహిళలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలి.



**ఆత్రేయపురం, జనవరి 24( ప్రభాతవార్త )** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్రేయపురం ఎంపీడీవో నాతి బుజ్జి మహిళలకు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ఉచిలి గ్రామంలో ఆత్రేయపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ వారు మంగళవారం ఏర్పాటుచేసిన రాత్రి శిబిరం సదస్సులోవ్యవసాయదారులకు, స్వయం సంఘాల మహిళలకు రుణాల పంపిణీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్రేయపురం ఎస్బిఐ శాఖ మేనేజరు ఎన్ వి వి సత్య కిరణ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాతి బుజ్జి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిందిగా బ్రాంచ్ మేనేజరు సిబ్బంది కోరారు. ఈ సందర్భంగా డ్వాక్రా సంఘాలకు ఐదు కోట్ల రూపాయలు చెక్కులు ఎంపీడీవో నాతి బుజ్జి చేతులు మీదుగా మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్, స్థానిక ప్రముఖులు యలమర్తి వెంకటేశ్వరరావు ( బాబ్జి ) పెద్ద సంఖ్యలోబ్యాంకు ఖాతాదారులు, స్వయం సహాయ సంఘాల మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు గొల్లపల్లి ఆర్థిక సాయం



**సఖినేటిపల్లి,జనవరి 24,ప్రభాత వార్త :** కేశవదాసుపాలెం గ్రామంలో పేరాబత్తుల సుబ్బలక్ష్మి తాటాకు ఇల్లు ప్రమాదవసాత్తు అగ్నికి ఆహుతి అయ్యింది. కేశవాదాసుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు బాధితురాలు సుబ్బలక్ష్మి ఆరు వేల రూపాయల నగదు, వస్త్రాలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చిటికెల రామ్మోహనరావు, యెనుముల సత్యనారాయణ, బెల్లంకొండ వెంకట సత్యనారాయణ, యెనుముల శ్రీధర్, కత్రెడ్డి వీర వెంకట సత్యనారాయణ, గాణాల వెంకటేశ్వరవు, చిట్టూరి పాపారావు, యెనుముల వెంకటేశ్వరవు, యెనుముల సుబ్బారావు, చాగంటి స్వామి, పితాని సూరిబాబు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



**సఖినేటిపల్లి, జనవరి 24,ప్రభాత వార్త:** రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం అంతర్వేదిపాలెం ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులకు జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్స్ ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరా మల్లిఖార్జున రావు,జెడ్పీటీసీ అన్నపూర్ణ, సర్పంచ్ నల్లి లీలావతి,మండల విద్యాశాఖాధికారి నల్లి మనోహరం,ఎంపీడీఓ జీ.భీమా రావు,పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డి.జగదీప్ కుమార్,పి సుజాత,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి...



**ఉప్పలగుప్తం, జనవరి 24,( ప్రభాత వార్త ):** 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఉప్పలగుప్తం మండల జడ్పిటిసి గెడ్డం సంపదరావు సూచించారు. ఉప్పలగుప్తం మండలంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించి రాబోయే 10వ తరగతి పరీక్షలకు ఎక్కువ మార్కులు సాధించేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. మంగళవారం 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లంకారాణి, తహసీల్దార్ జె. వెంకటేశ్వరి, ఎండిఓ గౌరీ కుమారి, ఎంపీటీసీ సభ్యులు ధోనిపాటి బాలమ్మ, వైసిపి అధ్యక్షులు బడుగు గణేష్, ధోనిపాటి రమణ, సప్పిడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం




**అమలాపురం, జనవరి24, ప్రభాతవార్త** నేషనల్ గర్ల్ చైల్డ్ డే పురస్కరించుకుని సర్ సివి రామన్ పాఠశాలలో బాలిక రూపంలో పాఠశాల ప్రాంగణంలో బాలికలు చిత్ర ప్రదర్శనను చేశారు. అవని,అమ్మ,ఆడపిల్ల ఈ సృష్టికి ఆధారమని నినదిస్తూ ఆడపిల్లను కాపాడు కోవాలన్నారు. ఆడపిల్లను కాపాడుకుంటేనే అభివృద్ధి, సృష్టి కొనసాగింపు జరుగుతుందని ఆడపిల్లల ప్రాముఖ్యతను చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు, పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ పెద్దిరాజు, ఆర్ సత్య కుమార్, పి ఈ టి కృష్ణ, బాలికలు పాల్గొన్నారు

## సదరం సర్టిఫికెట్లు కోసం పడిగాపులు



**అమలాపురం, జనవరి24, ప్రభాతవార్త** అమలాపురం ఏరియా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్ల కోసం రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న తమను పట్టించుకోవడం లేదంటూ బాదితులు వాపోతున్నారు. వైద్యశాఖ అధికారులు ఈరోజు రేపు అంటూ అనేకసార్లు తిప్పుతున్నారని సర్టిఫికెట్ మాత్రం ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. సదరం సర్టిఫికెట్ ఇస్తే పెన్షన్ వస్తాదని జిల్లాలోని సుధూర ప్రాంతాల నుండి అనేకమంది వికలాంగులు ఏరియా ఆసుపత్రి వద్దకు పడిగాపులు కాస్తున్నారు. ఏరియా ఆసుపత్రిలో కంటికి సంబంధించినటువంటి డాక్టర్ అందుబాటులో లేరని ఉదయం 9 గంటల నుంచి పడుగాపులు కాస్తున్న తమనెవ్వరూ పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సదరం సర్టిఫికెట్ల కోసం అమలాపురం ఏరియా ఆసుపత్రి నుండి కాకినాడ జనరల్ హాస్పిటల్ కి పంపిస్తూ ఏవేవో సర్టిఫికెట్ల కోసం తిప్పుతున్నారని వారు ఆరోపించారు. అక్కడి కి వెళ్లి సర్టిఫికెట్లు తెచ్చినప్పటికీ ఏరియా ఆసుపత్రిలో సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయడం కోసం అనేక సార్లు తిప్పుతున్నారని వాపోయారు. తక్షణం సదరం సర్టిఫికెట్ లో జరుగుతున్నటువంటి నిర్లక్ష్యంకి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు,పచ్చిమాల బాబ్జీ డిమాండ్ చేశారు.

## బాలికలు వారి హక్కులను తెలుసుకోవాలి : సిడిపిఓ మణెమ్మ.



**రాజవొమ్మంగి. జనవరి 24, ప్రభాతవార్త** బాలికల హక్కులపై ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని . రాజవొమ్మంగి ఐసీడీఎస్ సిడిపిఓ మణెమ్మ అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం. నాగసుశీల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిడిపివో మణెమ్మ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. నీటిని ఎక్కువగా త్రాగాలన్నారు. బాలికలు హక్కులు చట్టాలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. జడ్డంగి, సింగంపల్లి, బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలు, లాగరాయి జిల్లా పరిషత్ హైస్కూల్ లో బాలిక దినోత్సవ విశిష్టతను వివరించి, ర్యాలీలను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగ సుశీల, సుబ్రమణ్యేశ్వరి, వారాతి శైలజ, సురారెడ్డి, సూపర్ వైజర్లు అరుణలత, అన్నపూర్ణ, అమ్మాజీ, అమ్మిరాజు, యు డి సి సత్యకుమారి, అంగన్వాడి కార్యకర్తలు నూకరత్నం, రమణి, నర్సవేణి, వీరలక్ష్మి, చిన్నమ్ములు, పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్...



**అమలాపురం రూరల్, జనవరి 24, (ప్రభాతవార్త):** నేటి పోటీ ప్రపంచంలో ఉత్తమ మార్కుల సాధిస్తేనే ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చునని అమలాపురం జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్ విద్యార్థులకు ఉద్భోధించారు. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న విద్యా భారతి స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి విజయకుమారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ శ్రీహరి రామ్ గోపాల్ మాట్లాడుతూ ప్రతీ పేదవాడు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తున్నారన్నారు. నాడు నేడు పథకం పేరిట ప్రభుత్వ పాఠశాలను ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారని వివరించారు. అంతేకాకుండా విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అమ్మఒడి పథకం ద్వారా తల్లుల అకౌంట్స్ లో నగదు జమ చేస్తున్నారన్నారు. ఇలా విద్యాభివృద్ధికి సీఎం జగన్ ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ విషయాలన్నీ విద్యార్థులంతా గుర్తించి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా ప్రభుత్వం అందించిన స్టడీ మెటీరియల్ ను పదోవ తరగతి విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎప్పటికీ తరగని ఆస్తి విద్యేనని అటువంటి విద్యలో విద్యార్థులు విజయాలు సాధించాలని కోరారు. నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమకూర్చిన స్టడీ మెటీరియల్ ను టెన్త్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో గోదావరి సెంటర్ డెల్టా బోర్డ్ చైర్మన్ కుడుపూడి వెంకటేశ్వర, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజు, పిఎంసి చైర్మన్ కుంచే వెంకటేశ్వరరావు, పిఎంసి మాజీ చైర్మన్ నక్కా రాజ బాబు, సీఆర్పీ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్ అభివృద్ధి చేసుకోవాలి



**యానాం జనవరి 24,ప్రభాత వార్త :** యానాం నియోజకవర్గం యానాం నర్సింగ్ వృత్తిని ఎన్నుకుని శిక్షణ పొందుతున్న వారంతా కమ్యూనికేషన్ స్కిల్సు అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని కెరీర్ అండ్ గైడెన్స్ సెంటర్ ప్రతినిధి ప్రేమకుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మదర్ థెరిస్సా పోస్టు గ్రాడ్యుయేట్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్స్ సేస్ లో విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడం, ఉపాధి అవకాశాలు, కమ్యూనికేషన్ స్కిల్సు, సాఫ్ట్స్కిల్సు మెరుగుపర్చుకోవడం తదితర అంశాలు గూర్చి వివరించారు. అదేవిధంగా ప్రతివారం హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ క్లాస్లో భాగంగా ప్రీసెప్టర్ సుంకర త్రిమూర్తులు మెడిటేషన్ గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు పాల్గోన్నారు.

## ప్యారి షుగర్ పరిశ్రమలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు



**కాకినాడ రూరల్, జనవరి 24 (ప్రభాతవార్త) :** కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు 34వ రహదారి భద్రతా వారోత్సవాల్లో ఆఖరి రోజు మంగళవారం ప్యారిస్ షుగర్స్ పరిశ్రమలో కార్మికులకు , డ్రైవర్లకు ట్రాఫిక్ డిఎస్పి %వీ%.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ,ట్రాఫిక్ సిఐ డి ఎస్ చైతన్య కృష్ణ సూచనల తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మానవ తప్పిదాలవలనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కంపెనీ హెచ్ ఆర్ శ్రీనివాస రెడ్డి, మేనేజర్ రాకేష్ , అప్పారావు, ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ బాబు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలువలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**కొత్తపేట జనవరి24 ప్రభాతవార్త:** డా బి ఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా వెదురేశ్వరం నుండి పలివెల వైపు వెళ్ళు ప్రధాన పంటకాలువలో గోగువారిపేట బ్రిడ్జి దాటిన తర్వాత కాలువలో సుమారు 30 సంవత్సరాలు దాటి ఉన్న గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం నీటిలో కొట్టుకు వచ్చింది,కొత్తపేట ఎస్ఐ మణికుమార్ ఇచ్చిన సమాచారం మేరకునాచురంగు షర్టు,నీలం రంగు జీన్స్ ప్యాంటు మరియు కుడి చేతికి పసుపు రంగు తాడు ఉన్నవని ఎత్తు సుమారు 5.8 అడుగులు ఉన్నట్లు, ఆచూకీ తెలిసినవారు,కొత్తపేట పోలీస్ వారికి తెలియ చేయవలసినదిగా కొత్తపేట ఎస్ఐ మణికుమార్ తెలిపారు.

## నరసన్న వాహనకారులకు దుస్తులు పంపిణీ



**సఖినేటిపల్లి, జనవరి 24,ప్రభాత వార్త:** అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం జరిగే పది రోజులు స్వామి వారి ఊరేగింపు వాహనాలను తీసుకుని వెళ్ళే 50 మంది వాహన కారులకు నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నల్లా సత్య కృష్ణ కిరణ్ ప్రసాద్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. స్వామి వారి వాహనాలను భక్తి శ్రద్ధలతో మూసే వాహన కారులు నిజమైన భక్తులని ప్రసాద్ అన్నారు.వస్త్రాలను పంపిణీ చేసిన ప్రసాద్ ను ఆలయ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిదులు అభినందించారు.

## నిజాయితీతో కూడిన సేవలే శాశ్వత గుర్తింపునిస్తాయి : డిప్యూటీ కలెక్టర్ శీనివాస్..



**అంబాజీపేట, జనవరి 24, ప్రభాతవార్త..** నిజాయితీతో కూడిన సేవలే శాశ్వత గుర్తింపుస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా అవసరాల కోసం పనిచేయాలని డిప్యూటీ కలెక్టర్ ఏబీవీఎస్ బి. శ్రీనివాస్ అన్నారు.అంబాజీపేట తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది ఎటపాక వెళుతున్న ఎల్.జోసఫ్ ను మంగళవారం రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నిజాయితీతో కూడిన సేవలందించి వారికి అండగా నిలిచిన జోసఫ్ సేవలు మరువలేనివన్నారు. గత ఏడాది సంబవించిన వరదల సమయంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వరద బాధితులకు సౌకర్యాలు కల్పించడంలో అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. శాశ్వత భూహక్కు పత్రాలు, పేదలకు అందించే ఇళ్ల స్థలాల కోసం భూముల కొనుగోలు, ఇళ్ల పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టారని కొనియాడారు. అనంతరం జోసఫ్ దంపతులను రెవెన్యూ సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. డిప్యూటీ తహసిల్దార్ పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఐ. రత్నరాజు,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మాచవరం గ్రామ సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు,వాసంశెట్టి పెదబాబు,శిరిగినీడి వెంకటేశ్వరరావు,సూదాబత్తుల రాము, రాయుడు కృష్ణమహేష్, సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, ఉందుర్తి నాగబాబు, మట్టా వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ బాల, ఆర్ఐలు ఇబ్రహీం,వరప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీని రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం..

### జైకా భారతదేశ ప్రతినిధి కాటో మారియా..



**అంబాజీపేట,జనవరి 24, ప్రభాతవార్త..** భారతదేశంలో మౌలిక వసతుల కల్పనకు జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ (జైకా) సిద్ధంగా ఉందని, ఇందుకోసం ఏపీని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేశామని జైకా భారత దేశ ప్రతినిధి కాటో మారియా తెలిపారు.అంబాజీపేట కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసిసింగ్ సొసైటీ చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ భరతకుమార్ తోట ఆధ్వర్యంలో స్థానిక విలేకరులతో మంగళవారం ఆమె మాట్లాడుతూ కొబ్బరిలో నిరంతర అదనపు విలువల ఆహార ఉత్పత్తుల తయారీతో పాటు, మౌళిక వసతుల కల్పనకు జపాన్ ఇంటర్నేషనల్ కోపరేషన్ ఏజెన్సీ ( జైకా ) కృషి వల్ల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ కి రూ. 3.50 కోట్ల గ్రాంటు మంజూరు చేసిందన్నారు. కొబ్బరిలో అదనపు ఆదాయం పొందటంలో భాగంగా కొబ్బరి బొండాల (టెండర్ కోకోనట్) సైజు పెంచడం , అధునాతన సాంకేతిక పద్ధతుల ఆచరణ , నర్సరీల పెంపకం , ప్యాక్ హౌస్ ల నిర్మాణం , కొబ్బరి చెట్లు ఎక్కేందుకు క్లైంబర్స్ తదితర వాటితో నిరంతర ఆహారపు అదనపు విలువల ఉత్పత్తిని కొనసాగించాలన్నారు. దీనిలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అంబాజీపేట కృషీవల కంపెనీకి రూ.3.50 కోట్ల గ్రాంట్ ను 90 శాతం ఉచితంగా మంజూరు చేశామని , 10 శాతం మొత్తాన్ని కృషీవల కంపెనీ తన వంతుగా చెల్లించవలసి ఉందన్నారు . ఈ పథకంలో భాగంగా కొబ్బరి నుండి వర్జిన్ కోకోనట్ ఆయిల్ మిల్, కొబ్బరిపాలు , కొబ్బరి బొగ్గుల ఉత్పత్తి తదితర వస్తువుల తయారీకి టెండర్లు కూడా పిలిచామన్నారు . కోనసీమ జిల్లాతో పాటు ఎన్టీఆర్ కృష్ణా జిల్లాలోని రెడ్డిగూడెంలో రూ. 5 కోట్లుతో , చిత్తూరు జిల్లాలో రూ. 14.75 కోట్లుతో ఫుడ్ వాల్యూ నిరంతర ఆహార ఉత్పత్తుల యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు . అంతకుముందు అయినవిల్లి మండలం నేదునూరులో కృషి వల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ వ్యవసాయ క్షేత్రంలో జైకా సాయంతో చేపడుతున్న మౌలిక వసతులను, కొనసాగుతున్న ఫ్యాక్టరీ పనులను కాటో మారియా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో చిన్న నీటిపారుదల శాఖ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ రామేశ్వరరావు,జైకా భారతీయ ప్రతినిధి అనురాగ్ సిన్హా,ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ సజ్జానాయక్, ఈ.ఈ.మోహనరావు,పి.ఎం.సి కన్సల్టెంట్ షేక్ సబ్జాన్,ఎ. పి.ఎఫ్.పి.ఎస్ జైకా మోడల్ ఆఫీసర్ సీహెచ్.సాయి శ్రీనివాస్, కోనసీమ జిల్లా ఉద్యానశాఖాధికారి నేతల మల్లిఖార్జునరావు,స్థానిక కొబ్బరి పరిశోధనా కేంద్ర ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.ఎన్. బి.వి.చలపతి రావు,కృషీవల కోకోనట్ కంపెనీ ఛైర్మన్ గణపతి వీర రాఘవులు,డైరెక్టర్లు ముత్యాల జమీల్,అడ్డాల గోపాల కృష్ణ,గోదాశి నాగేశ్వరరావు, కె.ప్రసాద రాజు,ఆకాశం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ



**కాట్రేనికోన జనవరి24ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సంచాలకులు మధుసూదన్ మంగళవారం కాట్రేనికోన మండలము, చెయ్యేరు గ్రామపంచాయితీ పరిధిలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. క్షేత్ర సాయి వద్ద నుండి ఎం.సి.సి సిబ్బందిని వివిధ అంశాల మీద రివ్యూ చేయడం జరిగినది రివ్యూ నందు లేబర్ బడ్జెట్, ఆధార్ నాట్ సీడెడ్, మరియు అతంటికేషన్ పెండింగ్, అవరేజ్ వేజ్ రేటు మొదలగు విషయాల మీద రివ్యూ చేయడం జరిగింది. ఈ రివ్యూ నందు ఏపీఓ,ఈసి, సాంకేతిక సిబ్బంది , చెయ్యేరు ఫీల్డ్ అసిస్టెంట్ హాజరవడం జరిగింది.

## కుండరేశ్వరంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి



**కాట్రేనికోన జనవరి 24 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు ఇంటింటికి తిరిగి అధికార వైసిపి పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను గూర్చి వివరించారు పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు సతమతమవుతున్నారని వీరు ఆరోపించారు ఈ కార్యక్రమంలో నడింపల్లి సుబ్బరాజు నాగిడి నాగేశ్వరరావు గంగుమళ్ళ భద్ర రావు జంగ శ్రీనివాసరావు కంచర్ల రామ కృష్ణ జొన్నాడ రాజారావు మోటిపల్లి చిన్న చెల్లి సురేష్ ఆకాశం శ్రీనివాస్ బండారు ఏసు నల్ల రామకృష్ణ కోటిపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి



**ముమ్మిడివరం జనవరి 24 ప్రభాతవార్త** అంగన్వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ముమ్మిడివరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ లంతా సిడిపిఓ కార్యాలయం చేరుకుని నిరసన తెలిపారు అంగన్వాడీలకు కనీస వేతనం 26000 చెల్లించాలని పేస్ యాప్ విధానం రద్దు చేయాలని వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని 2017లో నుండి పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వమే వంట గ్యాస్ సరపరా చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని వారి డిమాండ్ చేశారు అనంతరం తమ డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ వై విజయశ్రీ అందించారు ఈ కార్యక్రమంలో కుడుపూడి వెంకటలక్ష్మి సాధనాల దుర్గ మహేశ్వరి మహాలక్ష్మి తలుపులమ్మ సుబ్బలక్ష్మి హైమావతి మహాలక్ష్మి కనకదుర్గ సైకిలే సూర్యనారాయణ తో పాటు పలువురుపాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలి



**ముమ్మిడివరం జనవరి 24 ప్రభాతవార్త** రాయచోటి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సాధికారిక అధికారిని కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులపై అక్కడి ఎమ్మెల్యే అనుచరులు దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించడాన్ని నిరసిస్తూ ముమ్మిడివరం ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ , జూనియర్ అసిస్టెంట్లు టైపిస్టులపై అంగన్వాడీ ఆయా బదిలీ విషయంపై ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు దాడికి పాల్పడటం దారుణమన్నారు కార్యాలయ సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేసి రక్షణ కల్పించాలని వారి డిమాండ్ చేశారు ప్రభుత్వ ఉద్యోగులందరికీ రక్షణ కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పప్పు సుబ్బారాయుడు కే వివి ఎస్టి కుమారి ఎం విజయ్ గౌరీ సిహెచ్ పల్లవి జీవీఎస్ఎన్ దేవి జె మీనాక్షి కుమారి ఎల్వి రమణ కే సూర్యనారాయణ గడ్డం అప్పారావు పాటు పలువురు పాల్గొన్నారు

## రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలి

**ముమ్మిడివరం జనవరి 24 ప్రభాతవార్త** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి ఈనెల 26 నుండి పాడేరు నియోజకవర్గం నుండి ప్రారంభిస్తున్న బహుజన పార్టీ రాజ్యాధికార యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా ఇంచార్జ్ కాశీ లక్ష్మీ భవాని పిలుపునిచ్చారు ముమ్మిడివరంలో మంగళవారం జరిగిన బహుజన సమాజ్ పార్టీ సమావేశానికి మాట్లాడుతూ రాజ్యాధికార యాత్ర ఫిబ్రవరి 1 న కొత్తపేట నుండి అయినవిల్లి మీదుగా ముమ్మిడివరం చేరుతుందన్నారు ముమ్మిడివరంలో పలుచోట్ల బీఎస్పీ జెండాలను పరంజ్యోతి ఆవిష్కరిస్తారన్నారు ఆ తర్వాత అమలాపురం నుండి జిల్లా పర్యటన సాగుతుందన్నారు పి గన్నవరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కుసుమ శ్రీనివాస్ మోకా మధు గుత్తుల ప్రసాద్ చింతలపూడి శ్రీనివాస్ బి శ్రీనివాస్ లతోపాటు పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్లు ధర్నా

### తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని పి.గన్నవరం ఐ.సి.డి.ఎస్.. ఆఫీస్ వద్ద ధర్నా



**పి.గన్నవరం జనవరి 24( ప్రభాతవార్త)** పి.గన్నవరం ఐ.సి.డి.ఎస్. పరిదిలో గల అంగన్వాడి టీచర్లు పి.గన్నవరం తమ ఆఫీస్ వద్ద మంగళవారం తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని ధర్నా చేసారు. ఈ ధర్నాలో ముఖ్యంగా కనీస వేతనం ఇరువై ఆరు వేలు, పేస్ యాప్ రద్దు చేయాలని, పర్యవేక్షణ పేరుతొ వేధింపులు , సుప్రీమ్ కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, సర్వీసులో ఉండి చనిపోయన కుటుంభంలో ఒకరికి ఉద్యోగం, సంక్షేమపథకాలు అమలు చేయాలని,300 జనాభా దాటినా మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లుగా చేయాలని ,హేల్పెర్స్ ప్రమోషన్ లను యాభై సంవత్సరములకు పెంచాలని ,వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు ధర్నా అనంతరం సి.డి.పి.ఓ. కు వినతి పత్రంను అందజేశారు..ఈ ధర్నాలో అధ్యక్షురాలు బండి వెంకట లక్ష్మి కార్యదర్శి జి.రాధ, జి.శ్రీదేవి, కడలి నాగలక్ష్మి, అనంత లక్ష్మి మరియు అంగన్వాడి టీచర్స్ హేల్పెర్స్ పాల్గొన్నారు.

## 22వ డివిజన్లో గడపగడపకు మన ప్రభుత్వం



**కాకినాడ సిటీ, జనవరి 24,(ప్రభాతవార్త)** కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మంగళవారం 22వ డివిజన్లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజాసమస్యలు తెలుసుకుంటూ మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. కౌడ ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, వైఎస్సార్సీపీ కాకినాడ నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, కార్పొరేటర్ ఎంజీకే కిషోర్, పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు దూరంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పారదర్శకపాలన అందిస్తున్నారన్నారు. ఏపీలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, పాలనా సంస్కరణలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, ఆరోగ్య అధికారి డాక్టర్ పృధ్వీచరణ్, మాజీ కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా బాలికా దినోత్సవం



**ముమ్మిడివరం జనవరి 24 ప్రభాతవార్త** సమాజం పురోస్థాయిలో అభివృద్ధి చెందాలంటే బాలిక విద్య మహిళా సాధికారకత అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముమ్మిడివరం యాపిల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ గోదాని ఫుండరీక్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక యాపిల్ స్కూల్లో బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు అలాగే జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బాలిక దినోత్సవం నిర్వహించారు పి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజం ఎంత అభివృద్ధి సాధించినా బాలిక విద్య పురోగతి అంతంత మాత్రమే ఉంటున్నారు మహిళా కమిషన్ ఉన్న మహిళలకు న్యాయం జరగట్లేదు అన్నారు ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు జే సత్యనారాయణ ఎం బ్రహ్మానందం ఎం వెంకట దుర్గా వి భవాని బివిఎన్ మూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు

## నిజాయితీకి ధన్యవాదాలు



**అమలాపురం రూరల్, జనవరి 24, (ప్రభాతవార్త)** దొరికిందే తడవుగా భావించి దోచుకునే ఈ రోజుల్లో ఒక మహిళ తన నిజాయితీని నిరూపించుకుంది. రూ 1000 కాదు రూ 2000 కాదు ఏకంగా ఒక ప్రయాణికురాలు పోగొట్టుకున్న రూ 1,42,000ల నగదు బ్యాగును నిజాయితీగా తీసుకువచ్చి అమలాపురం తాలూకా పోలీసులకు అప్పగించింది. పూర్తి వివరాల్లోకి వెళితే... అంబాజీపేట మండలం మాచవరం గ్రామం కోటేశ్వరి అగ్రహారంకు చెందిన పేరి మృదుల కుమారి ఈనెల 23వ తేదీన ఆటోలో అమలాపురం నుండి స్వగ్రామమైన అగ్రహారం వెళ్ళింది. ఆటో దిగి చూసుకునేసరికి బ్యాగ్ లేకపోవడంతో ఆమె లబో దిబో మంటూ అమలాపురం తాలూకా పోలీసులను ఆశ్రయించింది. అయితే ఆ బ్యాగ్ బండారులంక గ్రామానికి చెందిన పెంటపాటి నాగ వెంకట మంగతాయారుకు దొరికింది. ఆ బ్యాగులో రూ 1,42,000ల నగదు ఉన్నప్పటికి ఆమె దొంగిలించకుండా నిజాయితీగా ఆ బ్యాగ్ ను తీసుకువచ్చి అమలాపురం తాలూకా పోలీసులకు అప్పగించింది. దాంతో ఆమె నిజాయితీని పోలీసులు మెచ్చి ప్రశంసించారు. రూరల్ సీఐ వీరబాబు, తాలూకా ఎస్ఐ అందే పరదేశి సమక్షంలో ఆ నగదు బ్యాగ్ ను బాధితురాలు మృదుల కుమారికి అప్పగించారు. నిజాయితీగా బ్యాగ్ తీసుకువచ్చిన నాగ వెంకట మంగతాయారును పోలీసులు ఘనంగా సత్కరించి అభినందించారు. అంతేకాకుండా ధన్యవాదాలు అంటూ ఇటు పోలీసులు అటు బాధితులు ప్రశంసల జల్లు కురిపించారు.

## తానా సాహిత్య కార్యక్రమానికి అతిధిగా డాక్టర్ ప్రతాప్



**సఖినేటిపల్లి, జనవరి 24,ప్రభాత వార్త:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే తెలుగు సాహిత్య సౌరభాలు కార్యక్రమానికి అతిధిగా ప్రముఖ కవి , రచయిత , ఎపి సాహిత్య అకాడమి పూర్వ సభ్యులు , శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ , ప్రభుత్వ జాషువా కవి పురస్కార గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కు ఆహ్వానం అందింది. జనవరి 29 న జూమ్ లో తానా ప్రపంచస్థాయి " తెలుగు సాహిత్య సౌరభం కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఈ ప్రతిష్టాత్మక మైన వేదిక మీద జనవరి 29న భారత కాలమానం ప్రకారం 8.30 నిమిషాల నుండీ జరిగే కార్యక్రమానికి ఆత్మీయ అతిధిగా ప్రతాప్ కు ఆహ్వానం అందింది .ఈ మేరకు తానా అంతర్జాతీయ సమన్వయకర్త చిగురు మళ్ల శ్రీనివాస్ నుండి ఆహ్వానం అందినట్లు ప్రతాప్ తెలిపారు.వేలాదిమంది కవులను ప్రతాప్ శ్రీ శ్రీ కళావేదిక ద్వారా పరిచయం చేస్తూ ప్రోత్సహిస్తున్నారు. ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు.ప్రతాప్ తానా సాహిత్య సభకు ప్రత్యేక అతిథిగా హాజరు కావడం పట్ల రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు , గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు లు అభినందనలు తెలిపారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా చిత్ర కళా పోటీలు.



**మామిడికుదురు.జనవరి24 ప్రభాతవార్త.** అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని మామిడికుదురు మండలం లోని ఈదరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా చిత్రకళా పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలను కాపాడండి,బాలికలను సంరక్షించండి, స్త్రీలను కాపాడండి అనే అర్థాన్నిచ్చే చిత్రాలను గీసి ప్రదర్శించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.నాగ వరప్రసాద్, డ్రాయింగ్ ఉపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్ చిత్రాలను తిలకించి చిత్రాలు గీసిన విద్యార్థులను అభినందించారు.

## పంటకు నీరు ఇప్పించండి మహాప్రభో



**కొత్తపేట జనవరి24 ప్రభాతవార్త:** కొత్తపేట మండలం వాడపాలేనికి చెందిన కౌలు రైతు సాధనాల కృష్ణమూర్తి మద్దెల మెరక గ్రామం లో 15 ఎకరాలుభూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు,కొన్నిరోజుల క్రితం ఆయన కలుపు వేయగా నీటి కొరత ఏర్పడింది, పంటబోధి వ్యవసాయ భూమికి దూరంగా ఉండడం వల్ల పంటకు నీరు వచ్చే మార్గం లేక పంట పాడయ్యే స్థితికి వచ్చి భూమి బీటలు వస్తున్నాయని వెంటనే ప్రభుత్వం వారు తమకు నీటి సౌకర్యం ఏర్పాటుచేసి ఆదుకోవాలని కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## రైతుల సమస్యలపై పోరాటం..



**అమలాపురం రూరల్ , జనవరి 24, (ప్రభాత వార్త):** రైతే దేశానికి వెన్నుముకని చెపుతున్నప్పటికీ రైతుల సమస్యలను ఇటు కేంద్ర ప్రభుత్వం గానీ అటు రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదంటూ భారతీయ కిసాన్ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇక పోరాటమే శరణ్యమని తేల్చి చెప్పారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లిలో గల ఆర్ఎస్ఎస్ భవనంలో మంగళవారం రైతుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో నాయకులు కుడుపూడి సూర్యనారాయణరావు, కల్వకొలను తాతాజీ సూదా చిన్నా, రైతు నాయకులు యాళ్ళ వెంకటానందం, తిక్కిరెడ్డి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## మానవ తప్పిదాల వల్లే ప్రమాదాలు : డి.ఎస్. పి. పి.మురళీకృష్ణారెడ్డి



**పిఠాపురం, జనవరి 24, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలన్నీ తరచూ మానవుల తప్పిదాల వల్లే జరుగుతున్నాయని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నియమ నిబంధనలు పాటిస్తూ ప్రయాణాలు చేసి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఎ.ఎస్పి. పి.మురళీకృష్ణ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సర్కిల్ కార్యాలయం ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఎస్ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా గొల్లప్రోలు, పిఠాపురం, యు కొత్తపల్లి మండలాలకు సంబంధించిన ఆటో, టాక్సీ,లారీ డ్రైవర్లతో, అసోసియేషన్ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, రూరల్, గొల్లప్రోలు, కొత్తపల్లి ఎస్సైలు ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. అదేవిధంగా నిర్దేశించిన మార్గాలలో ప్రతి ఒక్కరు ఆటోలు, టాక్సీలు వాహనాలన్ని తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం డి.ఎస్పీ మురళి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత తప్పిదాలు వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, అవసరమైన మేరకు చార్జీలు వసూలు చేస్తూ తక్కువ మందితో ప్రయాణాలు సురక్షితంగా చేయాలన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ముందు భాగములో ప్రయాణికులు ఎవరిని కూర్చోబెట్టుకోవద్దని హెచ్చరించారు. ఒక్కో ఆటోలో 13 నుండి 15 మంది పెద్ద వాళ్లను ఎక్కించుకుంటూ, స్కూల్ పిల్లలయితే 16 మంది వరకు ఎక్కిస్తున్నారని అది మరింత ప్రమాదం అని హెచ్చరించారు. అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించకూడదని ఫోన్లలో మాట్లాడటం వల్ల మెదడు ఆలోచన కోల్పోతుందన్నారు. ప్రమాదాలు అనేవి చెప్పిరావు ఊహించని విధంగా జరుగుతాయి అన్నారు. నియమాలను అతిక్రమిస్తే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కేసులు నమోదు తో పాటు ఫైన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికుల జీవితాలు డ్రైవర్ల చేతుల్లో ఉంటాయని, గమ్యస్థానానికి చేర్చే వరకు బాధ్యత తీసుకోవాలని ఎఎస్పి సూచించారు. కార్యక్రమంలో మూడు మండలాల ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు అసోసియేషన్ల సభ్యులుతదితరులు పాల్గొన్నారు

# నిర్లక్ష్యం ఖరీదు ప్రాణం.!

తలకు తీవ్ర గాయాలయ్యాయి..

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా దుర్మరణం పాలువుతోన్న కేసులను పరిశీలిస్తే వారిలో ఎక్కువ మంది యువతే ఉండడం ఆందోళన కలిగించే అంశంగా మారింది..అత్యుత్సాహం, నిర్లక్ష్యం, మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వెరసి వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. గత అయిదేళ్లుగా జరిగిన రోడ్డు ప్రమాద గణాంకాలను పరిశీలిస్తే వీరిలో ఎక్కువగా 20 నుంచి 45 ఏళ్లు లోపు వారే అధికంగా ఉన్నట్లు ప్రమాద గణాంకాలు చెబుతున్నాయి. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న కేసులను పరిశీలిస్తే ఎక్కువగా తలకు బలమైన గాయాలు కావడం వల్లనే దుర్మరణం పాలవుతున్నట్లు తేలింది. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ అవశ్యకతపై ఎంతటి ప్రచారం చేసినా 80 శాతం మందికిపైగా హెల్మెట్ ధరించని పరిస్థితి ప్రస్తుతం ఉంది. మరో పక్క నిర్లక్ష్యపు డ్రైవింగ్ కూడా ప్రమాదాలకు దారితీసి వారు మృత్యువాత పడడమే కాకుండా ఎదుటివారిని ప్రమాదంలో పడేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. ఇక మద్యం సేవించి వాహనాలను నడపడం కూడా ప్రమాదాల స్థాయిని పెంచుతుంది. దీనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ పేరిట పోలీసులు ఎన్ని దాడులు చేపట్టి మద్యం సేవించి వాహనం నడపడం కూడా వారు ప్రమాదంలో పడడమే కాకుండా అమాయకుల ప్రాణాలు గాలిలో దీపం చేస్తున్నారు.

**హెల్మెట్ ధరిస్తే 90శాతం రిస్క్ తప్పినట్లే..**

రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం తలకు బలమైన గాయాలు అవ్వడం వల్లనే దుర్మరణం పాలవుతోన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. శిరస్త్రానాలు ధరించేందుకు సిగ్గుపడడం, బరువుగా ఫీలవ్వడం, క్రాఫ్ చెరిపోతుందని, లేదా స్టైల్ మిస్ అవుతోందని హెల్మెట్ను పెట్టుకోకపోవడంతో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితి కనిపిస్తోంది. హెల్మెట్ ధరించడంపై పోలీసులు, రవాణాశాఖ అధికారులు ఎన్నిసార్లు అవగాహన కల్పిస్తున్నప్పటకీ వాహన చోదకుల తీరు మారడం లేదు. జరుగుతోన్న ప్రమాదాల తీరును చూసి అయినా అవగాహనతో శిరస్త్రానం ధరించాలని కోరుతున్నారు.

**ఆయువు తీస్తోన్న మద్యం..**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టాలు అమలవుతోన్నాయని తెలిసినా ఇంకా చాలా మంది తీరు మార్చుకోవడం లేదంటున్నారు పోలీసులు.. మద్యం సేవిస్తూ వాహనం నడిపుతూ మూడు సార్లు పట్టుబడితే భారీ జరిమానాతోపాటు శాశ్వతంగా డ్రైవింగ్ లైసెన్స్ కోల్పోయే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా విలువైన తమ జీవితాన్ని, కుటుంబాన్ని కోల్పోవడమే కాక అమాయకుల ఉసురు తీస్తున్నారని ఇది తెలుసుకుని వాహనాలను నడిపేటప్పుడు మద్యంకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్తో విషాదం.. నిండా పదిహేనేళ్లు కూడా నిండని పిల్లలకు తల్లితండ్రులు వాహనాలను ఇవ్వవద్దని అధికారులు హితవు పలుకుతున్నారు. ఇదిలా ఉంటే కొంతమంది అత్యుత్సాహంతో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. వాహనాన్ని మితిమీరిన వేగంతో నడపడమే కాక సినిమా మాధ్యమంలో హీరోలను అనుకరిస్తూ చేస్తున్న ఫీట్లు కూడా వారి ప్రాణాలమీదకు తెస్తున్నాయని హెచ్చరిస్తున్నారు. మార్కెట్లో దొరుకుతున్న అత్యధిక సీసీ ఇంజన్ సామర్థ్యం కలిగిన బైక్లు, స్పోర్ట్స్ బైక్స్తో ఇరుకు రోడ్లు, రద్దీగా ఉన్న దారుల్లో మితిమీరిన వేగంతో దూసుకుపోతున్న క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితి కనిపిస్తుంది.

**ఈ ప్రాంతాల్లో వెరీ డేంజర్ జోన్ లుగా...**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో పలు ప్రాంతాలు అత్యంత ప్రమాదకర పరిస్థితిని తలపిస్తున్నాయి.. గౌతమీ నదిపై నిర్మించిన యానం ఎదురులంక వారధి ప్రమాదాలకు కేంద్రంగా నిలుస్తోంది.. ఇక్కడ గడిచిన నాలుగు నెలల కాలంలో ఆరు ప్రమాదాలకు పైగా జరిగాయి. అదేవిధంగా జొన్నాడ వంతెన పై కూడా ఇదే స్థాయిలో ప్రమాదాలు జరుగుతున్నాయి. 216 జాతీయ రహదారి నిత్యం రక్తమోడుతోంది. రాజోలు, అమలాపురం, ముమ్మిడివరం, తాళ్లరేవు వరకు పదుల సంఖ్య లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అంబాజీపేట- రావులపాలెం రోడ్డు డేంజర్ జోన్ లో కనిపిస్తుంది.. తరచూ ఈ రోడ్డు పై ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక గ్రామాలను అనుసంధానం చేసే రోడ్లలో నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే కనిపిస్తుంది.. ఈ ప్రమాదాలలో అసువులు భాస్తున్న వారిలో ఎక్కువగా శిరస్త్రాణం ధరించని పరిస్తితిలో దుర్మరణం పాలైన పరిస్థితి ఉందని సంఘటన జరిగిన తీరు ను బట్టి అర్థమవుతుంది..

## చట్టబద్ధతకు అనుగుణంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ నుంచి) భూహక్కు పత్రాలను అందజేయడంలో సమన్వయంతో పనిచేయాలన్నారు. తదుపరి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీ సర్వే పనులు సమర్థవంతంగా చేపడుతూ జగనన్న భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ సర్వే లో రైతులు, భూ యజమానులు భూ హద్దులు కొలతల పై చిన్నచిన్న అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని వాటిని కూడా పరిష్కరించే దిశలో వాస్తవాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్తులో సివిల్ తగాదాలు కూడా ఉత్పన్నమయ్యే అవకాశం లేదని ఆయన తెలిపారు. సీసీఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మాట్లాడుతూ రీసర్వే చేపట్టే విదానంలో సమగ్రంగా రికార్డులను తనిఖీ చేసి ఆమేరకు నిర్ణయం తీసుకోవలన్నారు. ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి తనిఖీల సందర్భంలో పర్యవేక్షణా భాద్యతలను నిబద్ధతతో పాటించాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరు డా. కె. మాధవీలత తొలుత రీసర్వే ప్రాంతీయ సమీక్షా సమావేశానికి హాజరైన ఉన్నతాధికారులను, ఇతర జిల్లా కలెక్టరులకు, జాయింట్ కలెక్టర్లకు, ఇతర అధికారులకు ఆహ్వానం పలికారు. అనంతరం సమీక్షలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకలెక్టరు డా.కె. మాధవీలత, జాయింట్ కలెక్టరు ఎన్.తేజ్ భరత్ లు జిల్లాలో అమలు జరుగుతున్న రీసర్వే పై వివరాలు అందజేశారు. జిల్లాలో 272 గ్రామ పంచాయితీల పరిధిలో 605332 ఎకరాల విస్తీర్ణం ఉందని, పేజ్ -1 లో 44 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసామన్నారు. ఇందులో భాగంగా 19865 జెబిహెచ్ పట్టాలకు గాను 18690 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబందించి 2768 అర్జీలకు గాను 2300 పరిష్కరించామన్నారు. తప్పుగా నమోదైన ఖాతాకు సంబందించి 1967 వచ్చాయని వాటిని నూరు శాతం పరిష్కరించామన్నారు. పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 654 వచ్చాయని వాటిని పరిష్కరించామన్నారు. భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబందించి వచ్చిన 206 అర్జీలను పరిష్కరించామన్నారు. కాకినాడ జిల్లాకలెక్టరు డా.కృతికా శుక్లా, జాయింట్ కలెక్టరు ఇలాక్కియా లు కాకినాడ జిల్లాలో అమలు జరుగుతున్న రీసర్వే పై వివరాలు తెలుపుతూ జిల్లాలో 413 గ్రామ పంచాయితీల పరిధిలో పేజ్ -1 లో 207 గ్రామాలకు గాను 128 గ్రామాల్లో రీ సర్వే పనులు పూర్తి చేసామన్నారు. ఇందులో భాగంగా 49658 జెబిహెచ్ పట్టాలకు గాను 46223 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబందించి 110 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వే తదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబందించి 120 పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 120 వచ్చాయని వాటిని పరిష్కరించామన్నారు. భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబందించి వచ్చిన 120 అర్జీలను పరిష్కరించామన్నారు. డా. బిఆర్ అంబేద్కర కోనసీమ జిల్లాకలెక్టరు హిమాన్స్ శుక్లా, జాయింట్ కలెక్టరు హెచ్ ఎం, జ్ఞాన్ చంద్ లు కోనసీమ జిల్లాలో అమలు జరుగుతున్న రీసర్వే పై వివరాలు తెలుపుతూ జిల్లాలో 7 మండలాల పరిదిలోని 52 గ్రామాలు, 121 హాబిటేషన్స్ కు చెందిన గ్రౌండ్ ట్రూతిగ్ పనులు పూర్తి చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబందించి 62 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వే తదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబందించి 65, పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 66, భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబందించి వచ్చిన 66 అర్జీలను పరిష్కరించామన్నారు. ఏలూరు జిల్లాకలెక్టరు వి. ప్రసన్న వెంకటేష్ ఏలూరు జిల్లాలో అమలు జరుగుతున్న రీసర్వే పై వివరాలు తెలుపుతూ జిల్లాలో 689 గ్రామ పంచాయితీల పరిధిలో పేజ్ -1 లో 80 గ్రామాలలో రీ సర్వే పనులు పూర్తి చేసామన్నారు. ఇందులో భాగంగా 24506 జెబిహెచ్ పట్టాలకు గాను 20385 పంపిణీ చేశామన్నారు. మ్యూటేషన్ కు సంబందించి 2836 అర్జీలు పరిష్కరించామన్నారు. రీ సర్వే తదుపరి క్లరికల్ తప్పిదాలకు సంబందించి 526, పాత సర్వే నెంబర్లలో తప్పులను సరిదిద్దే ప్రక్రియలో వచ్చిన 161 వచ్చాయని వాటిని పరిష్కరించామన్నారు. భూమి కొలతలలో అసమతుల్యత(మిస్ మ్యాచ్) సంబందించి వచ్చిన 323 అర్జీలను పరిష్కరించామన్నారు. సమావేశంలో నాలుగు జిల్లాల రెవెవిన్యూ సర్వే శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# ఉపాధి కూలీల సగటు వేతనాలలో జిల్లా మొదటి స్థానం..

**డ్వామా పిడి మధుసూదన్ రావు..**

**అంబాజీపేట, జనవరి 24, ప్రభాతవార్త..** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీల సగటు వేతనాలలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉందని డ్వామా పీడీ పి.మధుసూదనరావు చెప్పారు. మండలంలోని గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం,మాచవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసూదన రావు విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో సగటు వేతనం రోజుకు రూ.244లు కూలీలకి చెల్లిస్తున్నామన్నారు. 1.57లక్షలు జాబ్ కార్డులు ఉన్నాయని,వాటిలో 9237 మంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారన్నారు. 111 ఎకరాల కొబ్బరి తోటల్లో 1872 మంది కూలీలు కొబ్బరి చెట్లకు పల్లాలు ఏర్పాటు చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఒక కొబ్బరి చెట్టు చుట్టూ పల్లాలు ఏర్పాటు చేయడానికి సగటున రూ.2.57లు వర్తిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకంలో జిల్లా వ్యాప్తంగా 47.72 లక్షల పనిదినాలను రూ.114.68 కోట్లతో వివిధ రకాల పనులను చేయిస్తున్నామన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 90 రోజులు పనిదినాలను కల్పించామని రోజు వేతనంగా రూ.257లు ఉపాధి కూలీకి చెల్లిస్తామన్నారు. అంతకుముందు ఉపాధి కూలీలు, మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఉపాధి కూలీల మస్తర్లుతో పాటు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అడిగిన ప్రతీ ఒక్కరికి పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.శ్రీనివాస్, శాంతికళ, శ్రీనివాసరావులకు సూచించారు. పీడీ వెంట ఏపీఓ అడపా శ్రీ వెంకటకృష్ణ, టీఏ జే.జి.నాగరాజులు ఉన్నారు.



# ఇంతకీ ఎవరా నాయకుడు..?



**అల్లవరం, జనవరి 24, ప్రభాతవార్త:** అల్లవరం మండలంలో సంక్రాంతి సందర్భంగా జరిగిన కోడిపందేల నిర్వాహణకు సంబందించి వసూళ్లకు పాల్పడిన సొమ్ము మాయంపై ప్రభాతవార్త 'నొక్కేన సొమ్ము ఎక్కడ నాయకా.!' వార్త కథనానికి మండలంలో తీవ్రంగా చర్చ జరిగింది. ఇంతకీ ఎవరా నాయకుడు, ఏమా కథ అనే దానిపై అనేక మంది ఆరాతీశారు. అయితే వసూళ్ల తంతు తెలిసిన వారు మాత్రం వార్త కథనం వాస్తవమేనని వాట్సాప్ల వేదికగా చర్చించుకున్నట్లు తెలుస్తోంది. కోడిపందేల బరులకు సంబందించి మండలంలో సేకరించిన సొమ్ములు, గుండాట నిర్వాహకుల వద్దనుంచి తీసుకున్న సొమ్ములు కలిపి బాగానే రాబట్టారని, అయితే అవి ఎవ్వరికోసమైతే పక్కనెట్టామని చెప్పుకొచ్చారో వారికి అసలు ఇవ్వనేలేదని సొంత పార్టీకు చెందిన వారే చెప్పుకోవడం గమనార్హం.

## గ్యాస్ పైపులైన్తో నష్టపోతాం



**యు. కొత్తపల్లి, జనవరి 24 (ప్రభాతవార్త) :** తమ పొలాల్లో నుంచి గ్యాస్ పైపులైన్ వేయడం వలన నష్టపోతామని గోర్స రైతులు మంగళవారం డిప్యూటీ తహశీల్దారు శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పొలాల్లో నుంచి గ్యాస్ పైపులైన్ వెళ్లడం వలన చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుంది. విలువైన భూముల్లో పైపులైన్ కారణంగా మిగిలిన భూమికి విలువ కొల్పోతాము. అంతేకాకుండా నివాస గృహాలు పక్కనే పైపులైన్ వెళ్లడం వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉండడంతో పైపులైన్ నిర్మానానికి అభ్యంతరం చెబుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్.ఎన్ రాజు, పెడిరెడ్ల కాశీ, కొఠాని సూరిబాబు, వి. సత్యన్నారాయణ తదితరులు ఉన్నారు

## సామాజిక బాధ్యతతో వాహనాలు నడపాలి : ఎంపీ అనురాధ




**అమలాపురం, జనవరి 24, ప్రభాతవార్త:** వాహనాలు నడిపేవారు,ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా రవాణా శాఖ జారీ చేసే మార్గదర్శకాలు పాటించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు తమ వంతుగా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ లో రహదారి భద్రతవారో త్సవాలు ముగింపు సభ ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణం కోసం రహదారి భద్రతా చర్యలు తప్పని సరిగా పాటించాలన్నారు .చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోయే అవకాశం, ప్రమాదం ఉందని తెలిపారు. కుటుంబ%శీ%లో సంపాదనపరుడైన వ్యక్తి మరణిస్తే అతనిపై ఆధారపడిన కుటుంబ%శీ% రోడ్డున పడుతు%శీ%దన్నారు. సురక్షి తమైన ప్రయాణం కోసం ప్రజల్లో చైతన్యం పెరగాల్సి ఉందన్నారు. రహదారి భద్రతపై ముఖ్యంగా యువతకు అవగాహన కల్పిం చాల్సిన అవసరముందన్నారు. జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ఈ ఏడాది జనవరి 18-24వ తేదీ వరకు 34వ రహదారి భద్రతా వారోత్సవాలను నిర్వహించామన్నారు.రవాణా, ట్రాఫిక్, పోలీస్, విద్య శాఖలు సంయుక్తంగా పాఠశాలలు, కళాశా లల్లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు తదితర విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి రహదారి ప్రమాదాన్నీ క్షుణ్ణంగా విశ్లేషించి, కారణాలు తెలుసుకోవాలని ఇందుకు ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ యాప్లో వివిధ శాఖలు నమోదు చేసిన వివరాలను సంయుక్త తనిఖీ బృందాలు వినియోగించుకోవాలన్నారు. కొన్ని సందర్భాలలో అమాయకులు ప్రమాదాలలో బలి అయిపోతారని అటువంటి సంఘ టనలకు తావు లేకుండా వ్యవహరిం చాలన్నారు. ఆర్టీవో అశోక్ ప్రతాప్ రావు మాట్లాడుతూ మానవ తప్పిదాలు రోడ్ల స్థితిగతులు వాహన కండిషన్ వాతావరణ పరిస్థితులు, మెంటల్ కండిషన్ మద్యం సేవించి వాహనం నడపడంవల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన వెల్లడించారు. వాహనాలు నడిపే వారికి గౌరవభావం పాజిటివ్ దృక్పథం సంయమనం కూడా అవసరమని ఆయన స్పష్టం చేశారు. చివరిగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి నాయుడు,ఆటో యూనియన్ అధ్యక్షుడు సత్తిరాజు, ఆర్టీసీ డిఎం సత్యనారాయణమూర్తి, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి,ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆటో డ్రైవర్లు,వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# వృథా షాపింగ్ వద్దు !

కొంతమందికి షాపింగ్ చేయడానికంటూ ప్రత్యేకంగా సందర్భం అక్కర్లేదు. కనిపించిందల్లా కొనేస్తారు. అందులోనూ పండగల సీజన్ రానే వచ్చింది. ఇలాంటప్పుడు డబ్బు వృథా కాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించండి.

- షాపింగ్‌లో దుస్తులు కొనేవాళ్లే ఎక్కువ ఎప్పటి ట్రెండ్ అప్పటిదే. అందుకే అవసరానికి మించి కొనడం అంత మంచిది కాదు. మీ బడ్జెట్ దాటకుండా కొనాలంటే మీ అవసరాలకు పోనూ ఎంత ఖరీదులో కొనాలనుకుంటున్నారో అంతే తీసుకెళ్లండి. అప్పుడు ఒక రూపాయి తక్కువకే కొనగలరు కానీ.. దాటే ప్రసక్తి ఉండదు.
- కొందరు షాపింగ్‌కి వెళ్లారు. కానీ ఏం కొనాలో స్పష్టత ఉండదు. అలాంటి వారిలో మీరూ ఉన్నారా? షాప్‌కి వెళ్లడనికి ముందే.. ఓ సారి బీరవా తెరిచి చూడండి.. ఏఏ రంగుల దుస్తులు ఉన్నాయి. ఇప్పుడు అవసరం ఏంటి. ఎంత మొత్తంలో కొనుగోలు చేయాలనుకుంటున్నారు.. ఇలా అన్ని విషయాలపై ఓ ఆలోచన ఉంటే షాపింగ్ భారం కాదు. కొత్తరకాల్నీ తీసుకోవచ్చు.
- ఒత్తిడిగా ఉన్నప్పుడో, చివరి నిమిషంలో హడావిడిగా ఏవో ఒకటి అనుకుని షాపింగ్ చేయడం మంచిది కాదు. దీనివల్ల మీరు కొనుక్కున్న వాటిపై సంతృప్తి ఉండదు. మీ వెంట మంచి అభిరుచి కలిగిన వారు ఒక్కరినైనా తోడు తీసుకువెళ్లండి ఫలితం ఉంటుంది.
- . చాలామంది దుస్తులను కొనేప్పుడు వాటికి ఇచ్చే రాయితీలను దృష్టిలో పెట్టుకునీ కొనుక్కుంటారు. దానికంటే ముందు అవి ఎంత నాణ్యంగా ఉన్నాయి. అవి ఏ మేరకు నప్పుతాయి అన్న విషయాలను మాత్రం గమనించుకోండి. ఇది మీకెంతో మేలు చేస్తుంది. అంతేకాదు.. ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తే అదనపు ఛార్జీలు ఎంతవుతున్నాయో లెక్కేసుకోండి. అదే దుకాణానికి వెళ్తే.. రానూ, పోనూ ఛార్జీలూ ఇతరత్రా ఖర్చులనూ పరిశీలించండి. అప్పుడు అర్థమవుతుంది. ❑

# సవాళ్లకెదురొడ్డితేనే విజయం

కొంత మంది మహిళలకు ఇంటి బాధ్యతల్లో కాస్తంత వెసులుబాటు దొరికింతే వ్యాపారవేత్తగా నిలవాలనే కలను సాకారం చేసుకోవడానికి నచ్చిన రంగంలోకి వెళ్లతారు. తీరా అక్కడ ఊహించని సవాళ్లు ఎదురవడంతో అడుగెలా వేయాలో అర్థంకావు. ఇలాంటి పరిస్థితులనెలా దాటాలో నిపుణులు సూచిస్తున్నారిలా..



మహిళలు వ్యాపారంలో స్థానాన్ని దక్కించుకోవడం అంత సులువు కాదంటున్నా అధ్యయనాలు. నేషనల్ ఎకనామిక్ సర్వే ప్రకారం దేశంలో 14 శాతం వ్యాపారాలను మాత్రమే మహిళలు నిర్వహిస్తున్నాట్లు తేలింది. కాలు మోపాలనుకున్న దశల నుంచే మహిళలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నట్టు ఈ సర్వేలో వెల్లడైంది. మొదట లింగ వివక్ష, పక్షపాతం వంటి అడ్డంకులను దాటాలి. సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని నిరూపించుకోవడానికి సామర్థ్యాలు పెంచుకోవాలి. మరో ప్రధాన సమస్య ఆర్థిక పక్షపాతం. పట్టుబడిదారులు మగవారిని నమ్మినంతగా మహిళలపై నమ్మకం ఉంచరని కూడా అధ్యయనాలు తేల్చాయి. దీన్నుంచి గట్టెక్కా లంటే. చిరు వ్యాపారాలు చేయడమో, లేదా ప్రభుత్వ పథకాల ద్వారా రుణా న్ని పొందడానికో ప్రయత్నించొచ్చు. ఆలోచనను ఆచరణ లోకి తీసు కొచ్చేటప్పుడు ప్రణాళికబద్ధంగా అడుగులేస్తే విజయం ఖాయం.

**సమన్వయం..** మనం వ్యాపారంతో పాటు ఇంటినీ సమన్వయం చేయాల్సి ఉంటుంది. పిల్లల చదువు, వంట వంటివన్నీ సమయానుసారం పూర్తి చేయాలి. వ్యాపారవేత్తగా ఏకాగ్రత చూపడానికి సమయం సరిపోదు. దీంతో రెండు పడవలపై ప్రయాణంలా అనిపించొచ్చు. పరిష్కారంగా ఇంటి పనిలో కుటుంబ సభ్యులనూ భాగస్వాములను చేయాలి. వ్యాపారంలో మెంటర్ సాయం తీసుకోవాలి.

**కొత్త పాఠాలు..** పిల్లల స్కూల్ ప్రాజెక్టు చేయించడంలో తల్లిగా ఎంత కష్టపడతామో, వ్యాపారవేత్తగా క్లైంట్ ప్రెజెంటేషన్స్ రూపొందించడం లోనూ అంతే శ్రమపడాలి. అవతలి వారిని మెప్పించ లేకపోతే తిరిగి ప్రయత్నించాలే కానీ వెనుకడుగు వేయకూడదు. ఒకసారి నిరాశను మనసులో వస్తే అది ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉంది. వ్యాపారవేత్తగా నిలబడాలనే లక్ష్యాన్ని చేరుకోవడానికి వైఫల్యాల నుంచి కొత్త పాఠాలను నేర్చుకుంటూ ముందడుగు వేయాలి. అప్పుడే పోటీ ప్రపంచంలో మనం అనుకున్నది సాధించి చూపగలం. ❑

## చెలి చిట్కా

నిల్వ ఉంచిన బియ్యం పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి పుదీనా ఆకులను ఎండబెట్టి మెత్తని వస్త్రంలో వేసి మూట కట్టి.. దాన్ని బియ్యం డబ్బాలో పడేస్తే సరి.



# భవిష్యత్ ఇంధన అవసరాలకు..

పెట్రోల్ వంటి సహజ ఇంధన వనరులు అయిపోతే మన భవిష్యత్తేంటి? అందుకే ప్రత్యామ్నాయ వనరుల కోసం ప్రపంచ వ్యాప్తంగా పరిశోధనలు సాగుతున్నాయి. ఆ కోవలోనే తక్కువ ఖర్చుతో తయారయ్యే బ్యాటరీని తయారు చేసి రాష్ట్రపతి పురస్కారాన్ని అందుకున్నారు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.సుజాత.



నేను పుట్టింది తిరువనంతపురంలోనే అయినా.. పెరిగింది కన్యాకుమారి జిల్లాలోని తిరునంతికర అనే గ్రామంలో. నాన్న కేజి చంద్రశేఖరన్ నాయర్ ప్రముఖ రచయిత, అనువాదకులు, అమ్మ సరోజిని, ఇస్రో మాజీ ఛైర్మన్ మాధవన్ నాయర్‌కు స్వయానా చెల్లెలు. డిగ్రీ వరకూ ప్రభుత్వ పాఠశాల, కాలేజీల్లోనే చదివా. పుణె విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ కెమిస్ట్రీ, బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి పిహెచ్‌డి చేశా. ఆ తర్వాతే ఇస్రోలో నా కెరియర్ మొదలయ్యింది. మావారు వివి గోపినాథ్ రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి. మా అమ్మాయి మీరా అమెరికాలో యూనివర్సిటీ ప్రొఫెసర్. అబ్బాయి గోకుల్ యుకెలో పరిశోధకుడు.


**ఆవిష్కరణలో అద్భుతం....** 1986లో తిరువనంతపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో ఉద్యోగినిగా చేరా. లోహాలకు తుప్పు రాకుండా. వాటిపై వేసే రక్షణ పూతల తయారీ నా మొదటి పరిశోధనాంశం. దాని తర్వాతే ఐఆర్‌ఎస్-పి3 ఉపగ్రహం కోసం బ్యాటరీ తయారీ బృందంలోకి వెళ్లాను. ఈ బ్యాటరీని పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించాం. ఆ ప్రాజెక్ట్ బాధ్యత తీసుకున్న డాక్టర్ ఇళంగోవన్ గురువుగా నన్ను ముందుండి నడిపించారు. నా ఆసక్తిని గమనించి ఆయన కీలక బృందంలో బాధ్యతలు అప్పగించారు. ఇన్సాట్-4 సిఆర్ ఉపగ్రహంలోనూ మా బ్యాటరీ పరిశోధనలు ఉపయోగపడ్డాయి. తర్వాత వాణిజ్య అవసరాలకే బ్యాటరీల వినియోగం పెరుగుతూ రావడంతో మా పరిశోధనలు కీలకంగా మారాయి. ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు బ్యాటరీల ధర, పరిమాణాన్ని తగ్గించేందుకు.. సూపర్ బ్యాటరీ కెపాసిటర్ సాంకేతికతను అభివృద్ధి చేశాం. దీనికి పేటెంట్‌నీ సాధించాం. ఈ సాంకేతికత అమలైతే ఈ-వాహాల బ్యాటరీల ధరలు రూ.2.5 లక్షల నుంచి రూ.27 వేలకు తగ్గించవచ్చు. ఈ ఆవిష్కరణకే డాక్టర్ ఇళంగోవన్‌తో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ ఏడాది నేషనల్ ఎనర్జీ ఇన్నోవేషన్ పురస్కారం అందుకున్నా. ప్రస్తుతం ఎనర్జీ సిస్టమ్ సైన్సు విభాగానికి అధిపతిగా ఉన్న నాకు మా బృంద సహకారం ఉండబట్టే ఈ ఆవిష్కరణలో సవాళ్లని తేలిగ్గా పరిష్కరించుకోగలిగాం. ఇక రాష్ట్రపతి పురస్కారం అందుకున్న క్షణాల గురించి మాటల్లో చెప్పలేను. ఇన్నేళ్ల బాధను, కష్టాలను మరిపించింది అవార్డు.



**భవిష్యత్ లక్ష్యాలు....** భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని పరిశోధనలు చేస్తున్నాం. ప్రస్తుతం ఉన్న లిథియం అయాన్ బ్యాటరీల కన్నా రెట్టింపు సామర్థ్యంతో పనిచేసే లిథియం-సల్ఫర్ బ్యాటరీలపై పరిశోధిస్తున్నాం. అంతకంటే ఎక్కువగా వ్యర్థాలు, ఖర్చు తగ్గించేందుకు బ్యాటరీల రీసైక్లింగ్‌పైనా మా పరిశోధనలు సాగుతున్నాయి. ❑

# శీతాకాల మిఠాయి

ధనుర్మాసం మొదలుకుని ఎండలు ముదిరే వరకూ ఉత్తరాంధ్ర, ఉత్కళ ప్రాంతాల్లో ఏ దుకాణంలో అయినా లభించే ఈ మిఠాయికి భలే గిరాకీ. శీతాకాలపు మిఠాయిలుగా కూడా ఈ వంటకాన్ని పిలుస్తారు. ఒడిశా ప్రాంతంలో ఈ సమయంలో ధనుయాత్ర అని చేస్తారు. ఈ వేడుకప్పుడు వేయించిన పేలాలు, బెల్లం, కొబ్బరి, జీడిపప్పు, యాలకులు వేసి ఈ వంటకాన్ని చేస్తుంటారు.



'ఒడిశాలో 'ధనుమువాన్' అని పిలిచే ఈ వంటకం తెలుగులో ధనుర్మువ్వలుగా మారింది. పంటలు చేతికొచ్చే సమయంలో బలవర్ధకమైన పోషకాహారంతో చేసిన వంటకం ఇది. ఇప్పుడు వీటిని తింటే ఏడాదిపొడవునా వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవడానికి కావాల్సిన పోషకాలని ఈ వంటకం అందిస్తుందని మన పూర్వీకులు నమ్మేవారు. అందుకే ధనుయాత్రలో ఇది ప్రత్యేకం అంటారు చెఫ్ అజయ్ సాహో.



**హృదయాకారంలో....** హృదయాకారంలో అందంగా కనిపించే ఈ మువ్వ చెక్కీలను శ్రీకాకుళం ప్రాంత వాసులు బంధు మిత్రులకు, వియ్యాల వారికి వీటిని అందించి మైత్రిని పదిలపరచుకుంటారు. ఈ మిఠాయిని 'గుడియా' సామాజికవర్గం వారు ఎక్కుగా తయారు చేస్తుంటారు. ఒకప్పుడు వీటిని తయారు చేసే సంస్థలు ఒడిశా, బ్రహ్మాపురకే పరిమితం కాగా, ఇప్పుడు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పరిసర ప్రాంతా ల్లోనూ రూపుదిద్దుకుంటున్నాయి. మార్చిలోగా సుమారు రూ.50 కోట్ల వ్యాపారం జరుగుతుందంటే, వీటికి ఉన్న ఆదరణ అర్థం చేసుకోవచ్చు. వీటి తయారీలో మొదట కొత్తధాన్యం వేయించి, పేలాలు తయారు చేస్తారు. అనంతరం పంచదార పాకంలో పేలాలు వేసి వివిధ ఆకృతుల్లో చెక్కీలుగా మారుస్తారు. వాటికి కొబ్బరి, కిస్‌మిస్, జీడిపప్పు, ఖర్జూరాలను చక్కగా సృజనాత్మకత మేళవించి అతికించి ప్యాకింగ్ చేస్తారు. నేతితో పాటు, రుచికోసం సుగంధద్రవ్యాలను వేసిన వీటిని కిలో రూ.500 వరకూ అమ్ముతారు. సాధారణ రకాలయితే రూ.140-180కు విక్రయిస్తామని తయారీదారులు చెబుతున్నారు. ❑



# జ్ఞాపకశక్తి మాయం!


ప్రతీది మర్చిపోవడం, అయోమయం, దేనిమీదా దృష్టి పెట్టలేకపోవడం, దిగులుతో ఇబ్బంది పడటం.. ఈ పరిస్థితినే 'బ్రెయిన్‌ఫాగ్' అంటారు. స్త్రీలలో మెనోపాజ్ సమయంలో ఎక్కువగా ఎదురయ్యే ఈ సమస్య కెరియర్‌కీ సవాల్‌గా మారుతుందంటోంది మెల్‌బోర్న్‌లోని మెనాస్ విశ్వవిద్యాలయ అధ్యయనం. ఇందులో ఇంకా అనేక ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. నెలసరులు పూర్తిగా ఆగిపోయిన దశలో దాదాపు సగం మంది జ్ఞాపకశక్తి సమస్యలతో బాధపడుతున్నారట. చాలామందికి ఎదుటివ్యక్తి పేరు కూడా చప్పున స్ఫురణకు రాదు సతమతమవుతూంటారట. ఈ సమస్యలు పని వాతావరణంలో ఉత్పాదకతని దెబ్బతీయడంతోపాటు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తాయట. అండాశయాలు విడుదల చేసే ఒక రకం హార్మోన్ విడుదల ఆగిపోయి అది మెదడుపై ప్రభావం చూపించడమే ఈ పరిస్థితికి కారణం అంటున్నారు అధ్యయనవేత్తలు. దీన్నుంచి ఉపశమనానికి.. ముందు నుండే రోజూ ధ్యానం చేయడం, అనవసర మందుల వాడకాన్ని తగ్గించుకోవడం మార్గాలని సూచిస్తున్నారు. ❑



# గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే..

**ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యల్ని తగ్గించుకోవడం, పిసిఓఎస్‌ను అదుపు చేసుకోవడంతోపాటు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.**

- వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తక్కువని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లో భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరనికి కొస్త శ్రమ కలిగించినా చక్కటి ఫలితం ఉంటుంది.
- గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ క్రమంలో ఎత్తును బట్టి ఎంత బరువు (బిఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బిఎంఐ ఎంతో తెలుసుకొని.. మీరు బరువు పెరగాలా, తగ్గాలా. దాని కోసంఎలాంటి ఆహార నియమాలు పాటించాలి?, ఎలాంటి వ్యాయామాలు చేయాలి?



వంటి విషయాలన్నీ నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బిఎంఐని అదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 32 శాతం తగ్గుతుందట.
- రక్తంలో చక్కెర స్థాయులు బిపి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం వల్ల ఏమైనా హెచ్చుతగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.
- చిరుతిండ్లు, నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమేః కానీ వాటిని అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టేయడం మంచిదంటున్నారు నిపుణులు.
- శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకే చోట కూర్చుండిపోయే వారికి గుండె జబ్బులు మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని చెబుతున్నాయి. అధ్యయనాలు కాబట్టే శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.
- మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి.

ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచమే కాదు.. ప్రత్యుత్పత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు ఇతర అనార్యోగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తాయి. కాబట్టి వీటిని గుర్తుపెట్టుకొని పాటిస్తే గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు. ❑

# వాగ్దేవి నమో నమః

ఆధ్యాత్మికం

సరస్వతీ దేవికి వాగ్దేవి అని మరో పేరు చదువుల తల్లిగా మనకు బాగా తెలుసు. సరస్వతీ దేవి అపారా జ్ఞానవంతురాలు చక్కని చదువు ఉంటే అన్ని సమస్యలు తీరతాయని పండితుల బాషణ. సరస్వతీ దేవి కటాక్షం కలగాలంటే నిత్యం ఆ తల్లి ప్రార్థన అలవర్చుకోవాలి. తద్వారా ఓ నీతివంతమైన క్రమబద్ధమైన ప్రణాళికతో కూడిన జీవితం అలవడుతుంది. సుందరమైన ఆ తల్లిచిత్రం చూడగానే ఓ మంచి భావం పుట్టుకొస్తుంది. శేష వస్త్రాలు ధరించి బంగారు పీఠంపై ఆసినురాలయిన తల్లి ఓ చేతిలో వీణ మరో చేతిలో పుస్తక ధారణ, పాదాల దగ్గర హంసుండటం చూస్తే ఆ తల్లి బహు ప్రజ్ఞవంతురాలు అనే భావన కలుగుతుంది. ప్రతి గృహంలో సరస్వతీ దేవి చిత్ర పటం ఉంటే ఆ గృహాలలో చదువులకు కొరత ఉండదు నేడు చాలా మంది పసిపిల్లలకు అక్షరా భ్యాసం బాసరలో సరస్వతీ దేవి విగ్రహం ముందు చేయుట కద్దు. ఆ తల్లి సమక్షంలో అక్షర జ్ఞానం జరిగితే ఎనలేని ప్రజ్ఞ పిల్లలకు అలవడుతుందని ఓ నమ్మకం, విశ్వాసం బాసర వెళ్లలేని వారు వారి గృహాలలోనే ఓ పెద్ద పాత్రలో బియ్యం పోసి, వాటి ముందు సరస్వతీ దేవి చిత్ర పటం ఉంచి చక్కగా అలంకరించి, భక్తి శ్రద్ధలతో పిల్లలకు 'అ, ఆ'లు దిద్దుసద్దుంటారు. ఓ వైపు పురోహితుడు మంత్రోచ్చారణ జరుగుతుండగా, మరో వైపు పిల్లలకు ఆ దేవి కటాక్షం ఉండాలని కోరుకుంటారు. తల్లి దండ్రులు, సరస్వతీ దేవి అందరిని కరుణించే దయా మాత ప్రతి దినం సరస్వతీ దేవి శ్లోకం లేదా 'సరస్వతీ నమస్తుభ్యం' అని మనసులో ఆనుకుంటే కూడా అపార విజ్ఞాన సంపదలు మనకు కలుగుతాయి. కలువ పుష్పంపై వీణ వాయిస్తూ చక్కటి రాగాలాపన చేసిది ఆ సరస్వతీ మాతనే మాఘ శుద్ధ పంచమి రోజు సరస్వతీ దేవి జన్మదినం దీన్నే వసంత పంచమి శ్రీపంచమీ అని కూడా పిలుస్తారు. సరస్వతీ దేవికి మరో పేరు వాగ్దేవి మన వాక్కు మన ప్రవర్తన, జీవన శైలి అంతా ఆమెకు అవగాహన ఉంటుంది. సమస్యలకు కృంగిపోకుండా ఆ దేవి స్మరణ విశేషమైన ఫలం కలుగుతుంది. బుద్ధి, జ్ఞానం అంతా ఆ దేవిలోనే విక్షిప్తమై ఉన్నాయి సరస్వతీ దేవి కటాక్షంతోనే సమస్త విజ్ఞానం అలవడుతుంది. విజ్ఞానం, విద్య ఎక్కడ ఉంటుందో అక్కడ డబ్బు పుష్కలంగా వస్తుంది. విద్య శోభిస్తే లక్ష్మి మనవెంట ఉంటుంది. అందుకే చదువుల తల్లి అనుగ్రహం ఉండాలంటారు. నేడు మేదో సంపన్నులకు అపారా జ్ఞానం కలవారిని చదువుల తల్లి వారిని కరుణించిందని అటువంటి వారిని సరస్వతీ పుత్రుడు సరస్వతీ పుత్రిక అని పిలువడం చూస్తూనే ఉన్నాం. చక్కటి తైల వర్ణ చిత్రం గృహంలో ఉంచి పూజిస్తే ఆ వాగ్దేవి కరుణ ఉంటుంది. వాగ్దేవి నమో నమ అని తలుస్తుంటే చాలు దేవి ఆశిస్సులు ఉంటాయి. అందుకే నేడు పరీక్షల సమయంలో ప్రతి విద్యా సంస్థ ముందుగా సరస్వతీ దేవి పూజ గావించి, దేవి ఆశిస్సులు తీసుకుంటారు. అదే వారి విజయానికి సూచిక ఏదో మొక్కు బడిగా సరస్వతి దేవి పూజ చేశాం. మాకు విజయం వస్తుంది అని మూఢ భావంతో కొందరు ఉంటారు అటువంటి మూఢ భావాలను ఆ తల్లి దగ్గరకు తీసుకుపోరాదు. అటువంటి హియమైన వాటికి విలువ ఉండదు. ప్రతి రోజు ఉదయ కాలం రేడియోలో వచ్చే సంగీత సుప్రభాతం వింటే దాలు దుష్ట శక్తులు పారిపోయి శుభం కలుగుతుంది. ప్రతి ఒక్కరూ శుచిగా ఆ దేవిని మనసులో స్మరించుకుని క్రమశిక్షణతో చదువు కుంటే ఉత్తమ ఫలితాలు సాధిస్తారు.

**- కనుమ ఎల్లారెడ్డి**

# నీది నాది కాదు.. మనది !

**సంసారమన్నాక మనస్పర్థలు, గొడవలు సహజమే! అయితే దంపతుల్లో ఎవరో ఒకరు రాజీపడి వీటిని సద్దుమణిగేలా చేస్తేనే కాపురం సజావుగా ముందుకు సాగుతుంది. కానీ ఇలా అర్థం చేసుకునే తత్వమున్న దంపతులు ఈ కాలంలో చాలా అరుదుగానే కనిపిస్తున్నారంటున్నారు నిపుణులు.**

ఇందుకు ఆర్థిక స్వాతంత్ర్యం, అసూయాద్వేషాలు, పురుషాధిపత్యం.. వంటివెన్నో కారణాలు కావచ్చు. అయితే వీటి కారణంగా ఇద్దరి మధ్య పలు విషయాల్లో వచ్చే చిన్న చిన్న భేదాభిప్రాయాలు అనుబంధాన్ని తెగే దాకా లాగుతున్నాయని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. మరి, ఇలా జరగకూడదంటే ఈ కాలపు దంపతులు కొన్ని విషయాలు దృష్టిలో ఉంచుకోవాలని చెబుతున్నారు రిలేషన్‌షిప్ నిపుణులు.

**ఓ మెట్టు దిగండి....** వివాహ బంధమంటే ఎన్నో బరువు బాధ్యతలతో కూడుకున్నాది. పెళ్లి కాక ముందు వరకు ఎలా ఉన్నా.. పెళ్లయ్యాక మాత్రం దంపతులిద్దరూ ఒకరికొకరు కొన్ని విషయాల్లో సర్దుకుపోవడం తప్పనిసరి! అయితే ఈ కాలపు దంపతుల్లో ఇది కొరవడుతోందని చెబుతున్నారు నిపుణులు. ఒకరి మాటలు-అభిప్రాయాలతో మరొకరు ఏకీభవించకపోవడం, పరిణతితో ఆలోచించలేకపోవడం.. వంటివే ఇద్దరి మధ్య గొడవలకు కారణమవుతున్నాయి. అయితే వీటిని ఇలాగే వదిలేస్తే అనుబంధానికే ముప్పు వాటిల్లచ్చు. కాబట్టి ఇలాంటి కలతల్ని దూరం చేసుకోవాలంటే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటేనే సాధ్యమవుతుంది. ఒకవేళ భార్యాభర్తలిద్దరిలో ఒకరు కాస్త మొండిగా ఉన్నా.. మరొకరు ఓ మెట్టు దిగితే తప్పులేదు. ఫలితంగా గొడవలూ సద్దుమణుగుతాయి. ఎదుటివారూ మీ ఓపికను అర్థం చేసుకొని వారి ప్రవర్తననూ క్రమంగా మార్చుకునే అవకాశాలుంటాయి.



**ఇద్దరిదీ.....** ఈ తరం దంపతుల్లో భేదాభిప్రాయాలు రావడానికి ముఖ్య కారణమేదైనా ఉంది అంటే అది డబ్బే అంటున్నారు నిపుణులు. ఇద్దరూ రెండు చేతులా సంపాదించడం, ఆర్థికంగా ఒకరిపై ఒకరు ఆధారడకపోవడం, పొదుపు-మదుపు విషయాల్లో ఎవరి నిర్ణయాలు వాళ్లు తీసుకోవడం వల్ల.. ఇద్దరి మధ్య దూరం అగాథంలా పెరిగిపోతోంది. ఒకానొక దశలో ఇది బయటపడి.. తెగతెంపుల దాకా వెళ్లినా ఆశ్చర్యపోనవసరం లేదు. అందుకే భార్యాభర్తలిద్దరూ ఎవరెంత సంపాదించినా, ఎంత ఖర్చు పెట్టినా, ఎంత పొదుపు చేసినా.. దాపరికం లేకుండా అన్ని విషయాలు పంచుకోవడం అత్యుత్తమం అంటున్నారు నిపుణులు. అలాగే ఆస్తులు కొన్నా, రుణాలు చెల్లించినా.. కలిసే పెట్టుబడి పెట్టడ వల్ల ఇద్దరూ బాధ్యతాయుతంగా వ్యవహరించే అవకాశముంటుంది. ఈ కలుపుగోలుతనమే ఆలుమగలిద్దరినీ శాశ్వతంగా కలిపి ఉంచుతుంది. ❑

# ప్రజల గుండెల్లో అస్తమించని పరిటాల రవి

18 యేళ్లైనా తరగని అభిమానం

- మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి కార్యక్రమం
- వెంకటాపురానికి పోటెత్తిన అభిమానులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు
- పరిటాల ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు
- నాన్నగారి (రవి) ఆశయ సాధన కోసం పని చేస్తామన్న పరిటాల శ్రీరామ్

**రామగిరి, జనవరి 24 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, దివంగత నేత పరిటాల రవీంద్ర అస్తమించి 18 ఏళ్లైనా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఇందుకు ప్రత్యేక ఉదాహరణ, ఆయన 18వ వర్ధంతి సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలే సాధ్యం. పరిటాల రవీంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం రామగిరి మండలం, వెంకటాపురం గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా నిరాడంబరంగా వర్ధంతి నిర్వహించాలని పరిటాల కుటుంబ సభ్యులు భావించారు. అయితే జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి అభిమానులు వస్తామని చెప్పడంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఉదయం పరిటాల ఘాట్ వద్ద పరిటాల శ్రీరామ్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన అభిమానులు ఘాట్ వద్ద నివాళులు అర్పించి, జోహార్ పరిటాల రవన్న అంటూ నినాదాలు చేశారు. ఉదయం 8 గంటల నుంచే జనం తాకిడి కనిపించింది. నందమూరి కుటుంబం నుంచి సినీ నటుడు తారకరత్నతోపాటు, శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పారీట అధ్యక్షులు బికె.పార్థసారథి, హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు నిమ్మల కిష్టప్ప, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్; మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పూల నాగరాజు, సవితమ్మ, ఇంకా పలువురు ప్రముఖులు తరలివచ్చారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కేవలం అనంతపురం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి అలాగే తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా అభిమానులు రావడం విశేషం. అభిమానులు భారీగా తరలి రావడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు కూడా చేశారు. పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.


పరిటాల రవికి నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు

**నాన్నగారి (రవి) ఆశయ సాధన కోసం పని చేస్తున్నాం.. పరిటాల శ్రీరామ్**

పరిటాల రవీంద్ర మరణించి 18 ఏళ్లు గడిచినా అభిమానం చెక్కు చెదరలేదని పరిటాల శ్రీరామ్ అన్నారు. ఈ స్థాయిలో జనం వచ్చి ఆయన ఘాట్ వద్ద నివాళులు అర్పించడం చూస్తే ఆయన జనంలో ఎంత బలంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన బ్రతికినన్ని రోజులు పేద ప్రజల పక్షాన, పెత్తందార్లు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారని శ్రీరామ్ అన్నారు. అలాంటి వ్యక్తి మన మధ్య లేక పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తనతోపాటు తమ కుటుంబ సభ్యులంతా పని చేస్తున్నామన్నారు. ఆయనపై ఇంత అభిమానం చూపుతున్న వారందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

**నందమూరి, పరిటాల కుటుంబాలు వేర్వేరు కాదు.. నందమూరి తారకరత్న:**

పరిటాల కుటుంబ, నందమూరి కుటుంబం వేర్వేరు కాదని సినీ నటుడు నందమూరి తారకరత్న అన్నారు. పరిటాల రవీంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన వెంకటాపురం వచ్చారు. శ్రీరామ్‌తో కలిసి ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవి కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా తారకరత్న మాట్లాడుతూ.. పరిటాల రవీంద్ర నాకు సోదర సమానుడన్నారు. ఆయన మాట్లాడిన మాటలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయన్నారు. ఆయనకు ముప్పు ఉన్న సమయంలో కూడా మాతో వచ్చి కలసి ఉన్నారని గుర్తు చేసుకున్నారు. అనంతపురంలో పలు సినిమా షూటింగ్‌ల సమయంలో వచ్చినప్పుడు ఆయన తమ దగ్గర ఉండి భోజనం చేసే వరకు వెళ్లే వారు కాదని, ఆయన చూపే ఆప్యాయత ఎప్పటికీ గుర్తుంటుందన్నారు. మరోవైపు తనకు ముప్పు ఉందని చెప్పినా మీకు భద్రతగా ఉండటం మా బాధ్యత అనే వారన్నారు. ఆయన మరణించి 18 ఏళ్లు గడిచినా ప్రజలు ఇంతగా ఆదరించడం ఆశ్చర్యంగా ఉంటుందన్నారు. పరిటాల శ్రీరామ్‌తో పాటు వారి కుటుంబానికి నంద మూరి కుటుంబం అండగా ఉంటుందని తారకరత్న అన్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన ఉత్తరప్రదేశ్ సిఎం స్పెషల్ అడ్వైజర్ సాకేత్ మిశ్రా

మంగళవారం ఉత్తరప్రదేశ్ సిఎం స్పెషల్‌అడ్వైజర్ సాకేత్ మిశ్రా సిఎం జగన్మోహనరెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఉభయ రాష్ట్రాలకు సంబంధించిన పలు విషయాలు చర్చించారు.పలు పథకాల అమలులో ఏపీ ముందంజన ఉంటుందరి సాకేత్ మిశ్రా సీఎం జగన్ ప్రశ్నించారు.సంక్షేమ క్యాలెండరును ప్రకటించి తదనుగుణంగా తాము వాటిని అమలు చేస్తామన్నారు,లబ్దిదారులు కుడా తమ కార్యాచరణను అనుసరిస్తారని తెలిపారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా ్నరు.ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు..ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక గ్రామ వాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిసు ్తన్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.మేనిఫెసో ్టను తాము బైబిల్,ఖురాన్,గీతగా గౌరవిస్తామన్నారు. కరోనా విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గ్రామ వాలంటీర్లు.ఆశా వర్కర్లు,ఏఎన్‌ఎంలు చేసిన కృషి గొప ్పదన్నారు.ఇంటింటి సర్వే చేసి మందులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుందన్నారు. మద్యనిషేదాన్ని దశల వారి అమలు చేస్తామన్న వాగ్దానానికి అనుగుణంగా అనేక మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో మద్యం అమ్మకాలు గణీయంగా తగ్గాయన్నారు.గతంలో ప్రైవేటు వ్యాపారులు మద్యం అమ్మకాలను ఉదయం మొదలకుని అర్ధరాత్రుళ్ళు దాటినా చేసే వారన్నారు.గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ మద్యం బెల్టు దుకాణాలు ఉండేవన్నారు.మనం అధికారంలోకి రాగానే వాటిని పూర్తి నిర్మూలించామన్నారు.ప్రైవేటు రంగంలో లిక్కరు విక్రయాలను నిలిపివేసామన్నారు.మద్యం దుకాణాలను ప్రభుత్వమే నేరుగా నిర్వహిస్తుందన్నారు.గతంలో మాదిరిగా బెల్టు దుకాణాలు లేకుండా చేయగలిగామన్నారు.మద్యం నియంత్రణ కోసం లిక్కరు ధరలు పెంచామన్నారు.గతంలో వారానికి అయిదుపసార్లు తాగేవాళ్ళు ఇప్పుడు రెండు సార్లే తాగుతున్నారన్నారు.రాష్ట్రంలో మద్యం శాతం అమ్మకాలు భారీశాతం తగ్గాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు.బడుగు,బలహీన వర్గాల,సామాన ్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈ పాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచి ్చతంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రజాభిప్రాయినికి అనుగుణంగా ఒక హక్కుగా ఇంగ్లీషు మాధ్యమ పాఠశాల ఏర్పాటు ఉంటుందన్నారు.మండలానికి ఒక తెలుగుమీడియం పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు.ఎవ్వరైనా అక్కడ చదువుకునే వీలు ఉంటుందన్నారు.వారికి పాఠశాలకు వెళ్ళేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పిస్తుందన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో కచ్చితంగా తెలుగు పాఠ్యంశం ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు..పాఠశాలల్లో ఉన్న పరిస్దితులనో ‘మనబడి,నాడు,నేడు”తో పూర్తిగా మార్చేస్తున్నామన్నారు.16మ వైద్యకళాశాలు,మూడు వైద్యవిశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్వాతంత్ర్య వచ్చి 75ఏళ్ళు అయినప్పటికి చదువుకునే అవకాశం లేదన్నారు.విద్యాపరమైన అంటరానితనాన్ని రూపుమాపేందుకు ప్రయత్నిస్తున్నాము, ప్రజా ఆరోగ్యవైద్యరంగంలో అనేక మౌలిక సంస్కరణలు చేపట్టామన్నారు.ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని గత ప్రభుత్వాలు నిర్వీర్యం చేసిన పరిస్ది ్దతుల్లో తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీలో పలు మార్పులు తెచ్చిందన్నారు.ఆరోగ్యశ్రీ నెట్ వర్కు ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్దిక చేయూతను అందిస్తున్నామన్నారు.దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.గ్రామాల్లో,వార్డుల్లో విలేజీ/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ క్లినిక్కుల్లో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు.24గంటల పాటు ఇక్కడ ఒక ఏఎన్‌ఎం అందుబాటులో ఉంటారన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండటమేకాకుండా,ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు.రాష్ట్రంలో టెలిమెడిసిన్ వ్యవస్దను అందుబాటులోకి తీసుకుని వచా ్చమన్నారు.దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు.



# ఉద్దెమర్రిలో కాల్పుల కలకలం

**శామీర్‌పేట, జనవరి 24, ప్రభాతవార్త:** ఉద్దెమర్రిలో ఉన్న వినాయక వైన్స్‌ను సోమవారం రాత్రి బంద్ చేసి వెళుతున్న ఇద్దరి సిబ్బందిపై ముగ్గురు దుండగులు దాడులు చేసి కాల్పులు జరిపారు. ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన కాల్పుల కలకలం పలువురిని భయాందోళనకు గురిచేసింది. అయితే వైన్స్ సిబ్బంది (ఇద్దరి) పై ముందుగా దుండగులు కర్రలతో దాడి చేసి మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉన్న వైన్స్ నగదు(గల్ల) 2లక్షల8వేల500రూపాయలు కిందపడటంతో దుండగులు తీసుకున్నారు. ఆ వెంటనే సిబ్బంది జైపాల్‌రెడ్డితో పాటు బాలకృష్ణ ఇద్దరు ఎదురు దాడికి దిగటంతో దుండగులు తుపాకితో కాల్పులు జరపటం జరిగింది. బుల్లెట్ నుంచి సిబ్బంది తప్పించుకోవటంతో తృటిలో ప్రమాదం తప్పింది. ఆ బుల్లెట్ వైన్స్ షెటర్‌లోకి దూసుకవెళ్లింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలోని వినాయక వైన్స్ వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. బాధితుల, స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం ఉద్దెమర్రిలోని వినాయక వైన్‌లో ఇద్దరు సిబ్బంది బాలకృష్ణ, మర్రి జైపాల్‌రెడ్డిలు పనిచేస్తున్నారు. అయితే సోమవారం రాత్రి 10గంటల సమయంలో వైన్స్‌ను బంద్ చేశారు. ఆ తరువాత మద్యం అమ్మకాలతో వచ్చిన నగదును లెక్కించి 10.23గంటలకు వైన్స్‌ను బంద్ చేసి వెళ్లటానికి వాహనం వద్దకు వెళుతున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు ముగ్గురు వచ్చారని ఇద్దరు ముఖంకు మంకిక్యాపులు ధరించినట్లు, మరొకరు ముఖంపై కర్చీఫ్ దరించినట్లు తెలిపారు. వైన్స్ నగదు డబ్బు మర్రి జైపాల్‌రెడ్డి చేతిలో ఉండగ ఆ దుండగులు జైపాల్‌రెడ్డిపై కర్రలతో దాడిచేయటంతో ఆయన వద్ద ఉన్న నగదు డబ్బు కిందపడటంతో ఆ డబ్బును దుండగులు తీసుకున్నట్లు,
బాలకృష్ణను,జైపాల్‌రెడ్డిలను కర్రలతో కొట్టటంతో సిబ్బంది వెను తిరిగి సిబ్బంది వారిపై దాడికి దిగటంతో దుండగుల్లో ఒకరు తుపాకితో కాల్పులు జరిపినట్లు దాని నుంచి సిబ్బంది బాలకృష్ణ తప్పించుకోవటంతో ఆ బుల్లెట్ వైన్స్‌షెటర్‌లోకి దూసుకవెళ్లి లోపల ఉన్న మద్యం ఐదు ఫుల్‌బాటిల్స్ పగిలినట్లు తెలిపారు.

## ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు

# విద్యార్థి యువజన సంఘాల బస్సు యాత్ర

**అనంతపురం, జనవరి 24 ప్రభాతవార్త బ్యూరో:** ఏపికి ప్రత్యేక హోదా, విభజన హామీల సాధనకు విద్యార్థి యువజన సంఘాల బస్సు యాత్ర ఈ నెల 25న అనంతలో ప్రారంభించనున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకుడు మధు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయ్‌స్వామి, చిరంజీవిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 4న వరకు కొనసాగుతుందని, యాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చేరుతుందని ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయ్‌స్వామి చిరంజీవిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర నాయకుడు మధు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు చలసాని శ్రీనివాస్‌తోపాటు విద్యార్థి, యువజన రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. ముందుగా బుధవారం ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని జడ్పి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తారన్నారు.

అనంతరం ఆర్టిసి బస్టాండ్ వద్ద నున్న పివికెకె కళాశాల వరకు విద్యార్థులు యువతతో ర్యాలీ నిర్వహిస్తారన్నారు. అనంతరం బహాజరంగ సభ ఉంటుందని ఈ కార్యక్రమాలకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, విద్యార్థులు యువజన, ప్రజా సంఘాలు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సికింద్రాబాద్-తిరుపతి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 24 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజల డిమాండ్, ప్రయాణికుల రద్దీలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్‌నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 27న శుక్రవారం సాయంత్రం 7:05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7:50 గంటలకు తిరుపతికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 28న శనివారం రాత్రి 8:25 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి.

## రాపూరు ఎస్టీ గురుకులం నుంచి పారిపోయిన విద్యార్థినులు 24 గంటల్లోపు పట్టుకున్న పోలీసులు

## పాఠశాలలో భద్రతపై తల్లితండ్రుల ఆందోళన

**రాపూరు(నెల్లూరు), జనవరి 24 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని రాపూరు ఎస్టీ గురుకులంలో 10 వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థినులు సోమవారం రాత్రి గురుకులం నుంచి పారిపోయారు. రాత్రి 8 గంటల సమయంలో విద్యార్థినులు తప్పిపోయిన విషయాన్ని కనుగొన్న గురుకులం సిబ్బంది, హుటాహుటిన తప్పిపోయిన యాకసిరి అంకిత, మల్లికా జ్యోతి, బండి నాగమణి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే పారిపోయిన విద్యార్థినుల్లో ఒకరు వారి కుటుంబ సభ్యులకు పోన్ చేసి తాము వెంకటగిరిలో వున్నట్లు చెప్పినట్లు సమాచారం. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు గురుకులం వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు. గురుకులం నుండి ముగ్గురు విద్యార్థినీలు పారిపోతుంటే ఇక్కడ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఆడపిల్లలకు సరైన భద్రత కల్పించక పోవడం ఎమిటనీ ప్రశ్నించారు. గత ఏడాది కూడా ఇదే గురుకులం నుండి ఇద్దరు విద్యార్థినులు పారిపోయారు. అయితే విద్యార్థినులు వెళ్లిపోయారన్న సిబ్బంది ఫిర్యాదుతో ఎస్పీ విజయా రావు వెంటనే స్పందించి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. దీంతో ఆత్మకూరు డిఎస్పీ కోటారెడ్డి, పర్యవేక్షణలో రాపూరు సిఐ కోటేశ్వర రావు, ఎస్ఐ కాంతి కుమార్‌లు వెంకటగిరికి చేరుకుని విచారణ నిర్వహించారు. ఈ క్రమంలో ఆర్టీసి బస్టాండ్‌లోని సిసి కెమెరాల్లో విద్యార్థినులు రాత్రి 9.17 సమయంలో బస్టాండ్ అవరణలో వున్నట్లు గుర్తించారు. దీంతో విచారణ చేపట్టిన పోలీసులు పట్టణంలోని టీచర్స్ కాలనీలో విద్యార్థినులు ఉన్నట్లు గుర్తించి వారిని తీసుకుని రాపూరుకు వచ్చారు. కేసు నమోదు చేసిన 24 గంటల్లోపు కేసును ఛేదించిన రాపూరు సిఐ కోటేశ్వర రావును, ఎస్ఐ కాంతి కుమార్‌ను పలువురు అభినందించారు. దీంతో పాటు పోలీసులు సకాలంలో స్పందించేలా చర్యలు తీసుకోన్న జిల్లా ఎస్పీ విజయారావుకు విద్యార్దినీల తల్లితండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# వేదపాఠశాలల్లో వేదంతో పాటు ఆధునిక విద్య - 26న వసంత పంచమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వేద పాఠశాలల్లో సాంప్రదాయ స్మార్థ/వేద విద్య నభ్యసించుచున్న వేద విద్యార్ధులకు వేద విద్యతో పాటుగా ఆదునిక విద్యను అందించడం ద్వారా భవిష్యత్‌లో స్మార్త / వేదము మాత్రమే గాక పలు రంగాలయందు రాణించాలన్న ధృడ సంకల్పంతో వేద విద్యార్ధులకు సాంప్రదాయ విద్యతో పాటుగా ఆధునిక విద్య యందు కూడ శిక్షణ అందించాల్సిందిగా రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ వారు పంపిన ఉత్తర్వుల మేరకు కృష్ణాజిల్లా, పోరంకిలో గల శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన వేద విద్యార్ధులకు ఈ సంవత్సరం నుండి సాంప్రదాయ స్మార్థ, వేద విద్యతో పాటు ఏపి ఓపెన్ స్కూల్ తరగతులు కూడా బోధించుట జరుగుచున్నది. విద్యార్ధులకు ఓపెన్‌స్కూల్‌లోని ఏ లెవెల్ - మూడవ తరగతి, బి లెవెల్ - ఐదవ తరగతి, సి లెవెల్ - పదవ తరగతులలో సుశిక్షితులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇచ్చుట జరుగుతున్నది. ఆ క్రమంలో వేద పాఠశాలలోని 43 మంది విద్యార్ధులకు గుడివాడ సెంటర్‌లోని ఓపెన్ స్కూలు పరీక్షల హాజరవడం జరిగినది. విద్యార్ధులు పరీక్షలకు హాజరగుటకు దేవస్థానం బస్సు మరియు ఇతర ఏర్పాట్లను చేయడం జరిగినది. ఏప్రిల్ నెలలో జరుగనున్న 10వ తరగతి (ఓపెన్ స్కూలు) పరీక్షలకు పోరంకి వేదపాఠశాల విద్యార్ధులు 36 మంది హాజరవుతారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. అలాగే బుధవారం ఉదయం 7.30 గంటల నుండి హుండీ లెక్కింపులు జరుగుతాయని ఈ క్రమంలో ఆలయ ఈవో తెలిపారు.

**- 26న వసంత పంచమి వేడుకలు :** శ్రీ దుర్గమల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ శుభకృతు నామ సంవత్సర మాఘ శుద్ద పంచమిన శ్రీ సరస్వతి అమ్మవారి జన్మదినం“శ్రీపంచమి” రోజున శ్రీ దుర్గమ్మవారిని మరియు ప్రధాన ఉత్సవ మూర్తిని సరస్వతి దేవి అలంకారములో దర్శనమివ్వడం జరుగుతుందని, ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్ధులకు ఉచిత దర్శనము ఏర్పాటు చేయడమైనదని, యూనిఫారమ్ ధరించి గుర్తింపు కార్డులతో వచ్చి అమ్మవారి ముఖ మండప దర్శనము చేసుకొనవలసినదిగాను, ఒక కలము, అమ్మవారి పొటో, రక్షాకంకణం, కుంకుమ ప్రసాదం విద్యార్థిని, విద్యార్ధులకు ఇవ్వబడతాయని, శ్రీ లక్ష్మీ గణపతి మందిరం వద్ద ఉత్సవమూర్తిని సరస్వతి దేవిగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

# జీరో సర్వీసు టీచర్లకూ బదలీలకు అవకాశమివ్వాలి

## మంత్రి సబితకు టియుటిఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే ఉపాధ్యాయుల బదలీల్లో జీరో సర్వీసు వారికి కూడా అవకాశం కల్పించాలని టీయూటీఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీయూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లచ్చిరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రఘునందన్‌రెడ్డి మంగళవారం విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి విజ్ఞప్తి చేశారు. బదలీల సందర్భంగా రెండేల్ల సర్వీస్ నిబంధనను సడలించి జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు కూడా బదలీలకు అవకాశమివ్వాలని కోరారు. బదలీలు ఆన్‌లైన్ పద్ధతిలో జరుగుతున్నందున జీరో సర్వీస్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించడం వల్ల కలిగే ఇబ్బంది ఏమీ ఉండదన్నారు. జీవో 317 బాధిత ఉపాధ్యాయులకు, స్పౌజ్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల సర్వీసు ఒక పాఠశాలలో 5 సంవత్సరాలు పూర్తయితే తప్పనిసరి బదలీ చేయాలన్నారు. వారి బదలీలకు 8 ఏళ్లకు పెంచరాదని కోరా రు. అప్‌గ్రేడ్ అయిన 10,479 పండిత, పీఈటీ పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 5571 పీఎస్‌హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు.




హైకోర్టు అనుమతితో ఎంఈవో మరియు డైట్ లెక్చరర్ పోస్టులకు పదోన్నతులివ్వాలన్నారు. రాష్ట్రంలో కేవలం 21 మంది మాత్రమే రెగ్యులర్ ఎంఈవోలు ఉన్నారని గుర్తు చేశారు. ఓడీ ఉన్న సంఘాల ప్రధాన బాధ్యులకు బదలీల్లో ప్రాధాన్యత పాయింట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి రఘునందన్‌రెడ్డి, లచ్చిరాం విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

## ఎమ్మెల్సీ కవితతో కర్ణాటక, తమిళనాడు, కేరళ రైతు నేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణలో సిఎం కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా ఉన్నాయని, అవి దేశమంతా అమలు కావాలన్నదే తమ అభిమతమని కర్ణాటక, కేరళ, తమిళనాడు రైతు సంఘాల నేతలు స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. మంగళవారం ఆ మూడు రాష్ట్రాల రైతు సంఘాల నేతలు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో భేటీ అయ్యారు. రైతు భీమా,రైతుబంధు వంటి పథకాలు సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అనడానికి నిదర్శనమని ఈ సందర్భంగా వారుత తేల్చి చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించడం బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలు,చేపడుతున్న పనులు దేశానికి స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని కొనియాడారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో మార్పులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు.
అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో దేశంలో సమగ్ర మార్పు సాధ్యం అని వారు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న కెసిఆర్ నాయకత్వంలో పని చేయడానికి రైతు నేతలు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు కవితతో చర్చలు జరిపారు. ఆయా రాష్ట్రాల్లోని రైతుల సమస్యలు కవిత దృష్టికి తీసుకొచ్చారు. గీత కార్మికుల సమస్యలపై కూడా చర్చించారు.



# నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన డ్రగ్స్ స్మగ్లర్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** నగర నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు మరో డ్రగ్స్ పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 15 గ్రాముల రసా యన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి మంగళవారం మీడియాకు వెల్లడించారు. యూసుఫ్‌గూడలోని మధురానగర్‌కు చెందిన భరత్ తుర్కాల్ (50) ఓ ప్రైవేటు ఉద్యోగి. అయితే తన సంపాదన అంతంత మాత్రంగానే వుండడంతో ఇతను దారితప్పి మాదకద్రవ్యాల స్మగ్లర్‌గా మారాడు. ముంబయిలో తనకు పరిచయం వున్న కొందరు స్మగ్లర్ల నుంచి ఎండిఎంఎ వంటి రసాయన మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని హైదరాబాద్‌లో ఎక్కువ ధరకు తనకు తెలిసి, నమ్మకంగా వుండే వారికి అమ్ముతున్నాడు. ఈ తరహా మాదకద్రవ్యం వాడడం వల్ల కొంత మత్తు లభించే అవకాశం వున్నా దీర్ఘకాలంలో అనారోగ్య సమస్యలు తలెత్తి నాడి వ్యవస్థ దెబ్బతిని ప్రాణాలకే ప్రమాదం వా టిల్లే అవకాశం వుంది. తుర్కాల్ గోల్‌మాల్ వ్యవహారాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం అతని కదలికలను పసిగట్టి సోమవారం నాడు అంబర్‌పేట్ పరిధిలో ఓ వ్యక్తిని కలిసి ఎండిఎంఎ మాదకద్రవ్యం అమ్మేందురాగా దాడిచేసి పట్టుకుంది. ఈ సందర్భంగా ఇతని వద్ద 15 గ్రాముల రసాయన మాదకద్రవ్యం ఎండిఎంఎతో పాటు ఒక సెల్‌ఫోన్, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి వి చారణ నిమిత్తం అంబర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. ఆరుగురు వ్యక్తుల రసాయన మాదకద్రవ్యాలు కొనుగోలు చేసినట్లు తేలింది.

## ఆర్మీ సామర్థ్యానికి ఆధారాలు అవసరం లేదు రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 24:** కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ సర్జికల్ స్ట్రైక్స, పుల్వామా ఘటనలపై చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ స్పందించారు. దిగ్విజయ్ వ్యాఖ్యలను దూరం పెట్టారు. మంగళవారం భారత్ జోడో యాత్రలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆర్మీ సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఎలాంటి ఆధారం అందించాల్సిన అవసరం లేదని చెప్పారు. అది దిగ్విజయ్ వ్యక్తిగత కోణమని, పార్టీతో సంబంధం లేదని చెప్పారు. భారత్ సైన్యం తనకు ఎనలేని గౌరవమని అన్నారు. మరోవైపు దిగ్విజయ్ మీడియా సమావేశంలో కనిపించలేదు. కాగా సోమవారం దిగ్విజయ్ సింగ్ మీడియాతో మాట్లాడుతూ, సర్జికల్ స్ట్రైక్స్ జరిగినట్లు ఎలాంటి ఆధారాలను కేంద్రం ఇప్పటివరకు చూపించలేదని విమర్శలు చేశారు. ఈ వాఖ్యలను కాంగ్రెస్ తమకు సంబంధం లేదని పేర్కొంది. అయితే సైన్యాన్ని అవమానిస్తున్నారని కాంగ్రెస్ నేతను విమర్శించింది.

## ఈసారి రిపబ్లిక్‌డే పరేడ్‌లో అన్నీ ప్రత్యేకతలే.. ఇవన్నీ తొలిసారి

**న్యూఢిల్లీ, జనవరి 24:** ఈ యేడాది రిపబ్లిక్ డే వేడుకలకు రంగం సిద్ధమవుతోంది. కరోనా కారణంగా గత రెండేళ్ల గణతంత్ర వేడుకలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో ఈ సారి అట్టహాసంగా వేడుకలను నిర్వహించేందుకు కేంద్రం సిద్ధమైంది. అలాగే ఈ సారి గణతంత్ర వేడుకల పరేడ్‌లో పలు ప్రత్యేకతలు, ఇంకా చెప్పాలంటే తొలిసారిగా పలు అంశాలు ఇందులో దర్శనమివ్వబోతున్నాయి. గురువారం జరిగే 74వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఈ సారి అనేక తొలి ప్రదర్శనలు జరగనున్నాయి. ఇందులో ఆర్మీ ఆయుధ వ్యవస్థలతో పాటు పలు మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులు ఉన్నాయి. రెండో ప్రపంచయుద్ధంలో వాడిన బ్రిటిష్ కాలం నాటి 25 పౌండర్ గన్‌ల స్థానంలో దేశీయంగా తయారైన 105 ఎంఎం ఇండియన్ ఫీల్డ్ గన్స్‌తో ఈ సారి సెల్యూట్ ఉండబోతోంది. అలాగే ఈ దేశీయ తుపాకుల్ని గతేడాది స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వాడినా రిపబ్లిక్ దేకు వాడడం ఇదే ప్రథమం. ఈజిప్టు సైనిక బృందం, కొత్తగా రిక్రూట్ అయిన అగ్నివీర్స్ మొదటిసారిగా కవాతులో భాగం కానున్నారు. పాకిస్థాన్‌తో ఏడారి సరిహద్దులో కాపలాగా ఉన్న మహిళా సైనికులు, బిఎస్ఎఫ్ ఒంటెల బృందంలో భాగంగా ఉండబోతున్నారు. నారీ శక్తిని ప్రదర్శించే 144 మంది నావికుల నావికాదళానికి ఓ మహిళా అధికారి తొలిసారి నాయకత్వం వహించబోతున్నారు. నాలుగు దశాబ్దాలుగా సముద్ర దళానికి సేవలందించిన నేవీకి చెందిన ఐఎల్-38 విమానం కవాతు కోసం చివరి టేకాఫ్‌తో చరిత్ర పుస్తకాల్లోకి ఎక్కనుంది. ఐఎల్-38, సముద్ర నిఘా విమానం, దాదాపు 42 సంవత్సరాల పాటు నౌకాదళానకి సేవందించింది. రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా ఉదయం 10:30 గంటలకు విజయ్ చౌక్ నుంచి కవాతు ప్రారంభమవుతుందని, ఎర్రకోట వరకు కవాతు కొనసాగుతుందని అధికారులు ప్రకటించారు. కోవిడ్ పరిమితుల కారణంగా ఎర్రకోట వరకు కవాతు సాంప్రదాయ మార్గం తగ్గించారు. తొమ్మిది రాఫెల్ జెట్‌లు, స్వదేశీయంగా ఉత్పత్తి చేసిన ప్రచండ్, మల్టీ-రోల్, లైట్ అటాక్ హెలికాప్టర్ ప్లై పాస్ట్‌లో పాల్గొన్న 44 విమానాలలో ఉండబోతున్నాయి. ఈ సారి రిపబ్లిక్ డే పరేడ్‌లో మొత్తం 23 శకటాలు ప్రదర్శన చేయబోతున్నాయి. ఇందులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 17, కేంద్రం నుంచి ఆరు శకటాలు ఉంటాయి. భారతదేశం యొక్క శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక, సామాజిక పురోగతిని వర్ణించేవి ఇందులో ఉండబోతున్నాయి. అలాగే నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో మొదటిసిరాగా ఒక శకటాన్ని ప్రదర్శించబోతోంది.



## బెంగళూరులో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం!

**బెంగుళూరు, జనవరి 24:** బెంగళూరులో ఆశ్చర్యకర సంఘటన జరిగింది. నగరంలో నడిరోడ్డుపై కరెన్సీ నోట్ల వర్షం కురిసింది. కెఆర్ మార్కెట్ వద్ద సిర్సి సర్కిల్ ఫ్లై ఓవర్ పై నుంచి ఓ వ్యక్తి కరెన్సీ నోట్లు జనంపైకి విసిరేశాడు. ఆ నోట్లను అందుకునేందుకు ప్రజలు పోటీలు పడ్డారు. వాహనాలు ఆపి మరీ రోడ్డుపై నోట్ల వేటసాగించారు. దాంతో అక్కడ భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నోట్లు విసిరిన వ్యక్తి సూటుబూటు ధరించి మెడలో ఓ గోడ గడియారాన్ని తగిలించుకుని విచిత్ర వేశధారణతో కనిపించాడు. చేతి సంచి నిండా ఉన్న కరెన్సీ నోట్లను ఫ్లై ఓవర్ పై నుంచి వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. కాగా ఆ వ్యక్తి వెదజల్లింది రూ.10 నోట్లు అని తెలుస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 88, మృతి ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,82,104

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 88 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,82,104కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,49,436 మంది కోలుకోగా 1934మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,737కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,061కి చేరగా,79,88,517 మంది వరకు కోలుకున్నారు.1,48,420మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,451కి చేరింది.అందులో 67,56,656మంది కోలుకున్నారు. 71,572మంది మరణించారు.

## మళ్లీ వేడెక్కిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్

### కౌన్సిలర్ల గొడవ, గందరగోళంతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు బ్రేక్

**న్యూఢిల్లీ, జనవరి 24:** మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల కోసం మంగళవారం సమావేశమైన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో కొందరు కౌన్సిలర్లు గొడవకు దిగడంతో మేయర్, డిప్యూటీ మేయర్లకు ఎన్నుకోకుండానే ఎంసిడి వాయిదా పడింది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య మరోసారి గందరగోళం, కలకలం రేగడంతో ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ ఎంసిడి సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేశారు. దాంతో మంగళవారం మేయర్ ఎన్నికకు ఎన్నికలు నిర్వహించలేదు. రెండు పార్టీల కౌన్సిలర్లు గొడవకు దిగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సభను నిర్వహించడం సాధ్యం కాదని, దాంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ తెలిపారు. ఈ నెల 6న నిర్వహించిన ఎంసిడి సమావేశంలో జరిగిన విధంగా గందరగోళం, కలకలం మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు మున్సిపల్ కార్యాలయం లోపల, వెలుపల కూడా భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో మేయర్, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకొనేందుకు మంగళవారం 250 మంది కొత్త సభ్యులు గల ఢిల్లీ మున్సిపల్ కార్యాలయం మళ్లీ సమావేశమైంది. ఆప్, బిజెపి కౌన్సిలర్ల మధ్య గొడవ జరగడంతో తొలి సమావేశం వాయిదా పడిన విషయం విదితమే. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు నామినేట్ చేసిన పది మందితో ప్రమాణం చేయించేందుకు వారిని ప్రెసైడింగ్ అధికారి సత్యశర్మ వారిని వేదికపైకి ఆహ్వానించగానే సభలో ఉన్న ఆప్ కౌన్సిలర్లు షేమ్.. షేమ్ అంటూ కేకలు వేయడం మొదలెట్టారు. అయితే ఆప్ కౌన్సిలర్ల అరుపులు, కేకల మధ్యనే సదరు 10 మంది నామినేటెడ్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆ తర్వాత కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మేయర్ కార్యాలయానికి వార్షిక ఎన్నికలు జరుగుతాయి. ఇదిలా ఉండగా.. మేయర్ పదవికి ఆప్ తరఫున షెల్లీ ఒబెరాయ్, ఆషు ఠాకూర్‌లు పోటీ పడుతుండగా.. బిజెపి రేఖాగుప్తాను నామినేట్ చేసింది. డిప్యూటీ మేయర్ పదవికి ఆప్ నుంచి ఆలే మహమ్మద్ ఇక్బాల్, జలాల్‌కుమార్ పోటీ చేస్తుండగా కమల్ బాగ్రీని బిజెపి రంగంలోకి దించింది. ఇద్దరి మధ్య వివాదం ఉన్నప్పటి కీ మేయర్ ఎన్నికల్లో తామే నెగ్గుతామని ఆప్, బిజెపి విశ్వాసం వ్యక్తం చేశాయి. ఇదిలా ఉండగా.. మేయర్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ లోపల, వెలుపల అధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఇందులో భాగంగా.. పెద్దఎత్తున పౌర రక్షణ సిబ్బంది, మార్షల్స్‌ను రంగంలోకి దించినట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేసిన పది మంది సభ్యులతో తొలుత ప్రమాణస్వీకారం చేయించాలన్న బిజెపి కౌన్సిలర్, ప్రెసైడింగ్ ఆఫీసర్ సత్యశర్మ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 6న జరిగిన ఎంసిడి తొలి సమావేశంలోనే ఆప్ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. నామినేటెడ్ సభ్యులతో తొలుత ప్రమాణం చేయించడం ద్వారా మేయర్ ఎన్నికల్లో బిజెపి రిగ్గింగ్‌కు పాల్పడేందుకు యత్నిస్తున్నదని ఆప్ సభ్యులు ఆరోపించారు. దాని బిజెపి స్పందిసూ_.. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట ప్రకారమే సభను నిర్వహిస్తుందని, అయితే సభా కార్యకలాపాలకు ఆప్ సభ్యులు అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. ఎంసిడి కార్యాలయంలో మేయర్ ఎన్నిక సందర్భంగా అన్ని సజావుగా జరిగినట్టయితే ఢిల్లీకి తర్వాతి మేయర్‌గా బిజెపి నుంచే ఎన్నికవుతారని తమకు నమ్మకం ఉందని ఆ పార్టీ ఢిల్లీ శాఖ అధికార ప్రతినిధి హరీక్‌ఖురానా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇకపోతే.. ప్రమాణ స్వీకారం ముందుగా ఎవరు చేయాలన్న అంశంపై ఆయన మాట్లాడుతూ.. దానిలో సమస్య ఏముందో నాకైతే అర్థం కాలేదన్నారు. సభలో ప్రతి ఒక్క సభ్యుడు ప్రమాణం చేయాల్సిందేనని, అయితే ఆ వరుస క్రమమేదో ప్రెసైడింగ్ అధికారి నిర్ణయంపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఈ అంశంపై ఆప్‌కు చెందిన ఎంసిడి ఇన్‌చార్జి దుర్గేశ్ పాఠక్ తమ పార్టీ వైఖరిపై స్పష్టం చేస్తూ.. మంగళవారం నాటి సమావేశం ఎజెండా ప్రకారం నామినేటెడ్ సభ్యుల కన్నా ముందు కౌన్సిలర్లు ప్రమాణం చేయాల్సింది ఉండిందన్నారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు భారీ మెజారిటీ కట్టబెట్టారని, దాన్ని తప్పకుండా గౌరవించాల్సిందే. ఈ ఎజెండా ప్రకారమే బుధవారం జరిగే ఎన్నికలకు, సభా సమావేశానికి సహకరించాల్సిందిగా తాము బిజెపికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.

భద్రతా చర్యల్లో భాగంగా ఎంసిడి వెలుపల కూడా పోలీసులు, పారామిలిటరీ సిబ్బందిని నియోగించారని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. కాగా, ఎంసిడి మేయర్ ఎన్నికలకు జరిగే పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పలువురు కౌన్సిలర్లు, ఆప్ సభ్యురాలు అతిషి సహా ఢిల్లీ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారు.



## రిజిజు నిజంగా రత్నమే కపిల్ సిబాల్ వ్యంగ్యాస్త్రాలు



**న్యూఢిల్లీ, జనవరి 24:** అధికారాలు, పరిధులకు సంబంధించి న్యాయ వ్యవస్థ, ప్రభుత్వం మధ్య తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఈ విషయంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తీవ్రస్థాయిలోనే స్పందిస్తుంటారు. ఈ తీరుపై రాజ్యసభ ఎంపి కపిల్ సిబల్ విమర్శలు చేశారు. రిజిజు మరో జెమ్ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రిజిజు రూపంలో మరో రత్నం దొరికింది. న్యాయవ్యవస్థను దెబ్బతీసేలా మోడీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని చెపుతున్నారు. అయితే మరి మీరు చేసే వివాదాస్పద వ్యాఖ్యలు న్యాయవ్యవస్థను బలోపేతం చేస్తున్నాయా? వాటిని మీరు నమ్మొచ్చు. న్యాయవాదులమైన మేం కాదు అని కపిల్ సిబల్ వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న ఢిల్లీలోని తీస్ హాజారికోర్టుల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి రిజిజు మాట్లాడారు. జడ్జీలకు ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అగత్యం లేదు. పనితీరుపై తనిఖీలు ఉండవు. ప్రజలు ఎన్నుకోరు కాబట్టి న్యాయమూర్తులను తొలగించలేరు అని పేర్కొన్నా విషయం తెలిసిందే.

## ప్రపంచంలో 67.36 కోట్లకు పెరిగిన కేసులు 67.48 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జనవరి 24:** ప్రపంచదేశాల్లోకరోనా విజృంభిస్తోంది. ప్రతి దేశంలోను కొత్తకేసులు చొచ్చుకు వస్తున్నాయి. మంగళవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా మొత్తం 67.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.48 లక్షలమందిచనిపోయారు. మరో 44,322 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు64.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.44 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.01 లక్షలమందిచనిపోయారు. మరో 6789 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25,01 లక్షలమంది ఇప్పటీకి వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.30 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.92 లక్షలమంది చనిపోయారు. మరో 9094 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.19 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 15.25 లక్షల మంది చనిపోయారు. మరో 17,244 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.76 కోట్లమందికి వైరస్ సోకి 13.46 లక్షల మంది చనిపోయారు. మరో 10,250 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.55 కోట్లవరకూ నమోదు కాగా మరో 6.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికికరోనాసోకి వారిలో 2,58,441 మంది చనిపోయారు రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,54,297 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.38 కోట్ల మందికికరోనాసోకి వారిలో 24,682 మంది చనిపోయారు. రికవరీలు 1.36 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.64 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

## ఉక్రెయిన్‌లో అరాచక పోరాటానికి దిగిన కిరాయి సైన్యం

**న్యూఢిల్లీ, జనవరి24:** రష్యాకు చెందిన ప్రైవేటు సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోంది. ఈ కిరాయి మూక పోరాటశైలి చూసి ఉక్రెయిన్ బలగాలు అవాక్కయ్యాయి. వందల మంది ప్రాణాలు కోల్పోతున్నా యుద్ధ క్షేత్రాన్ని మాత్రం వదలి వెళ్లడంలేదు. వాగ్నార్ గ్రూప్ పోరాట విధానంపై 2022 డిసెంబర్‌లో ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ నివేదిక ఓ ఆంగ్లపత్రిక చేతికి వచ్చింది. ముఖ్యంగా అర్బన్ వార్ఫేర్‌లో ఈ గ్రూపు ప్రమాదకరంగా పరిణమించిందని దానిలో పేర్కొన్నారు. ఈ గ్రూపులో ఎంత మంది ప్రాణాలు కోల్పోయినా రష్యాకు లెక్కలేదని ఆ నివేదిక వెల్లడించింది. వాగ్నార్ సైనికులు ఒక్కసారి పోరాటంలోకి అడుగుపెట్టాక ఆదేశాలు లేకుండా వెనక్కితగ్గరు. తగ్గినా వారిని అక్కడికక్కడే చంపేస్తారు. లొంగిపోవడానికి ప్రయత్నించినా నిర్దాక్షిణ్యంగా చంపుతారు. యుద్ధ రంగంలో గాయపడిన సహచరులను ఏ మాత్రం పట్టించుకోరు. వారిని వదిలేసి లక్ష్యాన్ని సాధించేందుకు దాడులు కొనసాగిస్తారు. ఈ గ్రూపులో మొత్తం 50వేల మంది ఉంటారన్నారు. వీరిలో 80 శాతం మంది ఖైదీలేనని అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది. ఈ సంస్థ ఎప్పటి నుంచో ఉన్నా 2022లో అధికారికంగా రిజిస్టరయింది. దీని హెడ్‌క్వార్టర్ సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఉంది. వాగ్నార్ గ్రూప్ డ్రోన్ల సమాచారం సేకరించి రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్లతో దాడులు చేస్తోంది. అర్బన్ వార్ఫేర్‌లో ఇది ప్రత్యర్థులకు భారీ నష్టాన్ని కలిగిస్తుంది. వీరిలో కొందరు అమెరికాకు చెందిన మోటరోలా తయారుచేసిన కమ్యూనికేషన్ పరికరాలను వాడుతున్నట్లు ఉక్రెయిన్ గుర్తించింది. మరోవైపు మోటో మాత్రం యుద్ధం మొదలుకాగానే తాము రష్యాలో కార్యకలాపాలు మూసివేశామని సిఎన్ఎన్‌కు వెల్లడించింది. వీరు ఒక ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోగానే వారికి రష్యా శతఘ్ని దళం నుంచి మద్దతు లభిస్తుంది. ఆ ప్రదేశంలో స్థావరాలు ఏర్పాటు చేసుకుంటారు. వీటిల్లో ఎక్కువగా కందకాలు ఉంటాయి. వాగ్నార్ ప్రైవేట్ మిలిటరీ కంపెనీ రష్యా సైన్యంతో పాటు ఇతర దేశాల నుంచి కూడా ఆయుధాలను కొనుగోలు చేస్తోంది.

ముఖ్యంగా ఉత్తర కొరియా నుంచి వాగ్నార్‌కు ఆయుధాలు ఎగుమతి అవుతున్నాయి. వీరి వద్ద మల్టిపుల్ రాకెట్ వ్యవస్థలు ఉన్నాయి. రష్యాలో వాగ్నార్ పరపతి పెరుగుతోంది.

ఈ సైన్యం ఇటీవల ఉప్పు గనుల నగరం సొలెడార్‌ను ఆక్రమించింది. కానీ రష్యా సైన్యం దీనిని అంగీకరించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో వాగ్నార్ గ్రూప్ సొలెడార్ ఆక్రమణలో వీరోచితంగా పోరాడిందని అంగీకరించింది.




## 'పరువు' పోగొట్టుకుంటున్న పాక్ కోర్టులోనే కుమార్తెను కాల్చేసిన తండ్రి!

**ఇస్లామాబాద్, జనవరి 24:** పొరుగుదేశం పాకిస్థాన్‌లో పరువు హత్యలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. తన ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్న కుమార్తెను ఓ తండ్రి కోర్టులోనే కాల్చి చంపాడు. ఓడరేవు నగరమైన కరాచీలో జరిగిందీ ఘటన. నగరంలోని పిరాబాద్‌కు చెందిన యువతి తల్లిదండ్రులను ఎదిరించి తన ఇష్టపూర్వకంగా ఓ యువకుడిని వివాహం చేసుకుంది. ఈ క్రమంలో తన వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు కరాచీ సిటీ కోర్టుకు హాజరయింది. బాధితురాలు ఇటీవల ఓ వైద్యుడిని వివాహం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వాంగ్మూలం ఇచ్చేందుకు కోర్టుకు వచ్చిన సమయంలో ఆమె తండ్రి కాల్పులు జరిపాడని, తీవ్రంగా గాయపడిన యువతి కోర్టు హాలులోనే మరణించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఓ పోలీసు ప్రాణాలతో బయటపడినట్లు చెప్పారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. దేశంలో జరుగుతున్న పరువు హత్యల వెనుక తండ్రి, భర్త, సోదరుడు లేదంటే మరో కుటుంబసభ్యుడో ఉంటున్నట్లు పోలీసులు వివరించారు. తాజా ఘటనలో యువతి తన ఇష్టప్రకారం పెళ్లి చేసుకున్న తర్వాత ఇంటి నుంచి వెళ్లిపోయిందని, తండ్రి ఆగ్రహానికి అదే కారణమని పేర్కొన్నారు. పరువు పేరుతో పాకిస్థాన్‌లో ప్రతి సంవత్సరం వందలాది మంది మహిళలు హత్యకు గురవుతున్నారు.


పాకిస్థాన్ మానవహక్కుల సంస్థ ప్రకారం గత దశాబ్ద కాలంలో ఏడాదికి సగటున 650 పరువు హత్యలు జరిగాయి. వెలుగులోకి రాని వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.

## న్యూఢిల్లీపరిసరాల్లో భూప్రకంపనలు



**న్యూఢిల్లీ,జనవరి 24:** నేపాల్‌లో మంగళవారం సంభవించిన భూకంపం తాలూకు ప్రకంపనలు ఢిల్లీలో కూడా కొనసాగాయి. నేపాల్‌లో రిక్టర్‌స్కేలుపై 5.8శక్తివంతమైన ప్రకంపనలు సంభవించినట్లు సీస్మాలజీ అధికారులు తెలిపారు. ఈ ప్రభావం తీవ్రస్థాయి ప్రకంపనలు ఢిల్లీపరిసర ప్రాంతాల్లోకూడాకనిపించాయి,. ఈ భూకంప కేంద్రం నేపాల్‌లో ఉందని, పితోర్‌ఘర్‌కు 148 కిలోమీటర్ల తూర్పుప్రాంతంలో సంభవించినట్లు తేలింది. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఇందుకు సంబంధించి ప్రకంపనలు తీవ్రస్థాయిలో సంభవించాయని, ఢిల్లీప్రజలు సురక్షితమేనని ప్రకటించారు. ఢిల్లీ ఎన్‌సిఆర్‌ప్రాంతప్రజలు సోషల్‌మీడియాలో ఇందుకు సంబంధించి పలు విడియోలు పోస్టుచేసారు. సీలింగ్‌ఫ్యాన్లు, ఇంటి ఆవరణలు వణుకుతున్నట్లుగా ఉన్న విడియోలు దర్శనమిచ్చాయి. ఈ ప్రకంపనలు నిమిషంపాటుకొనసాగాయి. అయితే ఎలాంటి నష్టంజరిగిందన్న దాఖలాలు లేవు. హిమాలయన్ కొల్లిజన్‌జోన్ 2400 కిలోమీటర్లదూరంలో సంభవించిందని, హిందుకుష్ పర్వతశ్రేణుల్లో సంభవించింది. ఈ ప్రకంపనల ప్రభావం మైన్మాం వరకూ కూడా ఉంటుందని సీనియర్‌సీస్మాలజిస్టు ఒకరు తెలిపారు. హిమాలయలోఈ భూకంపాల జోన్ 5.8అయస్కాంతశక్తితో ఉంటుంది. గడచిన 24 గంటల్లో ఇదే 2400 కిలోమీటర్ల వెంబడినాలుగుసార్లు ఈ ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు చెపుతున్నారు. అస్సాంలోని కచార్ ప్రాంతంలో సోమవారం రాత్రి 7.12 గంటలకు 4.8 అయస్కాంతశక్తిప్రభావితభూకంపం సంభవించింది. మరో రెండు భూకంపాలు 3.2, 2.8 అయస్కాంతశక్తియుత ప్రకంపనలు మంగళవారం భూటాన్‌లో 10.55 , 12.53 గంటలకు సంభవించినట్లు సీస్మాలజీ అదికారులు తెలిపారు.

## 'పద్మభూషణ్' ఆర్కిటెక్ట్ విఠల్‌దాస్‌దోషి కన్నుమూత



**అహ్మదాబాద్, జనవరి 24:** ప్రముఖ ఆర్కిటెక్ట్ బాలకృష్ణ విఠల్‌దాస్ దోషి 95వ ఏట పరమపదించారు. గడచిన 70 ఏళ్లుగా ఆయన అర్బన్ ప్లాన్‌గాను, విదనఆయవేత్తగా కొనసాగుతున్నారు. ప్రిట్కర్‌ప్రైజు విజేతగా మొట్టమొదటిభారతీయ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్రిటిష్ ఆర్కిటెక్ట్స్ నుంచి రాయల్‌గోల్డ్‌మెడల్‌ను గత ఏడాది పొందారు. అంతకుముందు పద్మభూషణ్; పద్మశ్రీ పురస్కారాలు కూడా అందుకున్న ప్రముఖ ఆర్కిటెక్ట్‌గా దోషి నిలిచారు. సర్‌జెజె ఆర్కిటెక్ట్‌స్కూలులో విద్యాభ్యాసంముగిసిన తర్వాత దోషి లండన్‌కు 1950లోనే వెళ్లారు. చలీకార్బుయిజర్ పర్యవేక్షణలో నాలుగేళ్లపనిచేసారు. ప్యారిస్‌లోని కార్బుసియర్ స్టుడియోలో కూడాపనిచేసారు. ఆ తర్వాత దోసి భారత్‌కు వచ్చి విల్లాసారాభాయి వంటి కార్బుసియర్స్ ప్రాజెక్టులను పర్యవేక్షించారు. భారత్‌లోని అనేక ప్రముఖ కట్టడాల డిజైన్‌లో దోషి నైపుణ్యం కనిపిస్తుంది. బెంగళూరు, ఉదయ్‌పూర్ ఐఐఎం, ఢిల్లీ నిఫ్ట్, ఆందవాద్‌నిగుఫా భూగర్భ గ్యాలరీ, కేంద్ర పర్యావరణప్రణాళిక టెక్నాలజీ సంస్థ, టాగోర్ మెమోరియల్ హాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండాలజీ, ప్రేమభాయి హాల్, కమలా హౌస్ వ్యక్తిగత నివాసం వంటి అన్నింటికీ ఆయనే డిజైన్ చేసారు. ప్రధాని మంత్రి నరేంద్రమోడీ ఆర్కిటెక్ట్ మృతిపట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. డా.బివిదోషిజీ ఒక మేధావివర్గానికి చెందిన ఆర్కిటెక్ట్ అని భావితరాలకు ఆయన డిజైను స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## భవనం కుప్పకూలడంతో శిథిలాలల్లో చిక్కుకున్న ఎనిమిది మంది

### ముగ్గురు మృతి, శిథిలాల్లో ఎక్కువ మంది

**లక్నో, జనవరి 24:** రాష్ట్ర రాజధాని లక్నో నగరంలోని నాలుగంతస్తులభవనం కుప్పకూలడంతో ఎనిమిది మంది శిథిలాల్లో చిక్కుకునిపోయారు. అంతకుముందు ఉత్తరభారతంతో ఈ రోజు ఉదయం పూట భూకంప ప్రకంపనలు సంభవించినట్లు సమాచారం ఉండటంతో ఈ ప్రకంపనలుఈ భవనంపై ప్రభావించూపించినట్లు చెపుతున్నారు. ఈ భవనంలోని శిథిలాలకింద ఇంచుమించు నాలుగు కుటుంబాలు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. లక్నోలోని హాజరత్‌గంజ్‌లో ఈభవనం కూలిన సంఘటనపై యుపి ముఖ్యమంత్రి వెంటనే ఆదేశాలు జారీచేసారు. ఎక్కువగా పురాతన భవనాలు మాత్రమే ఉన్న హాజరత్‌గంజ్‌లో ఈ భవనానికి అలయ అపార్టుమెంట్‌గా ఈ భవనానికి పేరుంది. యుపి డిప్యూటి సిఎం బ్రిజేష్‌పాథక్ వెంటనే ప్రమాద స్థలానికిచేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. రక్షణచర్యలు చేపట్టారు. రాష్ట్ర, కేంద్ర ఉపద్రవ నివారణ బృందాలు ఈప్రాంతానికి చేరుకుని శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికితీసే ప్రయత్నాలు వెంటనేప్రారంభించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌జిల్లాకలెక్టర్, సీనియర్‌పోలీస్ అధికారులు వెంటనే స్పాట్‌కువెళ్లిపరిస్థితిని సమీక్షించాలని,పరిసరాల్లో ఉన్న అన్ని ఆసుపత్రులను సిద్ధంచేయాలని యుపి సిఎం ఆదేశించినట్లు ఆయన కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. ఇప్పటికిప్పుడు ముగ్గురుచనిపోయినట్లు తేలింది. అలాగే సుమారు 60 మందికిపైగా శిథిఆల్లో చిక్కుకని ఉంటారని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది శిథిలాలకింద ఉన్నవారిని వెలికితీసే క్రమంలో ఉన్నారు.






# మూడో వన్డేలోనూ భారత్‌దే విజయం

## కివీస్‌తో వన్డే సిరీస్ 3-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసిన భారత్

### 90 పరుగుల తేడాతో మూడో మ్యాచ్ గెలుపు

**ఇండోర్:** కొత్త ఏడాదిలో టీమిండియా మంచి జోరు మీద కనిపిస్తోంది. ఇప్పటికే శ్రీలంకతో జరిగిన టి20, వన్డేసిరీస్‌లను నెగ్గినభారత్ తాజాగా న్యూజిలాండ్‌పైనా అదే జోరుతో విజయం సాధించింది.మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. ఒక్కమ్యాచ్‌ను కూడా కివీస్‌కు వదలకుండా మొత్తంమూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇండోర్‌లో జరిగినమూడో వన్డేలోభారత్ 90 పరుగులతేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయంసాధించింది. 386 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగినన్యూజిలాండ్ 41.2 ఓవర్లలో 295 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ డవాన్ కాన్వే 100 బంతుల్లో 138 పరుగులు చేసాడు. 12ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు సాధించాడు. ఒంటరిపోరాటమే చేశాడు. హెన్రీ నికోల్స్ 42 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఇద్దరుమినహా మిగిలిన ప్లేయర్లు దారుణంగా విఫలం అయ్యారు. దాంతోభారత్ ఖాతాలో మూడో వన్డేకూడా చేరింది. భారీ లక్ష్యఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు హార్దిక్ పాండ్యా తొలి ఓవర్‌లోనే దెబ్బతీసాడు. డేంజరస్ బ్యాటర్ ఫిన్ అలెన్‌ను బౌల్డ్‌చేసి భారత్‌కు తొలివికెట్‌ను అందించాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన నికోల్స్‌తోకలిసి మరో ఓపెనర్ కాన్వేఇన్నింగ్స్‌ను ముందుకు కొనసాగించాడు. ఇద్దరూ రెండో వికెట్‌కు 105 పరుగులుజోడించారు. ప్రమాదకరంగా మారిన ఈ జంటను కుల్దీప్ విడదీశాడు. నికోల్స్ కుల్దీప్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన డారిల్‌మిచెల్ 24 కాసేపు కాన్వేకు అండగా నిలిచాడు. కాన్వే మిచెల్‌జంట మూడో వికెట్‌కు 78 పరుగులు జోడించింది. అయితే ఈదశలో బౌలింగ్‌కువచ్చిన శార్దూల్ వరుస బంతుల్లో మిచెల్, టామ్ లాథమ్‌లను ఔట్‌చేసి భారత్‌కు బ్రేక్‌ఇచ్చాడు. సెంచరీ అనంతరం కాన్వేకూడా ఔట్ అయ్యాడు. ఆశలుపెట్టుకున్న బ్రేస్‌వెల్‌ను ఇషాన్‌కిషన్ స్టంపౌట్‌చేసాడు. దాంతో కివీస్‌ఓటమి ఖాయం అయింది. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన భారత జట్టులో ఓపెనర్లు శుభమన్‌గిల్,రోహిత్‌శర్మలు శతకాలతో చెలరేగారు. గిల్ 78 బంతుల్లో 112 పరుగులు చేసాడు. 13 ఫోర్లు ఐదు సిక్సర్లుసాధించాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో 101పరుగులుచేసాడు.తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్స్ లతో చెలరేగిపోయారు. వీరిదాటికి భారత్ ఒకదశలో 24.1 ఓవర్లలో 200 మార్కునమోదుచేసింది. ఆసమయంలో భారత్ 450కిపైగా పరుగులుచేస్తుందని అంచనావేసారు. అయితే సెంచరీలతర్వాత వీరిద్దరు ఔట్ అవడం, తర్వాత వచ్చిన బ్యాటర్లు విఫలం కావడంతో భారత్ 50 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 385 పరుగులుచేసింది. కివీస్ బౌలర్ డఫీ, టిక్నర్‌లు చెరో మూడువికెట్లుతీసారు.



## ఓపెనర్ల సెంచరీలతో కివీస్‌కు వణుకు!

**ఇండోర్:** భారత్ న్యూజిలాండ్‌జట్లమధ్య జరుగుతున్న మూడో వన్డేపోరంగా స్టార్ ఓపెనర్లు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్‌సెంచరీలుసాధించారు. న్యూజిలాండ్‌తో ఇండోర్‌వేదికగా జరుగుతున్న చివరి వన్డేలో ముందుగా రోహిత్‌శర్మ సెంచరీ సాధించగా ఆవెంటనే యువ ఓపెనర్‌శుభమన్‌గిల్ శతకం సాధించాడు. రోహిత్‌శర్మ 85 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, ఆరుసిక్స్‌లతో సెంచరీ సాధించాడు. 101 పరుగులుచేసాడు. గిల్‌కూడా 73 బంతుల్లో 13 ఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 104 పరుగులుచేసి చెలరేగిపోయారు. ఈ సిరీస్‌లో గిల్‌కు ఇది రెండోసెంచరీకావడం విశేషం. మూడేళ్ల తర్వాత రోహిత్‌శర్మ శతకం సాధించాడు. చివరిసారిగా 2020లో బెంగుళూరువేదికగా ఆసీస్ సెంచరీబాదిన రోహిత్ గడచిన మూడేళ్లుగా నిలకడలేమి ఫామ్‌తో ఇబ్బందిపడ్డాడు. ఈసెంచరీతో అత్యధిక సెంచరీలు బాదిన జాబితాలో రికీపాంటింగ్ సరసన రోహిత్ నిలిచాడు. 365 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రికీ 30 సెంచరీలుచేస్తే రోహిత్‌శర్మ 234 ఇన్నింగ్స్‌లోనే ఈరికార్డుసాధించాడు. సచిన్ టెండూల్కర్ 49సెంచరీలతో అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 261 ఇన్నింగ్స్‌లో 46 సెంచరీలతో రెండోస్థానంలో ఉన్నాడు. మ్యాచ్‌కుముందే సెంచరీచేస్తానని చెప్పిన రోహిత్ మాట నిలబెట్టుకున్నాడు. ఆరుసిక్సర్లు బాదిన రోహిత్‌శర్మ వన్డేక్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్లజాబితాలోనిలిచాడు. ఈక్రమంలోనే శ్రీలంక దిగ్గజం సనత్‌జయసూర్య 272ను రోహిత్ అధిగమించాడు. షాహిద్ అఫ్రిది 351, క్రిస్‌గేల్ 331 రోహిత్‌కంటేముందున్నారు.

## పేసర్ షమీకి షాక్.. మాజీ భార్యకు భరణం ఇవ్వాల్సిందే!



**కోల్‌కత:** భారత స్టార్‌పేసర్ మహ్మద్‌షమీకి కోర్టులో చుక్కెదురయింది. షమీ మాజీ భార్య హసీన్‌జహాన్‌కు ఆతడు నెలకు లక్షా 30 వేల చొప్పున భరణం చెల్లించాలని కోల్‌కత్తాకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఇందులో రూ.50వేలు మాజీ భార్య హసీన్‌ఖర్చుల నిమిత్తం కుమార్తెపోషణకోసం మరో 80వేలు ఇవ్వాలని స్పష్టం చేసింది. ఈ జంట విడిపోయిన అనంతరం కూతురు తన తల్లి హసీన్‌జహాన్‌వద్దే ఉంటోంది. ఈ భరణంపై హసీన్ అసంతృప్తి వ్యక్తంచేసింది. తమ ఖర్చులకోసం భరణం కింద నెలకు రూ.10 లక్షలు ఇవ్వాలని ఆమెకోరుతోంది. ఇందులో రూ.7 లక్షలు తన ఖర్చులకోసం కాగా మిగిలిన ఖర్చులుమూడు లక్షలు తన కుమార్తెకోసమని ఆమె చెపుతోంది. ఈ కేసుపై ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు సోమవారం తీర్పుచెప్పింది. ఈతీర్పుపై అసంతృప్తి వ్యక్తంచేసిన హసీన్‌జహాన్ ఉన్నతన్యాయస్థానంలో అప్పీలుచేస్తామని ప్రకటించింది.

## రాహుల్ అతియాల వివాహబంధం

### ఖండాలాలో ఇరుకుటుంబాలమధ్య ఒక్కటయిన జంట



ముంబయి: భారత స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ ఇంటివాడయ్యాడు. కొన్నేళ్లుగా తానుప్రేమిస్తున్న సినీ నటి అతియాశెట్టిని సోమవారం వివాహమాడాడు. మహారాష్ట్రలోని ఖండాలాలో అతియా తండ్రి బాలివుడ్‌నటుడు సునీల్‌శెట్టికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో వీరి పెళ్లిజరిగింది. ఇరుకుటుంబాల సభ్యులు సన్నిహితు లసమక్షంలో రాహుల్, అతియాలు ఒక్కటయ్యారు. పెళ్లి అనంతరం ఈ జంట బయట వేచిచూస్తున్న మీడియా ప్రతినిదుల ముందుకువచ్చి ఫోటోలకు ఫోజులిచ్చింది. తమ పెళ్లిఫోటోలను రాహుల్ అతియా సామాజిక మాధ్యమాల్లోకూడా పోస్టుచేసారు. అతియా వెలుగులో నేను ప్రేమించడం నేర్చుకున్నా. ఈరోజు అత్యంత ఇష్టమైన వ్యక్తులమధ్య మా ఇంట్లోమేం పెళ్లిచేసుకున్నామని తెలిపారు. ఇది మాకెంతో ఆనందాన్నిచ్చే అంశమని, మా ఈ ప్రయాణానికి మీ అందరి ఆశీస్సులుకావాలని రాహుల్ అన్నాడు. 30 ఏళ్ల రాహుల్ తనతో సమాన వయసున్న అతియాతో కొన్నేళ్లనుంచి ప్రేమలో ఉన్నాడు. కొంతకాలం తమ ప్రేమను దాచి ఉంచిన ఈ జంట తర్వాత బహిరంగపరిచింది. పెళ్లికోసమే రాహుల్ న్యూజిలాండ్‌తోవన్డే, టి20 సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు.

## ఐసిసి టీమ్ ఆఫ్‌ది ఇయర్ ఎంపిక

### మహిళల్లో ముగ్గురు, పురుషుల్లో ఇద్దరు భారత్‌జట్టునుంచి ఎంపిక



**న్యూఢిల్లీ:** వన్డేఫార్మాట్‌లో గత ఏడాది అద్భుతంగా రాణించిన ఆటగాళ్లతోకూడిన వన్డే తీమ్ ఆఫ్‌ది ఇయర్ 2022ను ఐసిసి ప్రకటించింది. పురుషులు, మహిళల జట్లను ఐసిసి విడుదచలేసింది. వీటిలో ఐదుగురికి ఛాన్స్‌రాగా ముగ్గురు మహిళా క్రికెటర్లున్నారు. పురుషులవిభాగంలో టీమిండియా నుంచి ఇద్దరు ఆటగాళ్లకు అవకాశం దక్కింది. ఇందులో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ,మాజీ సారథి విరాట్‌కోహ్లీ. డబుల్‌సెంచరీసాధించిన ఇషాన్‌కిషన్, గిల్‌లకు స్థానం దక్కలేదు. ఐసిసి ప్రకటించిన జట్టుకు పాక్‌సారథి బాబర్ ఆజమ్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసింది. భారత్‌నుంచి మిడిలార్డర్ బ్యాటర్‌తోపాటు బౌలర్‌నుమాత్రమే సెలక్ట్‌చేయడం విశేషం. గత ఏడాది వరుసగా అర్థశతకాలుసాధించిన శ్రేయస్ అయ్యర్‌తోపాటు వన్డేల్లో అద్భుతంగా బౌలింగ్‌చేసిన సిరాజ్‌కు మాత్రమే అవకాశం దక్కింది. అయ్యర్ 17 మ్యాచ్‌ల్లో 724 పరుగులుసాధించగా సిరాజ్ 15 వన్డేల్లో 24 వికెట్లుతీసాడు. జింబాబ్వేకు సంచలన విజయాలు అందించిన ఆ జట్టు బ్యాటర్ సికిందర్‌రజాను ఎంపికచేసిన ఐసిసి బంగ్లా ఆల్‌రౌండర్ మెహిదీ హసన్‌ను కూడా తీసుకుంది. ఆస్ట్రేలియా యువబ్యాటర్ ట్రావిస్ హెడ్, వెస్టిండీస్‌నుంచి షైహోప్, న్యూజిలాండ్ తాత్కాలిక కెప్టెన్ టామ్ లాథమ్‌ను ఎంపికచేసింద.ఇ మొత్తం11మంది సభ్యుల్లో ఇద్దరు ఆల్‌రౌండర్లుకాగా, ఐదుగురు స్పెసలిస్టు బ్యాటర్లు, మరోనలుగురు బౌలర్లు ఉన్నారు. కేవలం ఒకేఒక్క స్పిన్నర్ ఆడమ్‌జంపానుమాత్రమే తుదిజట్టులోకి తీసుకున్నారు. ఎలంక, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్‌లనుంచి ఒక్కరికీ ఛాన్స్‌లేదు. ఇక మహిళా జట్టులో మహిళల వన్డే టీమ్ ఆఫ్‌ది ఇయర్జట్టులోనూ ముగ్గురుభారతప్లేయర్లుస్థానం సంపాదించారు. ఇద్దరు బ్యాటర్లు కాగా మరొకరు బౌలింగ్ జాబితాలో దక్కించుకున్నారు. టీమ్ ఇండియా మహిళా కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, టాప్ బౌలర్‌రేణుకాసింగ్‌ను ఐసిసి ఎంపికచేసింది. స్మృతి మంధాన గత క్యాలెండర్‌సంవత్సరంలో ఒకసెంచరీ ఆరు అర్ధశతకాలను నమోదుచేయగా కెప్టెన్ హర్మన్ రెండుసెంచరీలు, ఐదు అర్ధశతకాలను చేసింది. ఇకరేణుకాసింగ్‌కేవలం ఏడు మ్యాచ్‌ల్లోనే 18 వికెట్లుతీసింది. ఐసిసి ప్రకటించిన 2022 జట్టులో ఆలీసా హీలీ, బెత్‌మూనీ, స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్, రేణుకాసింగ్, లారా వోల్వార్ట్, అయబొంగ ఖాకా, షబ్నిమ్ ఇస్మాయిల్, నాట్‌స్కివెర్‌సోఫీ ఎక్లెస్టోన్ అమేలియా కెర్ వంటి స్టార్లున్నారు.

## ఆటో రంగంలోనూ ఉద్యోగాల కోత షురూ

**వాషింగ్టన్, జనవరి 24:** ఇప్పటి వరకు ఐటి రంగంలోని కంపెనీలు మాంద్యం, ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో భారీగా ఉద్యోగుల కోతలను ప్రకటించాయి. అయితే ఇప్పుడు ఈ కోతలు దావానంల ఇతర రంగాలకు కూడా పాకుతోంది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ కార్ల తయారీదారు ఫోర్డ్ కూడా ఉద్యోగుల తొలగింపులకు దిగుతోంది. యుఎస్ కార్ల తయారీ సంస్థ ఫోర్డ్ యూరప్‌వ్యాప్తంగా 3,200 మంది ఉద్యోగులను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. దీనికి తోడు కంపెనీ కొన్ని ఉత్పత్తుల అభివృద్ధి పనులను యుఎస్‌కి మార్చాలని ప్లాన్ చేసినట్లు తెలిసింది. అందుకే కంపెనీ అభివృద్ధి పనులలో 2,500 మందిని, అడ్మిన్ డిపార్ట్‌మెంట్లో 700 మందిని తొలగించాలని చూస్తోంది. కంపెనీ తీసుకోనున్న ఈ నిర్ణయం వల్ల జర్మనీకి చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభావితమవుతారని తెలుస్తోంది. కార్‌మేకర్ కొలోన్ సైట్‌లో దాదాపు 14వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది. అలాగే ఐరోపాలో సుమారు 45వేల మంది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తోంది. అయితే ఈ తొలగింపులు ఇక్కడికి పరిమితం అవుతాయా లేక రానున్న కాలంలో మరింతగా పెరుగతాయా అనే విషయంపై ఎలాంటి స్పష్టత లేదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రవాణా వాహనాలను శిలాజ ఇంధనం నుంచి ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. దీనిలో భాగంగా అటు తయారీ సంస్థలకు,ఇటు వినియోగదారులకు మంచి ప్రోత్సాహకాలను కూడా అందిస్తున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకుని ఫోర్డ్ మోటార్స్ కొత్తగా 7 ఎలక్ట్రిక్ మోడళ్లను మార్కెట్లోకి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. వీటి కోసం జర్మనీ, టర్కీలలో తయారీ సైట్లను కూడా ప్లాన్ చేస్తోంది.




## సంపన్నుల్లో అదానీ నంబర్ 4

**న్యూఢిల్లీ, జనవరి 24:** ప్రపంచ సంపన్నుల జాబితా నుంచి బిలియనీర్, అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు, గౌతం అదానీ నాలుగో స్థానానికి పడిపోయారు. తాజా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో అదానీ ఈ జాబితాలో మూడో స్థానం నుంచి ప్రస్తుతం నాలుగవ స్థానంలో ఉన్నారు. గత 24 గంటల్లో అదానీ నికర విలువ 872 మిలి యన్ డాలర్లకు పడిపోయింది. గత యేడాది నుంచి అదానీ 683 మిలియన్‌డాలర్ల సంపదను కోల్పోయారు. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం, ఫ్రెంచ్ విలాసవంతమైన బ్రాండ్ లూయిస్ విట్టన్ వ్యవస్థాపకుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్ మొత్తం నికర విలువ 188 బిలియన్ డాలర్లు టాప్‌లో ఉన్నారు. టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ 45 బిలియన్ డాలర్లతో నికర విలువతో రెండో స్థానంలో ఉండగా, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 121 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలోకి దూసుకొచ్చారు. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ 84.7 బిలియన్ డాలర్ల నికర విలుతో ప్రపంచంలోని పన్నెండవ సంపన్న వ్యక్తిగా నిలిచారు. అంతకుముందు ముఖేష్ అంబానీ తొమ్మిదో స్థానంలో ఉన్నారు. మరో వైపు చైనాలో మాంద్యం దెబ్బ చైనాకు చెందిన బిలియనీర్ హుయ్ కా యాన్‌ను గట్టిగా తాకింది. అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎవర్‌గ్రాండే గ్రూప్‌కు చైర్మన్ యాన్ సంపద ఏకంగా 93శాతం కుప్ప కూలింది. 42 బిలియన్ డాలర్ల సంపద కాస్తా 3 బిలియన్ డాలర్లకు పడిపోయింది.



## ఐఐఎఫ్‌ఎల్ ఫలితాలు భేష్

**ముంబై, జనవరి 24:** ఐఐఎల్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసిక ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఈ క్రమంలో 10శాతం ఆదాయ వృద్ధిని నమోదు చేస్తూ రూ.415 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మంచి ఫలితాలతో పాటు తన ఇన్వెస్టర్లకు మరిన్ని లాభాలను అందించాలని కంపెనీ నిర్ణయించింది. మంచి ఆర్థిక ఫలితాలను నమోదు చేసిన కంపెనీ ప్రతి షేరుకు రూ.17 డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీనికి తోడు ఇన్వెస్టర్లు కలిగి ఉన్న ఒక్కో షేరుకు మరో షేరును బోనస్ రూపంలో ఐఐఎఫ్ఎల్ అందించనుంది. దీనికి తోడు షేర్లను 1:2 రేషియోలో స్ప్లిట్ చేయాలని నిర్ణయించింది. ఈ ప్రకటనల నేపథ్యంలో స్టాక్ తన యేడాది గరిష్టస్థాయి ధర అయిన రూ.2,029.65 స్థాయికి చేరుకుంది. డివిడెండ్ చెల్లింపుకు జనవరి 30, 2023ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. కంపెనీ డివిడెండ్ సొమ్మును ఇన్వెస్టర్లకు ఫిబ్రవరి 18, 2023 శనివారం లేదా అంతకుముందు చెల్లిస్తుందని తెలుస్తోంది. ఇదే క్రమంలో మార్చి 18, 2023 నాటికి స్టాక్ స్ప్లిట్ పూర్తి చేయనున్నట్లు తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యాన్ని పెంచడంతో పాటు మార్కెట్లో లిక్విడిటీని పెంచాలని కంపెనీ భావిస్తోంది. దీనికి తోడు 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను కూడా ప్రకటించారు. ఐఐఎఫ్ఎల్ వెల్త్ మేనేజ్‌మెంట్ డిసెంబర్ త్రైమాసికంలో నికర లాభం 12.2శాతం పెరిగి రూ.171.54 కోట్లకు చేరుకుంది. మూడవ త్రైమాసికంలో మొత్తం ఆదాయం రూ.530.95 కోట్లుగా ఉంది. గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.570.62 కోట్లతో పోలిస్తే ప్రస్తుతం 7శాతం తగ్గింది.

## 'లాకర్' గడువు పొడిగించిన ఆర్‌బిఐ

**ముంబై, జనవరి 24:** సవరించిన సేఫ్ డిపాజిట్ లాకర్ల ఒప్పందాలను కస్టమర్లతో బ్యాంకులు కుదుర్చుకోవాల్సి ఉండగా, ఇందుకు ఈ యేడాది చివరి వరకు గడువును ఆర్‌బిఐ పొడిగించింది. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుగుణంగా లాకర్ల ఒప్పందాల్లో మార్పులు చేసి, వాటిపై కస్టమర్ల సమ్మతి తీసుకోవాలంటూ 2021 ఆగస్టులోనే ఆర్‌బిఐ అన్ని బ్యాంకులను కోరింది. "పెద్ద సంఖ్యలో కస్టమర్లు నవీకరించిన లాకర్ ఒప్పందాలపై సంతకాలు చేయాల్సి ఉన్నట్టు మా దృష్టికి వచ్చింది. గడువులోపు లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాలంటూ కస్టమర్లకు చాలా వరకు బ్యాంకులు తెలియ చేయలేదు. కనుక 2023 ఏప్రిల్ 30 నాటికి లాకర్ ఒప్పందాలను తిరిగి కుదుర్చుకోవాల్సిన విషయాన్ని కస్టమర్లకు బ్యాంకులు విధిగా తెలియచేయాలని కోరాం. జూన్ 30నాటికి కనీసం 50శాతం, సెప్టెంబర్ 30నాటికి కనీసం 75శాతం కస్టమర్లతో ఒప్పందాలు చేసుకోవాలి. ఒప్పందం కాపీని కస్టమర్‌కు అందించాలి" అని తాజా ఆదేశాల్లో ఆర్‌బిఐ పేర్కొంది. జనవరి1 నాటికి ఒప్పందాలు చేసుకుని లాకర్‌లను స్తంభింపచేస్తే, వాటిని తిరిగి విడుదలచేయాలని ఆదేశించింది.




## 'వాషింగ్టన్ పోస్ట్' అమ్మేస్తున్న బెజోస్

**న్యూయార్క్, జనవరి 24:** అమెరికాలో ప్రధాన వార్తాపత్రిక అయిన వాషింగ్టన్ పోస్ట్‌ను దాని యజమాని జెఫ్ బెజోస్ విక్రయించనున్నారంటూ అగ్రరాజ్యంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫుట్‌బాల్ క్రీడను అమితంగా ఇష్టపడే ఆయనే ఓ జట్టును కొనుగోలు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. అందుకోసమే ఆయన వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించాలనుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ 'న్యూయార్క్ పోస్ట్' ఓ కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది. వాషింగ్టన్ పోస్ట్ అధికార ప్రతినిధులతో పాటు స్వయంగా జెఫ్ బెజోస్ కూడా వార్తల్ని ఖండించినట్లు 'సిఎన్ఎన్' తెలిపింది. వాషింగ్టన్ పోస్ట్‌ను విక్రయించే ఆలోచన లేదని బెజోస్ స్పష్టం చేసినట్లు వెల్లడించింది. న్యూయార్క్ పోస్ట్ ప్రచురించిన కథనంలో ఏ మాత్రం వాస్తవం లేదని వారు పేర్కొన్నట్లు తెలిపింది. ఇదేవిషయాన్ని ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ సీనియర్ ఉద్యోగులతోనూ బెజోస్ స్పష్టం చేసినట్లు రాసుకొచ్చింది. అయితే ఇటీవల ఆయన సిఎన్ఎన్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో 'వాషింగ్టన్ కమాండర్స్' అనే ఫుట్‌బాల్ జట్టును కొనుగోలు చేసే ప్రయత్నాల్లో ఉన్నామనిమాత్రం పరోక్షంగాసంకేతాలిచ్చింది. 'వాషింగ్టన్ కమాండర్స్' జట్టు యాజమాన్యంలో చాలా నిర్వహణలోపాలు ఉన్నట్టు వాషింగ్టన్ పోస్ట్ గతంలో పలు కథనాలను ప్రచురించింది. స్వయంగా జట్టుయజమాని డ్యాన్స్ స్నైడర్‌పైనా అనేక ఆరోపణలున్నాయని తెలిపింది.

# వాణిజ్యం

## కంపెనీ వృద్ధి కోసమే తొలగింపులు: పిచాయ్

**వాషింగ్టన్, జనవరి 24:** కంపెనీ వృద్ధి నెమ్మదించిన నేపథ్యంలోనే ఉద్యోగుల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ అన్నారు. ఈ విషయంలో స్పష్టమైన కచ్చితమైన, ముందస్తుగా నిర్ణయం తీసుకోకపోయి ఉంటే సమస్య మరింత పెద్దదై పరిస్థితి చాలా దారుణంగా మారి ఉండేది అని ఆయన అన్నట్లు బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. ఉద్యోగులతో నిర్వహించిన అంతర్గత సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వెల్లడించింది. కేవలం ఉద్యోగుల తొలగింపుల ఈ ప్రక్రియ ఆగిపోదని కూడా పిచాయ్ తాజా సమావేశంలో స్పష్టం చేసినట్లు సమా చారం. బోనస్‌లు కంపెనీ వృద్ధికి అను సంధానించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బాధ్యతాయుత నాయకత్వ హోదాల్లో ఉన్న అందరికీ ఈ యేడాది బోనస్‌లు తగ్గుతాయని ఆయన స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు సుదీర్ఘ కాలం కంపెనీలో పనిచేసి తాజాగా ఉద్యోగం కోల్పోయిన వారికి పరిహార ప్యాకేజీని సిద్ధం చేస్తున్నట్లు మరో ఉన్నతోద్యోగి పేర్కొ న్నారు. ప్రాధాన్య అంశాల్లో పెట్టుబడులను కొనసాగించి, కంపెనీ భవిష్యత్‌ను పరి రక్షించడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రుత్ పోరట్ అన్నారు. ఈ విషయంలో వీలైనంత త్వరగా, స్పష్టంగా వ్యవహరిస్తేనే దీర్ఘ కాల పెట్టుబడులు పెట్టే సామర్థ్యం ఏర్పడుతుందని తాము భావించినట్లు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయంగా 12వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గత శుక్రవారం గూగుల్ వెల్లడించిన విషయం విదితమే.




## సెన్సెక్స్ లాభం, నిఫ్టీలో నష్టం

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 37.08 పాయింట్లు పెరిగి 60,978.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ మాత్రం 0.25శాతం క్షీణించి 18,118.30 వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.64గా ఉంది. టాటా మోటార్స్, మారుతీ సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. విప్రో, నెస్లే ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా కమ్యూనికేషన్స్ షేరు మంగళవారం 4.26శాతం క్షీణించి రూ.1,324 వద్ద నిలిచింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీలాభం 7.3 శాతం కుంగడమే దీనికి కారణం. ఈయేడాది మూడో త్రైమాసికంలో జెన్సార్ టెక్ లాభాలు వార్షిక ప్రాతిపదికన రూ.56.8 కోట్ల నుంచి రూ.76.5 కోట్లకు పెరిగాయి. దీంతో కంపెనీ షేరు 3.18 శాతం పెరిగి రూ.228.50 వద్ద నిలిచింది. డిసెంబరు త్రైమాసికంలో మారుతీ సుజుకీ లాభం రెండింతలకుపైగా పెరిగింది. దీంతో ఈ సంస్థ షేరు 3.27 శాతం పెరిగి రూ.8,698.60 వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.